https://prajapratibha.com
RNI : APTEL 2013/54721
# ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక
సంపుటి 12 | సంచిక 360 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 15
ఆంధ్రప్రదేశ్ — Published from Andhra Pradesh & Telangana — శుక్రవారం, ఆగస్టు 22, 2025

## నేడు బీహార్, బెంగాల్లో మోదీ పర్యటన

రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



02

## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే



**న్యూఢిల్లీ, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** విపక్ష ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్‌కు చివరి తేదీ కావడంతో కాంగ్రెస్ మిగతా 2లో..



## పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

బీహార్ సర్ వ్యవహారంతో చర్చలకు మంగళం

విపక్షాల తీరుపై స్పీకర్ ఓం బిర్లా అసహనం

02

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో మిగతా 2లో..



# ఏపీ కేబినేట్ కీలక నిర్ణయాలు

## మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం

పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు

డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ

మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘంగా మార్పు

వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ...నాలా చట్టానికి ఆమోదం

కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి




**అమరావతి, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** మంత్రివర్గ సమావేశంలో మొత్తం 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్‌డీఏ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధి 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లికింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోద ముద్ర వేసింది. సీఆర్‌డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యూటేషన్, ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికార భాషా సంఘం పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికార భాషా సంఘం'గా మార్పునకు ఆమోదం తెలిపింది. జలవనరులశాఖ పనులకు మిగతా 2లో..

## ఎన్‌డీఏ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం

దీనిపై రెండో ఆలోచన లేదు: బొత్స



**రాజమండ్రి, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మద్దతు ప్రకటించారు.. ఈ విషయమై రాజమండ్రిలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి, వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. కీలక వ్యాఖ్యలు చేశారు.. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైసీపీ స్టాండ్ పై క్లారిటీ ఇచ్చారు.. రాజ్యాంగ బద్ధమైన పదవులకు నెంబర్ గేమ్ ఉండకూడదనేది వైసీపీ విధానమని స్పష్టం చేశారు బొత్స.. పార్టీ ఆవిర్భావం నుంచి ఇదే విధానాన్ని కొనసాగిస్తున్నాం.. గతంలో కాంగ్రెస్ హయాంలో రాష్ట్రపతిగా ప్రణబ్ ముఖర్జీకి జగన్ మద్దతు ఇచ్చారు.. ఇప్పుడు అదే విధంతో ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతిస్తాం అని స్పష్టం చేశారు.. అయితే, తెలుగు అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన అభ్యర్థన పరిగణలోకి తీసుకునేది కాదని కొట్టిపారేశారు. ఉపరాష్ట్రపతిగా ఎన్డీఏ అభ్యర్థి ఎన్నిక ఏకగ్రీవం చేయాలని భావించిన బీజేపీ.. ఎన్డీఏ కూటమితో పాటు-.. ఇతర పార్టీల నేతలతోనూ సంప్రదింపులు జరిపింది.. అయితే, ఇండియా కూటమి అభ్యర్థిని ప్రకటించడంతో.. ఎన్నికలు అనివార్యం అయ్యాయి.. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి కూడా దక్షిణాదికి చెందినవారు కదా? అని ప్రశ్నించారు వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. వైఎస్ జగన్‌కు ఫోన్ చేసి ఈ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని కోరారు. ఇండియా కూటమి తన అభ్యర్థిని బరిలోకి దింపాలని నిర్ణయించడంతో పోటీ అనివార్యమైందని తెలిపారు. ఎన్డీఏ అభ్యర్థిగా మహారాష్ట్ర గవర్నర్ మిగతా 2లో..

## సింహం సింగిల్‌గానే వస్తుంది

మా పోటీ డీఎంకేతోనే

బీజేపీ తమిళనాడుకు చేసిందేమీ లేదు

మధురై సభలో నటుడు విజయ్ సింహగర్జన



**చెన్నై, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** ఒక్కడినే వస్తా.. ఒక్కడినే పోరాడతా.. అడవిలో నక్కలు, తోడేళ్లు, జంతువులు ఎన్నో ఉంటాయి.. కానీ సింహం ఒంటరిగా ఉంటుంది.. ఒంటరిగా పోరాడుతుంది.. ఇది.. నటుడు మిగతా 2లో..

## పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన



ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం

**అమరావతి, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** ఏపీలోని పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఎం టెర్మినల్స్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఏపీఎం టెర్మినల్స్‌తో ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం కుదుర్చుకుంది. రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట పోర్టుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, పోర్టుల నిర్వహణను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ చేపట్టనుంది. ఓడరేవుల్లో ఆధునిక టెర్మినల్స్ ఏర్పాటు, కార్గో హ్యాండ్లింగ్ వ్యవస్థలను ఏపీఎం టెర్మినల్స్ సంస్థ ఏర్పాటు మిగతా 2లో..

## ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

అడ్డగోలుగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరిక

ఎమ్మెల్యేలతో మాట్లాడే బాధ్యత మంత్రులకు అప్పగింత



**అమరావతి, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన గురువారం సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు గట్టి వార్నింగ్ ఇచ్చారు. నేతలు ఇష్టమొచ్చినట్లుగా ప్రవర్తిస్తే ఉపేక్షించేంది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యేలే అడ్డగోలుగా వ్యవహరిస్తే ఎవరూ బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. తప్పు చేస్తే చట్టపరమైన చర్యలు మిగతా 2లో..



## మేట్టూరుకు జలకళ

**చెన్నై, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** డెల్టా జిల్లాలకు సాగు జలాలను, ప్రజలకు తాగునీటిని అందించే మేట్టూరు జలాశయం ఈ యేడాదిలో ఐదోసారి పూర్తిస్థాయిలో నిండింది. దీంతో ఆ జలాశయం 16 క్రస్ట్‌గేట్లను తెరచి జలాలను దిగువకు విడుదల చేస్తున్నారు. నైరుతి రుతుపవన ప్రభావిత వర్షాల కారణంగా కర్ణాటకలోని కబిని, కృష్ణరాజసాగర్ డ్యాంలలో నీటి మట్టం పూర్తి స్థాయికి చేరుకోవడంతో ఆ డ్యాంల నుంచి విడుదలయ్యే అదనపు జలాలు మేట్టూరు జలాశయంలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ డ్యాం నుంచి డెల్టా జిల్లాలకు సాగుజలాలను జూన్ 12న ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ విడుదల చేశారు. ఆ సమయంలో మిగతా 2లో..

# ఏపీ కేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటిపేజీ తరువాయి)
సంబంధించి మరో 11 అంశాలకు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది మంత్రివర్గం.. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీకి ఆమోదం తెలపగా.. సాగుభూమిని వ్యవసాయేతరంగా మార్పునకు నాలా చట్ట సవరణలకు ఆమోదం తెలిపింది కేబినెట్.. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. సీఆర్డీఏ పరిధిలో సంస్థలకు భూకేటాయింపునకు ఆమోదం లభించగా.. మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది..కేబినెట్ నిర్ణయాలను మీడియాకు మంత్రి కొలుసు పార్థసారథి వివరించారు.. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ.. 4.0 ప్రతిపాదనకు కేబినెట ఆమోదం తెలిపింది అన్నారు.. వేస్ట్ మేనేజ్మెంట్ కు సంబంధించి.. చెత్త నుంచి సంపద సృష్టికి సంబంధించిన పాలసీకి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు.. పర్యావరణాన్ని కాపాడుకునే ఉద్దేశంతో వ్యర్థాలని రిసైక్లింగ్ కి వాడుకునే విధంగా చెత్త నుంచి సంపదని సృష్టించే విధంగా మంత్రివర్గం అమోదించిడం జరిగిందని.. దీని ద్వారా పరిశ్రమలు నెలకొల్పుకునేందుకు ఉపయోగపడ నుందని

వెల్లడించారు.. టూరిజం అభివృద్ధిలో భాగంగా భూ కేటాయింపులకి కేబినేట్ ఆమోదం తెలిపిందని.. వీటి ద్వారా యువతకి ఉద్యోగ ఉపాధి అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. ఇక, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం మార్పు చేసే నాలా చట్టాన్ని రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. భూ మార్పిడి ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆ ప్రాంత అభివృద్ధి కి వినియోగించాలి... గుంటూరులోని మున్సిపల్ భూమిని టిడిపి పార్టీ కార్యాలయానికి 33 సంవత్సరాలు లీజుకు ఇవ్వడానికి, ఎకరానికి



1000 రూపాయల చొప్పున దీన్ని 99 సంవత్సరాలు పాటు- పొడిగించుకునే వెసులుబాటు- కల్పిస్తూ మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు.. 44 ప్యాకేజీ ప్రకారం అమరావతిలో పనులనే బిడ్డర్ల కు ఇవ్వటం కోసం ఆమోదం లభించింది.. అమరావతి రాజధాని చుట్టూ ఉన్న 25 గ్రామాల పరిధిలో రాజధాని తో సమానంగా ఇన్ఫాస్ట్రక్చర్ అభివృద్ధి కోసం ఆమోదం తెలిపారు.

## పోర్టుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన

(మొదటిపేజీ తరువాయి)
చేయనుంది. రూ.9 వేల కోట్లతో ఏపీలోని పోర్టుల్లో కార్గో హ్యాండ్లింగ్‌తో సహా ఆధునిక టెర్మినల్స్‌ను ఏపీఎం టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది. ఏపీఎం టెర్మినల్స్ ద్వారా 10 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు జగన్ నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)
తమిళనాడుకు చెందిన సీపీ రాధాకృష్ణన్‌ను రంగంలోకి దింపుతున్నామని.. ఆయన్ను బలపరచాలని వైఎస్ జగన్‌ను కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన జగన్.. పార్టీలో మాట్లాడుకుని నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.. ఆ తర్వాత ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించారు.. ప్రస్తుతం వైసీపీకి లోక్‌సభలో నలుగురు, రాజ్యసభలో ఏడుగురు.. మొత్తం 11 మంది సభ్యుల బలం ఉన్న విషయం విదితమే..

## లిక్కర్ కేసులో కీలక పరిణామం

### రాజ్ కసిరెడ్డి ఆస్తులు సీజ్

**అమరావతి,ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** లిక్కర్ కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం కుంభకోణంలో ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డికి చెందిన మరిన్ని విలువైన ఆస్తులు, బ్యాంకు ఖాతాలను సీజ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి మంజూరు చేసింది. ఈ కేసులో కెసిరెడ్డి సహా పలువురు నిందితులు, పలు సంస్థలకు చెందిన రూ.62 కోట్ల విలువైన ఆస్తులు జప్తు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రెండు జీవోల ద్వారా ఇప్పటికే అనుమతులు ఇచ్చింది. తాజాగా.. మరో రూ.13 కోట్లకు పైగా విలువ చేసే ఆస్తులు, బ్యాంకు ఖాతాలను జప్తు చేసేందుకు సీఐడీకి అనుమతులు జారీ చేసింది. వైకాపా హయాంలో అక్రమ మద్యం అమ్మకాలతో వచ్చిన ముడుపుల ద్వారా పలు చోట్ల తన కుటు-ంబ సభ్యులు, బంధువుల పేరిట రూ.కోట్ల విలువ చేసే ఆస్తులు కొనుగోలు చేసినట్లు- సీఐడీ విచారణలో తేలింది. వీటిని సీజ్ చేసేందుకు అనుమతించాలని సీఐడీ రాష్ట్రప్రభుత్వాన్ని కోరడంతో అనుమతి మంజూరు చేసింది. అక్రమ మద్యం వ్యాపారం నుంచి సంపాదించిన మొత్తం రాజ్ కెసిరెడ్డి పేరిట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం దామెరపల్లె, మాచన్ పల్లి గ్రామాల పరిధిలోని పలు సర్వే నెంబర్లలో రూ.కోట్ల విలువ చేసే 27.06 ఎకరాల భూమి కొనుగోలు చేసినట్లు- డాక్యుమెంట్లతో సహా సీఐడీ ఆధారాలు సేకరించింది.

## ఎమ్మెల్యేల తీరుపై చంద్రబాబు ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)
తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. ఏపీలో క్రిమినల్ మాఫియా ఒకటి తయారైందని ధ్వజమెత్తారు. వీళ్ల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు వారి పరిధిలోని ఎమ్మెల్యేలను పిలిపించి వెంటనే మాట్లాడాలని సూచించారు సీఎం చంద్రబాబు. ఉదయం కేబినెట్ సమావేశానికి ముందు సీఎం నివాసంలో మంత్రి నారా లోకేష్‌తో బ్రేక్‌ఫాస్ట్ మీటింగ్‌లో మంత్రులు పాల్గొన్నారు. బ్రేక్ ఫాస్ట్ మీటింగ్‌లో కూడా పలు జాగ్రత్తలను మంత్రి లోకేష్ సూచించారు. ఏడుగురు ఎమ్మెల్యేలు వ్యవహారించిన తీరుపై లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విషయం మంత్రులు లోకేష్ దగ్గర ప్రస్తావించారు. ఇలా రోడ్డు మీద పడి దాడి చేయడం ఏమిటని లోకేష్ ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం అయితే సహించేది లేదని



హెచ్చరించారు. సీఎం చంద్రబాబు కూడా చాలా సీరియస్‌గా ఉన్నారని చెప్పారు. సంక్షేమ పథకాలు ముఖ్యంగా స్త్రీ శక్తి పథకం బాగా జనంలోకి వెళ్లాయని తెలిపారు .పులివెందుల మనం గెలిచిన విషయం కూడా ప్రజల్లోకి వెళ్లిందని.. కానీ ఈ సమయంలో ఎమ్మెల్యేలు ఇలా చేస్తే అది ఎక్కువగా జనంలోకి వెళ్తుందని

పేర్కొన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు అందరినీ కట్టడి చేయాలని లోకేష్ చెప్పుకొచ్చారు. వీరిని కట్టడి చేయాల్సిన బాధ్యత ఇన్‌చార్జి మంత్రులదేనని సీఎం చంద్రబాబు చెప్పారని అన్నారు. లేడీ డాన్ విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పెరోల్ ఇచ్చే విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలని హోంమంత్రి వంగలపూడి అనితకి దిశానిర్దేశర చేశారు. ఎమ్మెల్యేలు పెరోల్ కోసం సిఫార్సు చేసిన విషయాన్ని లోకేష్ ప్రస్తావించారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఎమ్మెల్యే సునీల్ పేరును లోకేష్ ప్రస్తావించారు. అందుకనే ఎమ్మెల్యేలు జాగ్రత్తగా ఉండాలని మార్గనిర్దేశర చేశారు. ఈ నెల 23వ తేదీన మంత్రులు, కొంతమంది ఎమ్మెల్యేలతో సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ- అవుతారని వెల్లడించారు. జిల్లా పార్టీ కమిటీ-లు, ఇతర కమిటీల నియామకంపై ఈ భేటీలో చర్చిస్తారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## మేట్టూరుకు జలకళ

(మొదటిపేజీ తరువాయి)
డ్యాంలో ముప్పావుశాతం మేరకు నీటి నిల్వలు ఉన్నాయి. ఆ తర్వాత జూన్ 29న తొలిసారిగా పూర్తి స్థాయిలో (120 అడుగులు) జలాలతో నిండింది. అటు పిమ్మట జూలై 5న రెండోసారి, జూలై 25న నాలుగోసారి పూర్తిస్థాయిలో నీటిమట్టం నమోదైంది. ఆ తర్వాత రెండువారాలపాటు నీటిమట్టం క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఈ నేపథ్యంలో కావేరి నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రస్తుతం భారీగా వర్షాలు కురవడంతో పాటూ కర్ణాటకలోని జలాశయాలలో నీటిమట్టం



విపరీతంగా పెరిగింది. దీంతో ఆ డ్యాంల నుంచి భారీ పరిమాణంలో అదనపు జలాలను విడుదల చేయడంతో మేట్టూరు డ్యాంలో నీటిమట్టం క్రమంగా పెరుగుతూ వచ్చింది. మంగళవారం ఈ డ్యాంలో

నీటిమట్టం 117.45 అడుగులకు చేరింది. బుధవారం ఉదయం 8గంటలకు నీటిమట్టం 120 అడుగులకు పెరిగింది. ప్రస్తుతం డ్యాంలోకి 1,08,529 క్యూసెక్కుల జలాలు ప్రవేశిస్తున్నాయి. డ్యాం నుంచి 90 వేల క్యూసెక్కులను చొప్పున జలాలను దిగువకు వదులుతున్నారు. మేట్టూరు డ్యాం నీటిమట్టం పూర్తిస్థాయికి చేరుకోవడంతో కావేరి నదిలో ఎవరూ స్నానం చేయకూడదని అధికారులు ఆంక్షలు విధించారు.

## ఉపరాష్ట్రపతి పదవికి జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్

(మొదటిపేజీ తరువాయి)
అగ్రనేతల సమక్షంలో తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సహా పలువురు ఇండియా కూటమి నేతలు హాజరయ్యారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి నామినేషన్‌ను బలపరుస్తూ సోనియా సహా 20 మంది ఎంపీలు సంతకాలు చేశారు. మరోవైపు అధికార ఎన్డీఏ కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ బుధవారం నామినేషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ప్రధాని నరేంద్ర మోదీ పలువురు కేంద్ర మంత్రుల సమక్షంలో ఆయన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీ ఏర్పడిన ఉపరాష్ట్రపతి పదవికి సెప్టెంబర్ 9న ఎన్నిక జరగనుంది. లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి స్పష్టమైన మెజారిటీ- ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛన ప్రాయమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సంఖ్యా బలం దృష్ట్యా చూస్తే ఆయన ఎన్నిక ఏకపక్షంగా జరిగే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఉప రాష్ట్రపతి ఎన్నికలో తమ ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బీ సుదర్శన్ రెడ్డి పేరును విపక్ష ఇండియా కూటమి ప్రకటించడంతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏలో ముఖ్యంగా దక్షిణాది భాగస్వామ్య పక్షాలలో ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తిని, దేశంలోని ప్రముఖ న్యాయకోవిదుడిని తమ ఉమ్మడి అభ్యర్థిగా ఇండియా



కూటమి ప్రకటించి తాము ఈ ఎన్నికల్లో లాంఛనంగా పోటీ చేయడం లేదన్న సందేశాన్ని ఎన్డీఏకి బలంగా పంపించాయి. లోక్‌సభ, రాజ్యసభలో అధికార ఎన్డీఏ కూటమికి అనుకూలంగా సంఖ్యాబలం స్పష్టంగా కనపడుతున్నప్పటికీ వ్యూహాత్మకంగా తాము ఎంపిక చేసిన అభ్యర్థితో కొన్ని రాజకీయ పార్టీలు పునరాలోచనలో పడే అవకాశం లేకపోలేదని ఇండియా కూటమి అంచనా వేస్తోంది. ఇది సైద్ధాంతక సమరమని డీఎంకే ఎంపీ కనిమొళి అభివర్ణించారు. ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్న వ్యక్తికి వ్యతిరేకంగా రాజ్యాంగాన్ని గౌరవించే అభ్యర్థిని తాము ఉమ్మడిగా ఎంపికచేశామని ఆమె పేర్కొన్నారు. అయితే తమిళనాడులోని కోయంబత్తూరు నుంచి రెండుసార్లు ఎంపీగా పనిచేసిన సీపీ రాధాకృష్ణన్‌ని తమ అభ్యర్థిగా ఎన్డీఏ నామినేట్ చేసి ఎంకే స్టాలిన్ నాయకత్వంలోని డీఎంకేలో గందరగోళాన్ని సృష్టించేందుకు ప్రయత్నించింది. తమిళనాడులో తమిళుల ఆత్మగౌరవం అన్నది చాలా భావోద్వేగాలతో ముడిపడిన అంశం కావడంతో స్థానిక సెంటిమెంటుకు, జాతీయ రాజకీయ లెక్కలకు మధ్య గీత గీయాల్సిన పరిస్థితి డీఎంకేకి ఏర్పడింది. విపక్షాల ఉమ్మడి అభ్యర్థికే తమ మద్దతని ప్రకటించిన డీఎంకే తమ నిర్ణయాన్ని రాజకీయంగా నిర్వచించాలే తప్ప భాషాపరంగా లేక ప్రాంతీయ ఆత్మగౌరవంతోనో చూడకూదని పేర్కొంది. నలుగురు రాజ్యసభ సభ్యులున్న భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై తన వైఖరిని ఇంకా నిర్ణయించలేదు. ఈ ఎన్నికలో ఎవరికి మద్దతు ఇవ్వాలన్న అంశంపై పార్టీ అధ్యక్షుడు కే చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఇక వైఎస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలోని వైఎస్ఆర్‌సీపీ తాను ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇస్తున్నట్లు- ప్రకటించింది. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలన్న ఇండియా కూటమి అభ్యర్థనను ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి తిరస్కరించారు. తాము ఎన్డీఏ అభ్యర్థికే మద్దతు ఇవ్వనున్నట్లు- తెలిపారు. రాజ్‌నాథ్ సింగ్ తమను

సంప్రదించారని, ఎన్డీఏ అభ్యర్థికి మద్దతు ఇస్తామని ఆయనకు మాట ఇచ్చామని సుబ్బారెడ్డి చెప్పారు. ఒడిశాకు చెందిన బిజూ జనతా దళ్(బీజేడీ) ఉప రాష్ట్రపతి ఎన్నికలలో తమ వైఖరిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. మద్దతు కోసం నవీన్ పట్నాయక్ పార్టీని ఇండియా కూటమి నాయకులు ఇప్పటివరకు సంప్రదించలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

### విదేశాంగ మంత్రి జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** భారత్‌లో పెట్టుబడులు పెట్టాలని రష్యా కంపెనీలకు భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ ఆహ్వానం పలికారు. తద్వారా వ్యాపారాన్ని మరింత విస్తృత పరుచుకోవాలన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపేయాలని.. లేదంటే అధిక పన్నులు విధిస్తామని భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ బెదిరింపులకు దిగుతున్న నేపథ్యంలో జయశంకర్ రష్యా పర్యటన కొనసాగుతోంది. రష్యాలో పర్యటిస్తున్న జైశంకర్.. రష్యా ఫస్ట్ డిప్యూటీ ప్రైమ్ మినిస్టర్ డెనిస్ మంటురోవ్‌తో భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

## పార్లమెంట్ సమావేశాలు నిరవధిక వాయిదా

(మొదటిపేజీ తరువాయి)
భేటీ అయ్యారు. వాణిజ్యం, ఆర్థిక, సాంకేతిక, సాంస్కృతిక అంశాలపై చర్చలు జరిపారు. భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొనేందుకు రష్యా, భారత్‌లు కొత్త మార్గాలు అన్వేషించాలని ఈ సందర్భంగా జయశంకర్ పిలుపునిచ్చారు. ఇరుదేశాలు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించుకోవడంతోపాటు వివిధ అంశాల్లో సహకరించుకోవాలని జైశంకర్ అన్నారు. భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థ అని చెప్పిన జయశంకర్.. మేక్ ఇన్ ఇండియా వంటి కార్యక్రమాలతో విదేశీ వాణిజ్యానికి భారత్ కొత్త ద్వారాలు తెరిచిందన్నారు. భారత్‌లో రష్యా కంపెనీల వ్యాపార విస్తరణకు ఇది మరింత దోహదం చేస్తుందన్నారు. కాగా, ఈ ఏడాది చివరన భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటించనున్నారు.

## నేడు బీహార్, బెంగాల్లో మోడీ పర్యటన

### రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులకు శ్రీకారం



**న్యూఢిల్లీ, ఆగస్ట్21(ప్రజా ప్రతిభ):** భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించ నున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ- ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు- బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార్ఖండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుందని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్నబందర్ ఎయిర్ పోర్టు వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

## సింహం సింగిల్‌గానే వస్తుంది



(మొదటిపేజీ తరువాయి)
తమిళగ వెత్రి కజగం (టీ-వీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్ భారీ బహిరంగ సభలో ఉగ్రూతలూగించిన డైలాగ్. పార్టీ ఏర్పాటు- చేసిన తర్వాత పెట్టిన రెండో మహానాడులో విజయ్ స్పీచ్ కు సభ దద్దరిల్లిపోయింది. వచ్చే ఎన్నికల్లో ఏదో చేసేలా ఉన్నాడు.. అనుకునేలా గురువారం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభ సాగింది. తమిళగ వెత్రి కజగం పార్టీ రెండో మహానాడు తమిళనాడు మధురై జిల్లాలో లక్షలాది జనసందోహం నడుమ జరిగింది. ఈ సభకు దాదాపు 4 లక్షల మంది అభిమానులు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయ్ చేసిన స్టేట్ మెంట్స్ తమిళ రాజకీయాల్లో హీట్ పుట్టిస్తున్నాయి. తమకు బీజేపీ, డీఎంకే రెండూ శత్రువులేనని స్పష్టం చేశారు విజయ్. బీజేపీ ఐడియాలజీ పరంగా శత్రువైతే.. డీఎంకే రాజకీయ శత్రువు అని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే వస్తానని.. పొత్తు కోసం ప్రయత్నించే వారికి క్లారిటీ- ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో పోటీ- డీఎంకేతోనేనని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో తను ఏ నియోజకవర్గం నుంచి పోటీ- చేస్తారో ముందే ప్రకటించారు విజయ్. మధురై ఈస్ట్ అసెంబ్లీ స్థానం నుంచి బరిలోకి దిగనున్నట్లు- అనౌన్స్ చేశారు. మధురై జిల్లాలో ఉన్న పది స్థానాల్లో ఎక్కణ్నుంచైనా పోటీ- చేస్తానని.. టీ-వీకే క్యాడర్ మిగతా 234 నియోజకవర్గాల్లో పోటీ- చేయాలని.. టీ-వీకే కు ఓటు- వేస్తే అది తనకు ఓటేసినట్లేనని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. డీఎంకే అధ్యక్షులు, సీఎం స్టాలిన్ పై విజయ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తమిళనాడు ప్రజలను స్టాలిన్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో తప్పుడు హామీలు ఇచ్చి మహిళలను, ప్రభుత్వ ఉద్యోగులను, ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 2026 ఎన్నికల్లో డీఎంకేను గద్దె దించాలని కేడర్ కు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ, బీజేపీలపై విజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తమిళనాడు ప్రజల అవసరాలను, కష్టాలను అర్థం చేసుకోవడంలో బీజేపీ విఫలమైందని అన్నారు. మరోవైపు ఏఐఏడీఎంకే పార్టీ ప్రస్తుత నాయకత్వం కారణంగా కేడర్ అసంతృప్తితో ఉందని మండిపడ్డారు. బీజేపీ కనుసన్నల్లో పార్టీని నడుపుతండటంతో కేడర్ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. ఎంజీ రామచంద్రన్ ఏర్పాటు- చేసిన పార్టీ పరిస్థితి ఇలా కావడానికి కారణం ఆ పార్టీ నేతల అసమర్థతేనని విమర్శించారు. టీ-వీకే ప్రాధాన్యతలేంటో చెప్పారు ఆ పార్టీ అధ్యక్షులు విజయ్. మహిళలు, బాలికలు, వృద్ధుల క్షేమమే తమ పార్టీ లక్ష్యమని అన్నారు. యువకులు, రైతులు, కూలీలు, మత్స్యకారులు, వయోవృద్ధులు.. ఇలా అందరి సంక్షేమం కోసం తాము అధికారంలోకి వస్తామని చెప్పారు.

# తలపాటి కుటుంబ వివాహ మహోత్సవంలో పాల్గొన్న అన్నా

**మార్కాపురం ప్రతినిధి/ కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 21 (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో తలపాటి కుటుంబం నిర్వహించిన వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తలపాటి సాల్మాన్, సలోమీ దంపతుల కుమారుడు జాషువ వివాహం నవ్యతో ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా వెంకట రాంబాబు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. "జాషువ%-%నవ్యల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆనందమయం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. తలపాటి కుటుంబం ఎల్లప్పుడూ ప్రజలతో కలిసిమెలసి ఉండి, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండే కుటుంబం. వారి కుటుంబ సభ్యుడి వివాహానికి హాజరై ఆశీర్వదించే అవకాశం రావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది" అని అన్నా వెంకట రాంబాబు అన్నారు. వివాహ వేడుకకు బంధువులు, స్నేహితులు, రాజకీయ ప్రముఖులు, స్థానిక పెద్దలు, పార్టీ కార్యకర్తలు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇందిరమ్మ కాలనీ ఉత్సవ వాతావరణంలో మునిగిపోయింది. పెళ్లి మండపం ఆకర్షణీయంగా అలంకరించబడగా, సాంప్రదాయ పద్ధతుల్లో కట్టుదిట్టమైన పూజా కార్యక్రమాలు జరిగాయి. అతిథులకు ఘనమైన ఆతిథ్యం ఇవ్వబడింది. సంగీతం, సాంప్రదాయ విందుతో వివాహ



మహోత్సవం మరింత వైభవంగా సాగింది.

## ఉద్యోగస్తులకు పిఆర్సి అమలు చేయాలి

**- వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్.**

**- ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలి**

**మార్కాపురం ప్రతినిధి / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 21,(ప్రజా ప్రతిభ):**



మార్కాపురం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉద్యోగస్తులకు ఎన్నికల్లో ఇచ్చిన, హామీ మేరకు పిఆర్సి ని వెంటనే అమలు చేయాలని, కూటమి ప్రభుత్వానికి వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ గురువారం డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వైసీపీ నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ, ఉద్యోగుల పిఆర్సి తో పాటు వివిధ అంశాలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన, కూటమి సర్కార్ ఇప్పుడు వాటిని విస్మరిస్తోందని అన్నారు. టిడిపి కంటే వైసీపీ పాలనే మంచిదని అభిప్రాయానికి ఇప్పుడు, ఉద్యోగులు కూడా వస్తున్నారని ఆయన పేర్కొన్నారు.వైసిపి అధికారంలో ఉన్న సమయంలో రెండేళ్లు కరోనా కారణంగా ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రాన ఉన్నా, కుడా ఉద్యోగస్తులకు కొంత ఐఆర్ ఇచ్చారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం మళ్లీ వస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కూటమి సర్కార్ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతారని ఆయన విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగుల హక్కులను విస్మరిస్తే,వారికి వైసీపీ అండగా నిలబడి పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

## పోలింగ్ బూత్ కమిటీల పటిష్టతపై

## ఆలూరు సాంబశివారెడ్డి సూచనలు



**మార్కాపురం ప్రతినిధి / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 21, (ప్రజా ప్రతిభ):**

వైఎస్ఆర్సీపీ అనుబంధ విభాగాల ఇన్‌ఛార్జ్ ఆలూరు సాంబశివారెడ్డి ని రాష్ట్ర పోలింగ్ బూత్ కమిటీ అధ్యక్షులు కోడుమల సుధాకర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర పోలింగ్ బూత్ సెక్రటరీ పత్తి రవిచంద్ర మర్యాదపూర్వకంగా తాడేపల్లి లోని పార్టీ సెంట్రల్ ఆఫీస్ లో కలిసారు. ఈ సందర్భంగా ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ పోలింగ్ బూత్ కమిటీల పటిష్టత పార్టీ బలానికి ప్రతీక అని, ప్రతి బూత్ స్థాయిలోనూ, కార్యకర్తలు చురుకుగా ఉండాలని సూచించారు. బూత్ స్థాయిలో పార్టీ బలాన్ని మరింత బలోపేతం చేయడానికి, ప్రతి కార్యకర్త ప్రజలతో అనుబంధం పెంచుకుని, పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరువ చేయాలని ఆయన ఆదేశించారు. రాష్ట్ర అధ్యక్షుడు కోడుమల సుధాకర్ రెడ్డి కూడా ఈ సందర్భంగా మాట్లాడుతూ, బూత్ స్థాయి కార్యకర్తలు క్రమశిక్షణతో పని చేయడం వలన పార్టీకి మరింత స్థిరత్వం వస్తుందని పేర్కొన్నారు. మార్కాపురం నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర పోలింగ్ బూత్ సెక్రటరీ పత్తి రవిచంద్ర ఈ సమావేశంలో పాల్గొని, తన నియోజకవర్గంలో బూత్ స్థాయి కమిటీల పనితీరు, పార్టీ కార్యకలాపాలు, భవిష్యత్ వ్యూహాలను వివరించారు.

## మార్కాపురంలో

## వ్యవసాయ శాఖ రివ్యూ సమావేశం




**మార్కాపురం ప్రతినిధి, కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 21, ( ప్రజా ప్రతిభ):**

మార్కాపురం సబ్ డివిజన్ స్థాయిలో రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ సహాయకులతో రివ్యూ మీటింగ్ జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ-పంట నమోదు ప్రతి రైతు పొలానికి వెళ్లి, పంట స్థితిని పరిశీలించి ఫోటో తీసిన తరువాతనే పూర్తి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 15వ తేదీ లోగా ఈ-పంట రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. రైతులకు ఇన్సూరెన్స్ రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అలాగే క్రాప్ జోన్ సర్టిఫికెట్ పంటను ప్రత్యక్షంగా పరిశీలించి జాగ్రత్తగా జారీ చేయాలని అధికారులు దృష్టి ఆకర్షించారు.అంతేకాకుండా, పేస్ట్ సర్వైలెన్స్ యాప్ ప్రతి ఉద్యోగి తరచుగా అప్డేట్ చేయాలని సూచించారు. రైతులకు అందజేస్తున్న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు ఎవరికి లభించకపోతే, వారిని గుర్తించి తదుపరి విడతలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్, మార్కాపురం మండల వ్యవసాయ అధికారి కె. బుజ్జి బాయి, పెద్దారవీడు మండల వ్యవసాయ అధికారి ఎన్. లక్ష్మీనారాయణ, తర్లపాడు మండల వ్యవసాయ అధికారి జ్యోష్ణదేవి, మార్కాపురం టెక్నికల్ ఏవో ప్రసన్న రంగలక్ష్మి, జిల్లా టెక్నికల్ ఏవో శ్రీనివాసు నాయక్, అర్ధవీడు మండల వ్యవసాయ అధికారి శివగంగా ప్రసాద్, వివిధ మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ సహాయ వ్యవసాయ, ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ సహాయకులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యవసాయాధికారి

## ఈ-పంట నమోదుపై పరిశీలన



**మార్కాపురం ప్రతినిధి / కుందూరు శ్రీనివాసరెడ్డి,ఆగష్టు 21 (ప్రజా ప్రతిభ):**

మార్కాపురం మండలం చింతకుంట గ్రామంలో జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు డి.బాలాజీ నాయక్, టెక్నికల్ వ్యవసాయాధికారి శ్రీనివాస్ నాయక్ పర్యటించారు. ఈ సందర్భంగా మార్కాపురం, పెద్దారవీడు, కంభం, అర్ధవీడు మండలాల వ్యవసాయ అధికారులతో కలిసి గ్రామ వ్యవసాయ సహాయకులతో సమావేశమయ్యారు. ఈ-పంట నమోదు, పెస్ట్ సర్వైవల్ యాప్ వినియోగం, రైతుల భూముల వివరాల ఎంట్రీ ప్రక్రియపై అధికారులు సమీక్ష జరిపారు. గ్రామాల్లో సాగులో ఉన్న పొలాలు మాత్రమే కాకుండా సాగులో లేని పొలాలు కూడా తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి సూచించారు. పంటల వివరాలను ఫోటో ఆధారంగా సక్రమంగా అప్‌లోడ్ చేయాలని, రైతులకు సులభతరం చేసే విధంగా సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. అధికారులతో నేరుగా మాట్లాడుతూ, పంట నమోదు సమయంలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యల గురించి సహాయకులు వివరించారు. రైతులు సమయానికి పంట నమోదు చేసుకుంటేనే రైతు భరోసా, పంట బీమా, సబ్సిడీలు వంటి ప్రభుత్వ పథకాలు సులభంగా అందుతాయని అధికారులు గుర్తు చేశారు. రైతుల ప్రయోజనం దృష్ట్యా ఎవరూ నిర్లక్ష్యం చేయరాదని, ప్రతి గ్రామంలో వ్యవసాయ సహాయకులు జాగ్రత్తగా పనిచేయాలని జిల్లా వ్యవసాయాధికారి ఆదేశాలు జారీ చేశారు.ఈ-పంట నమోదు పై ఈ సమీక్షలో పాల్గొన్న అధికారులు రైతు సమస్యలను నేరుగా విని, వాటికి తక్షణ పరిష్కారం చూపించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## మార్కాపురంలో బైక్ చోరీ నిందితుడు అరెస్ట్




**మార్కాపురం ప్రతినిధి / కుందూరు శ్రీనివాసరెడ్డి,ఆగష్టు 21,( ప్రజా ప్రతిభ):**

మార్కాపురం పట్టణంలో వరుసగా బైక్ చోరీలకు పాల్పడుతున్న ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చెడు వ్యసనాలకు బానిసైన ఈ నిందితుడు మత్తు కోసం డబ్బులు సమకూర్చుకోవడమే లక్ష్యంగా వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్నట్లు దర్యాప్తులో తేలింది. పోలీసుల వివరాల ప్రకారం, ఇటీవల మార్కాపురం లోని వివిధ ప్రాంతాల్లో బైక్ లు వరుసగా అదృశ్యమవుతున్నాయి. ఈ ఘటనలపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, పట్టణ పోలీస్ సిబ్బంది కేసులు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. దర్యాప్తు భాగంగా సీసీ కెమెరాల ఫుటేజ్ ను సేకరించి విశ్లేషించగా, ఒక యువకుడు వాహనాలను దొంగలిస్తున్న దృశ్యాలు రికార్డు అయ్యాయి. దీంతో పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుడిని శోధించి అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి రెండు బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.1,75,000గా పోలీసులు అంచనా వేశారు. నిందితుడు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చెర్లోపల్లి గ్రామానికి చెందిన యువకుడిగా గుర్తించారు. వాహన దొంగతనాలకు పాల్పడినట్లు అతను విచారణలో ఒప్పుకున్నాడు. అరెస్టు చేసిన అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, రిమాండ్ కు తరలించినట్లు పట్టణ సీఐ సుబ్బారావు తెలిపారు. ఇకపై ఇటువంటి నేరాలకు పాల్పడే వారికి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలకు సూచనగా పోలీసులు %-% తమ వాహనాలను రక్షణ కోసం సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయాలని, లాక్ సిస్టమ్ తప్పనిసరిగా వినియోగించాలని, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## వైఎస్ జగన్‌ని తిట్టడం తప్పు..

**- రాష్టానికి ఏం చేశావో చెప్పు చంద్రబాబు**

**- వైసీపీ స్టేట్ మున్సిపల్ విభాగం జనరల్ సెక్రటరీ వేమిరెడ్డి రామచంద్రారెడ్డి**



**ఒంగోలు ప్రతినిధి, ఆగష్టు 21 (ప్రజా ప్రతిభ):**

చంద్రబాబు ప్రభుత్వం విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై వైసీపీ స్టేట్ మున్సిపల్ విభాగం జనరల్ సెక్రటరీ వేమిరెడ్డి రామచంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కును కాపాడేలా కలిసి వచ్చే పార్టీలతో కలిసి పోరాటం చేస్తామని పిలుపునిచ్చారు.

ఈ మేరకు గురువారం వేమిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు.కూటమి నాయకుల వ్యక్తిగత స్వార్థం కనిపిస్తోంది. రాష్ట్రంలో అత్యాచారాలు పెరిగిపోయాయి. విశాఖ ఉక్కు కోసం ఎందుకు మాట్లాడడం లేదు. వైఎస్సార్‌సీపీని, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిట్టడం తప్ప ఇంకేమీ లేదు. విశాఖ ఉక్కుపై కలిసి వచ్చే పార్టీలతో పోరాటం చేస్తాం. యూరియా బస్తాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉంది. ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే.. కేసులు పెడుతున్నారు. కేసులు పెట్టాల్సి వస్తే ముందుకు చంద్రబాబుపైనే కేసులు పెట్టాలి.రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం లేదు. రైతులకు కేంద్రం సాయం తప్ప.. రాష్ట్రం ఇచ్చింది లేదు. ప్రజాప్రతినిధులు, వారి తాబేదారుల కబ్జాలు పెరిగిపోయాయి.14 నెలలుగా ఢిల్లీ వెళ్లి ఏం సాధించారు?. విశాఖ ఉక్కు కోసం ఎందుకు మాట్లాడారు'అని ప్రశ్నించారు.కాగా, ఈ నెల 25వ తేదీన వైఎస్ జగన్ రాజమండ్రి పర్యటన రద్దు అయ్యింది. వైఎస్సార్‌సీపీ ఎంపీ మిథున్‌రెడ్డితో వైఎస్ జగన్ ములాఖత్ వినాయకచవితి తర్వాత ఉంటుందని వైసీపీ యువ నేత, వైసీపీ రాష్ట్ర మున్సిపల్ విభాగం జనరల్ సెక్రటరీ వేమిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రకటన చేశారు.

## సుపరిపాలన అంటే స్కామ్‌లు, దాడులేనా?

**- నెమలిదిన్నె చెన్నారెడ్డి.**

**గిద్దలూరు ప్రతినిధి, ఆగష్టు 21 (ప్రజా ప్రతిభ):**



సుపరిపాలన అంటే స్కాంలు, దళితుల మీద దాడులు చేయటమా? అంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైసీపీ స్టేట్ యూత్ విభాగం సెక్రటరీ నెమలిదిన్నె చెన్నారెడ్డి ప్రశ్నించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ..మద్యం, ఇసుకలో దోపిడీ చేయటమే సుపరిపాలనా? సాక్షాత్తు ఎమ్మెల్యేలే అధికారులను కిడ్నాప్ చేస్తుంటే చంద్రబాబు చోద్యం చూస్తున్నారు. మహిళలను వేధిస్తున్న ఎమ్మెల్యేలకు చంద్రబాబు మద్దతు ఇస్తున్నారు" అంటూ వైసీపీ నేత నెమలిదిన్నె చెన్నారెడ్డి దుయ్యబట్టారు."జూనియర్ ఎన్టీఆర్ తల్లిని దారుణంగా దూషించిన ఎమ్మెల్యేకి చంద్రబాబు వత్తాసు పలికారు. ఇదేనా సుపరిపాలన అంటే?. ప్రణాళికాబద్ధంగా చంద్రబాబు వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. ప్రచార ఆర్భాటమే తప్ప ఆయన పాలనలో ప్రజలకు ఒరగిందేమీ లేదు. టీడీపీ ఎమ్మెల్యే అటవీశాఖ అధికారుల మీద దాడి చేస్తే ఏం చర్యలు తీసుకున్నారు? జూనియర్ ఎన్టీఆర్ తల్లిని టీడీపీ ఎమ్మెల్యే దారుణంగా దూషిస్తే కనీస చర్యల్లేవు. కూన రవికుమార్ ఒక మహిళా ప్రొఫెసర్‌ని వేధిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదు?" అంటూ వైసీపీ నేత నెమలిదిన్నె చెన్నారెడ్డి ప్రశ్నించారు."మంత్రి అచ్చెన్నాయుడు వేధింపులకు ఆగ్రోస్ అధికారి సెలవుపై వెళ్లిపోతుంటే చంద్రబాబు ఏం చేస్తున్నారు?. ఎమ్మెల్యేలు, మంత్రుల నీతి మాలిన చర్యల వెనుక చంద్రబాబు ఆమోదం ఉంది. భూ కుంభకోణాల గురించి జనం చర్చించుకుంటున్నారని డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారు. రాయలసీమకు తాగునీరు రాకపోతున్నా పట్టించుకోరా?. దెందులూరులో మా పార్టీ నేత పామాయిల్ తోటలోకి టీడీపీ గూండాలు చొరపడ్డారు. రాష్ట్రంలో రాజకీయ వికృత క్రీడలను ఇకనైనా ఆపండి" అంటూ వైసీపీ నేత నెమలిదిన్నె చెన్నారెడ్డి హెచ్చరించారు."రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ ఇవ్వటం వెనుక హోంశాఖ ఉండటం దుర్మార్గం. ప్రజలకు ప్రభుత్వం సంజాయిషీ ఇవ్వాలి. అరుణ సెల్ఫీ వీడియోకు ప్రభుత్వమే సమాధానం చెప్పాలి. చంద్రబాబు పాలనలో అన్ని వ్యవస్థలు సర్వ నాశనం అవుతున్నాయి. అటవీశాఖ అధికారులను కిడ్నాప్ చేస్తే ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నట్టు?. దౌర్జన్యాలు చేసే ఎమ్మెల్యేలకు ఎస్కార్ట్ ఇస్తారా? ఇంతకంటే దారుణం ఉంటుందా?" అంటూ వైసీపీ నేత, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, వైసీపీ స్టేట్ యూత్ విభాగం సెక్రటరీ నెమలిదిన్నె చెన్నారెడ్డి మండిపడ్డారు.

# బీఆర్ నాయుడు మూల్యం చెల్లించుకోక తప్పదు

**- మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు**

**వైసీపీ సమన్వయకర్త కుందురు నాగార్జునరెడ్డి**

**గిద్దలూరు ప్రతినిధి, ఆగష్టు 21 (ప్రజా ప్రతిభ):**

టీటీడీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి భూమన కరుణాకర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే హక్కు బీఆర్ నాయుడికి ఏమాత్రం లేదని మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కుందురు నాగార్జునరెడ్డి అన్నారు.టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిపై మాజీ ఎమ్మెల్యే గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కుందురు నాగార్జునరెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టీటీడీలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన వ్యక్తి భూమన కరుణాకర్‌రెడ్డి అని, అలాంటి వ్యక్తి గురించి మాట్లాడే హక్కు బీఆర్ నాయుడికి లేదని అన్నారాయన.జుట్టు తెప్పిస్తామని, మోకాళ్ల నొప్పులు తగ్గిస్తామని మోసం చేశారు. టీఆర్‌రీ రేటింగ్స్ కోసం టీవీ5లో అశ్లీల ప్రోగ్రామ్‌లు వేయలేదా?.. అసలు శ్రీవారి టికెట్లు బ్లాక్‌లో అమ్ముతుంటే చర్యలేవీ? అని బీఆర్ నాయుడిని మాజీ ఎమ్మెల్యే, గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కుందురు నాగార్జునరెడ్డి ప్రశ్నించారు.బీఆర్ నాయుడు చీటర్. బ్రోకర్ రాజకీయాలు చేసే వ్యక్తి. బాబు



భజన చేసి టీటీడీ చైర్మన్ అయ్యాడు. కాలు పెట్టగానే తిరుమలలో ఆరుగురు భక్తులు చనిపోయారు. దైవాన్ని అడ్డుపెట్టుకుని బీఆర్ నాయుడు వ్యాపారం చేస్తున్నాడు. తిరుమల ప్రతిష్టను దెబ్బ తీస్తున్నాడు. గోవింద నామస్మరణ మరిచి దూషణలు చేస్తున్నాడు. అందుకు తగిన మూల్యం త్వరలోనే చెల్లించుకుంటాడు అని కుందురు అన్నారు.టీడీపీ ఎమ్మెల్యేలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారు. ఎమ్మెల్యే రాజశేఖర్ ఫారెస్ట్ సిబ్బందిపై దాడి చేశారు. ఏం చర్యలు తీసుకున్నారు?. అరెస్ట్ చేసి జైలుకు పంపాల్సిందే అని కుందురు డిమాండ్ చేశారు. హోంమంత్రి మైక్ ముందే మాట్లాడతారా? యాక్షన్ తీసుకుంటారా?. అమరావతి మునకపోతే హైవేకి గండి ఎందుకు కొట్టారు? అని చంద్రబాబు ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే, కుందురు నాగార్జునరెడ్డి నిలదీశారు.

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పీ.వి.ఎన్

# మాధవ్‌ని కలిసిన గుత్తులపుట్టు మండల సాధన కమిటి

**అరకులోయ, ఆగస్టు 21, ( ప్రజా ప్రతిభ ):**

గుత్తులపుట్టు మండల సాధన కమిటీ ఆధ్వర్యంలో గురువారం పాడేరు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పీ.వీ.ఎన్ మాధవ్ ని పాడేరులో కలిసి గుత్తులపుట్టు ను నూతనంగా మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని వినతి పత్రము, ఇస్తూ అన్ని విషయాలను వివరించడం జరిగిందని తెలిపారు. అలాగే ఈ 16 పంచాయతీ లను కలుపుతూ నూతన మండలం గా ఏర్పాటు చేస్తే మొత్తం 250 గ్రామాలు, 13,820 కుటుంబాలు,52 వేల పై చిలుకు జనాభా కలిగిన వారందరికీ, అన్ని రకాల గా అందుబాటులో ఉంటుంది. అంతేకాకుండా రైతులు పండించే పంటలు, అమ్ముకోవడం, మండల స్థాయి పనుల నిమిత్తం, విద్య, ఆరోగ్య, రవాణా, కు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంటుందని తెలిపారు. పూర్వం మా పెద్దలు సరిహద్దుల పరంగా కలిపిన గ్రామాలు ఇప్పటికీ మండలానికి సుమారుగా 70 కిలోమీటర్ల దూరంగా ఉంది. అందుకు అనేక ఇబ్బందులకు గురవుతున్నామని తెలపగా, మాధవ్ సానుకూలంగా స్పందిస్తూ నూతన మండలం ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి మండలం ఏర్పాటుకు చొరవ తీసుకుంటామని చెప్పారని మండల సాధన సమితి సభ్యులు గురువారం విలేకర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద, కళలు, సృజనాత్మక చైర్మన్ వంపూరి గంగులయ్య మరియు గుత్తులపుట్టు మండల సాధన కమిటీ అధ్యక్షులు వంతాల సూరిబాబు, ప్రధాన కార్యదర్శి మణుగూరు బాబుజి, సహాయ సహాయ



కార్యదర్శులు, అంగనైని ఆనంద్, పాంగీ చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాలకు పోలీసులు అనుమతులు తప్పనిసరి

### ఆన్లైన్లో అనుమతులు: గూడెం కొత్త వీధి సిఐ వరప్రసాద్

**గూడెం కొత్తవీధి, ఆగస్టు 21: ప్రజా ప్రతిభ**

వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో మండపాల ఏర్పాటుకు సంబంధించి ఈసారి ఆన్లైన్ ద్వారా అనుమతులు తీసుకోవడం తప్పనిసరి అని జీకే వీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలిపారు. వినాయక మండపాల అనుమతుల కోసం పోలీస్ శాఖ జారీ చేసిన వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.దరఖాస్తు చేసిన అనంతరం, సంబంధిత పోలీస్ అధికారులు మండప స్థలాన్ని పరిశీలించి, క్యూఆర్ కోడ్ తో కూడిన ఎన్వోసీ (నిరభ్యంతర పత్రం)లిను జారీ చేస్తారని వివరించారు. మండపాలను రోడ్డు మధ్యలో కాకుండా, ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా, రోడ్ల పక్కన ఏర్పాటు చేయాలని సూచించారు.మండపాల వద్ద 24 గంటలు అందుబాటులో ఉండే వాలంటీర్లను నియమించాలని,అగ్ని ప్రమాదాలు, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా సమస్యాత్మక మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు.ఎన్వోసీ మంజూరుకు పోలీస్ శాఖ ఎటువంటి రుసుములు వసూలు చేయదు అని స్పష్టం చేశారు. వినాయక చవితిని ఇతర మతస్తులకు ఇబ్బంది



కలగకుండా,సమన్వయంతో జరుపుకోవాలని, మండపాల నిర్వహణలో కమిటీలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వినాయక ఉత్సవాల్లో అశ్లీల నృత్యాలు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించడం నిషేధించబడిందని, ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించిన వారి పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వినాయక మండపాలు ఏర్పాటు కోసం అనుమతులు అవసరమైన వారు నేరుగా పోలీస్ స్టేషన్ కు సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## మట్టి నాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ భరత్ కుమార్ నాయక్




**అరకులోయ, ఆగస్టు 21, ( ప్రజా ప్రతిభ):**

అరకులోయ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవ పథకం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె భరత్ కుమార్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పర్యావరణం చాలా కలుషితమవుతుందని ప్లాస్టర్ ఆఫ్ పారిస్,పాదరసం, సీసం, రసాయన రంగులు, థర్మకోల్ వంటివి వాడి తయారు చేసిన వినాయక విగ్రహాల వలన జలవనురులు కలుషితమవుతున్న అన్నారు. కావున మట్టి వినాయకులను పూజించాలన్నారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి కొండబాబు మాట్లాడుతూ జీవవైవిధ్యమును నాశనం చేసే విగ్రహాల కంటే పర్యావరణహిత వినాయకుడు మేలు అన్నారు. ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి.నాగబాబు,వై విజయలక్ష్మి, ఎం అనిత కుమారి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకులను పూజించాలని విద్యార్థులు గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, ఎస్ రాజు,ఎస్ సోంబాబు, ఎస్ సురేష్, బోధనేతర సిబ్బంది పి శ్రీనివాసరెడ్డి, పి ప్రవీణ్ కుమార్, ఎస్ వెంకటరమణ, డి అప్పన్న, పి రామన్న,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఎంపీడీవో ఆదేశాల మేరకు అప్పర్ పార్టీ పాతకోట పంచాయతీలో జీడి మామిడి జాబ్రా మొక్కల పంపిణీ



**రంపచోడవరం డివిజన్ ప్రజా ప్రతిభ ఆగస్టు 21**

అల్లూరి సీతారామరాజు జిల్లా వై రామవరం మండలం పరిధిలోగల అప్పర్ పార్టీ అయినా పాతకోట పంచాయతీ లో సుమారు 60 కుటుంబాల వరకు జీడి మామిడి జాబ్రా లబ్ధిదారులైన రైతులకు ఎంపీడీవో ఆదేశాల మేరకు అందరి రైతులకు ఏపీవో స్వామి టి ఏ ఎఫ్ ఏ ఫీల్డ్ అసిస్టెంట్ అలాగే కూటమి ప్రభుత్వ కార్యకర్త అయిన ఎం బంతి రాజు ఆ గ్రామాలకు ప్రజలకు మొక్కలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాతకోట సర్పంచ్ రేవతి పాల్గొనడం జరిగింది

## అధికారులు “వరద బాధితులపై “చిన్నచూపు మానుకోవాలి - చిన్న మట్టపల్లి పంచాయతీ సర్పంచ్ పిట్టా రామారావు.

**వి ఆర్ పురం ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ ):-**



మండలం లోని చిన్నమటపల్లి పంచాయతీ పరిధిలో గత మూడు రోజుల నుంచి జలదిగ్బంధంలో ఉన్నా వరద గ్రామాలను ఇంతవరకు ఏ అధికారులు పట్టించుకోలేదని సర్పంచ్ పిట్టా రామారావు అన్నారు. సర్పంచ్ పిట్టా రామారావు,పిసా ఉప అధ్యక్షుడు కోటం జయరాజు మాట్లాడుతూ పట్టిన ఇళ్లకు ఇప్పటివరకు ఎటువంటి సాయం అందించలేదని, రహదారులు లేక ఇబ్బంది పడుతున్న ముంపు గ్రామాల ప్రజలను, అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తున్నారని వారు వ్యాఖ్యానించారు. నిత్యవసరాలు అందించాలని ఏ అధికారులను అడిగిన పై అధికారుల నుండి ఎటువంటి ఆదేశాలు మాకు రావటం లేదని వారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధితులను గుర్తించి నిత్యవసర సరుకులు అందించాలని డిమాండ్ చేశారు. మేమున్నామని ఎవరు కూడా ముందుకు వచ్చి మాట్లాడిన పాపాన పోలేదని, ముంపు గ్రామ ప్రజలకు న్యాయం చేయకపోతే,రానున్న కాలంలో ఈ రాష్ట్ర ప్రభుత్వనికి ఈ ప్రజలే సరైన గుణపాఠం చెప్తారని పత్రిక ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముత్యాల మురళి,గుటాల ముత్యాలరావు, గూటాల నవీన్ కుమార్, ముత్యాల వెంకన్న, కోటిపల్లి దుర్గారావు,గుటాలశ్రీనివాస్, సత్యనారాయణ, అంజి,రమణయ్య,రమేష్, చిన్నారావు, శ్రీను, సుమన్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు. పి.వీ.ఎన్ మాధవ్‌ని కలిసిన గూడెం కొత్త వీధి. మండల బిజెపి నాయకులు



**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి ఆగస్టు 21 ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా లో బిజెపి పార్టీ నూతన అధ్యక్షులు. మొట్టమొదటిసారి. పాడేరు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు. పివిఎన్ మాధవ్ ని. దుస్సాలువ తో సన్మానించి. బొకే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం. పీ.వీ.ఎన్. మాధవ్ తో గూడెం కొత్తవీధి మండల సమస్యలు. మరియు. బిజెపి పార్టీ బలోపేతానికి. తీసుకోవలసిన. సూచనలు. ఇచ్చారు. ముఖ్యంగా. ఆర్ వి నగర్ టు. పాలగడ్డ. రోడ్డు విషయం. దీర్ఘకాలిక సమస్యగా ఉందని. తెలియపరచడం జరిగింది. ఈ విషయంపై. సంబంధింత మంత్రికి తెలియపరుస్తానని చెప్పడం జరిగినది. అలాగే దారిద్ర రేఖకు దిగువగా ఉన్న. పివిటిజి తెగకు. తప్పనిసరిగా ఇల్లులు మంజూరు చేయాలని. అలాగే మిగతా. ఎస్టీ . షెడ్యూల్. తెగలవారికి తొందరలోనే. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇల్లులు మంజూరు చేస్తామని. అన్నారు. ఈ కార్యక్రమంలో. బిజెపి ఎంపీటీసీ. జిల్లా వైస్ ప్రెసిడెంట్. రీమల రాజేశ్వరి. బిజెపి మండల అధ్యక్షులు. కాకురు శేఖర్. మండల ప్రధాన కార్యదర్శి. చల్లంగి అచ్యుత్. బోండ్ల చిరంజీవి. ఎం లక్ష్మణరావు. ఎల్ రాము. బి వెంకట్. కే రామచంద్ర. కె.కొండబాబు. ఆర్ పాల్. బి సింహాచలం. అలాగే మండల నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ పార్టీ పార్లమెంటరీ కార్యాలయంలో సమావేశమైన పార్టీ ఉభయ సభల సభ్యులు



**అరకులోయ, ఆగస్టు 21, ( ప్రజా ప్రతిభ ):**

నేటితో భారత వర్షాకాల పార్లమెంటు సమావేశాలు ముగింపు అనంతరం భారత రాజధాని ఢిల్లీలోని వైసిపి పార్టీ పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో వైసిపి పార్టీ రాజ్యసభ సభ్యులు మరియు వైసిపి పార్లమెంట్ పార్టీ ఇంచార్జ్ వైవి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న అరుకు పార్లమెంట్ సభ్యురాలు.(ఎంపీ) డా. గుమ్మ తనూజరాణి మరియు వైసీపీ లోక్ సభ మరియు రాజ్యసభ సభ్యులు. వర్షాకాల సమావేశాల్లో పార్లమెంటులో ప్రవేశపెట్టిన భౌగోళిక వారసత్వ ప్రదేశాల పరిరక్షణ, క్రీడలు సహా మరికొన్ని కొత్త బిల్లుల గూర్చి సమీక్షించుకున్నారు. వైసిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశముల మేరకు ముందడుగులు వేయబోయే పార్టీ స్టాండ్ స్థితిగతులపై సమావేశమయ్యారు. ఈ యొక్క సమావేశ కార్యక్రమంలో గొల్ల బాబురావు, మేడా రఘునాథరెడ్డి, ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, వైయస్ అవినాష్ రెడ్డి, మద్దెల గురుమూర్తి, అరకు పార్లమెంట్ సభ్యురాలు ఎంపీ దంపతులు. డా. గుమ్మ తనూజరాణి, వైసీపీ పార్టీ యువనేత మన్యం జగన్ చెట్టి వినయ్ అన్న,మాజీ అల్లూరి జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు డాక్టర్ వైయస్సార్ టిఎస్ఆర్ సేవ సంస్థ అధ్యక్షులు మరియు వ్యవస్థాపకులు తడబారికి సురేష్ కుమార్, మరియు చింతపల్లి ఎంపీపీ కుమారి అనూష దేవి, తదితరులు కూడాను పాల్గొన్నారు.

## గ్రామీణ ఎస్సై అంకమ్మరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు







**మార్కాపురం ప్రతినిధి / కుందూరు శ్రీనివాసరెడ్డి, ఆగష్టు 21,(ప్రజా ప్రతిభ):**

మార్కాపురం గ్రామీణ పోలీస్ స్టేషన్ ఎస్సై అంకమ్మరావు జన్మదిన వేడుకలు,గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బారావు, పట్టణ ఎస్సై సైదుబాబు, టూ టౌన్ ఎస్సై రాజమోహన్, సహా సిబ్బంది అంకమ్మరావుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అధికారులు కలిసి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. సిబ్బంది తమ సహచర అధికారికి ఆరోగ్యం, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అంకమ్మరావు తనతో కలిసి పనిచేస్తున్న సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా రేపటితో మార్కాపురం పట్టణ ఎస్సై సైదుబాబు, గ్రామీణ ఎస్సై అంకమ్మరావు ఇద్దరూ తమ పదవీ బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి చేసుకోనున్న సందర్భంగా అధికారులు, సిబ్బంది ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఒక సంవత్సర కాలంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో వీరు చూపిన కృషిని ప్రశంసించారు. స్థానిక ప్రజలతో స్నేహపూర్వక సంబంధాలు కలిగి, నేర నియంత్రణలో ఎస్సైలు చూపిన పట్టుదల వల్లే మార్కాపురం ప్రాంతం ప్రశాంత వాతావరణంలో ఉందని అధికారులు అభిప్రాయపడ్డారు.

## వినాయక చవితి ఉత్సవాలకు పోలిసుల అనుమతి తప్పనిసరి

### అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.హిమగిరి

**అరకులోయ, ఆగస్టు 21,( ప్రజా ప్రతిభ):**



వినాయక చవితి ఉత్సవాలను అరకు సర్కిల్ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని మండపాల ఏర్పాటుకు నిర్వాహకులు విధిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని అరకులోయ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి ప్రజలకు సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరకు సర్కిల్ పరిధిలో గల అరకు వేలి, అనంతగిరి, డుంబ్రిగూడ, మండలాల ప్రజలు వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకున్నందుకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అలాగే వినాయక మండపాల కోసం https://ganeshutsav.net% /లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.అడ్రస్, మండపం ఏర్పాటు చేసే ప్రదేశం, కమిటీ సభ్యులు ఫోన్ నెంబర్లు, నిమజ్జనం తేదీ, ఏ వాహనంలో నిమజ్జనం చేస్తారన్న విషయాలు దరఖాస్తు చెయ్యగానే సంబంధిత పోలీసు అధికారి మండపం ప్రాంతాన్ని పరిశీలించి క్యూఆర్ కోడ్ తో కూడిన ఎన్ ఓసి జారీ చేస్తారని అంతట ఆన్లైన్ నుంచే నేరుగా ఎన్ ఓ సి డౌన్లోడ్ చేసుకుని మండపం ఏర్పాట్లు చేసుకోవచ్చన్నారు. అలాగే రోడ్లు మీద మండపాలు ఏర్పాట్లు చేయరాదని చేస్తే ట్రాఫిక్ కు ఇబ్బంది కలుగుతుందని సీ.సీ. కెమెరాలు మండపం దగ్గర ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. నిమజ్జనం సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎటువంటి అసౌకర్యం ఇబ్బందులు కలగకుండా చూడాలని అలాగే అవాంచనీయ సంఘటనలు జరగకుండా కమిటీ సభ్యులే చూడాలని తెలిపారు.

## సికిల్ సెల్ జన్యు పరీక్షల కేంద్రం కేజీహెచ్‌లో ఏర్పాటుకు చర్యలు అభినందనీయం - చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం జిల్లా కన్వీనర్ బాకా లవకుశ



**అరకులోయ, ఆగస్టు 21, ( ప్రజా ప్రతిభ):**



సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న అత్యధిక శాతం గిరిజన పిల్లలు, పెద్దల జన్యు పరీక్షల కోసం,వ్యాధి స్థాయిని అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ సారధ్యాన నాలుగు కోట్ల రూపాయలతో కేజీహెచ్ ఆసుపత్రిలో మూడు నెలల్లో వైద్య పరీక్షల కేంద్రం సెంటర్ ఆఫ్ కాంపిటెన్స్ కేంద్రం ఏర్పాటుకు ఆమోదం తెలపడం అభినందనీయమని చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం అల్లూరి సీతారామరాజు జిల్లా కన్వీనర్ బాకా లవకుశ తెలిపారు. గురువారం పత్రికా విలేకారుల తో ఆయన మాట్లాడుతూ ఈ పరీక్షా కేంద్రం కేజీహెచ్ లో ఏర్పాటు ఆవశ్యకతపై దీర్ఘకాలిక డిమాండును చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం సారధ్యాన అల్లూరి జిల్లా ఫోరం యావత్ కార్యవర్గ సభ్యులు సేకరించిన వివిధ అంశాలను,అక్కడి పిల్లల వ్యాధి తీవ్రత,వ్యాధి నిర్ధారణకు నోచుకోక దీర్ఘకాలికంగా పడుతున్న అనారోగ్య ఇబ్బందులు, సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టితో పాటు ప్రజా ప్రతినిధుల దృష్టికి వివిధ రూపాల్లో తీసుకెళ్లామని చెప్పారు, సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న అల్లూరి జిల్లాతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాల లక్షలాది మంది గిరిజన పిల్లలకు ఈ కేంద్రం ఏర్పాటు ఎంతో ఉపయుక్తంగా మారనున్న తరుణంలో తమ ఫోరం తరపున రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలకు ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నామని లవకుశ తెలపారు.

# గుత్తులపుట్టు ను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలి

**- పలువురు ప్రజా ప్రతినిధులను కలిసిన గుత్తులపుట్టు మండల సాధన కమిటి సభ్యులు.**

**పాడేరు న్యూస్: ఆగస్టు 21.( ప్రజా ప్రతిభ)**

అల్లూరి సీతారామరాజు జిల్లా. పాడేరు మండలం గుత్తులపుట్టు పంచాయతీని నూతన మండల కేంద్రం గా ఏర్పాటు చేయాలని ఈ రోజు పాడేరు వద్ద, గుత్తులపుట్టు మండల సాధన కమిటి ఆధ్వర్యంలో పలువులు ప్రజాప్రతినిధులను కలిసి వినతిపత్రాలు అందజేయడం జరిగింది,
16 పంచాయతీల కలుపుకొని 52 వేలకు పైగా జనాభా, 13.234 కుటుంబాలు, 240 గ్రామాలు కలిపి గుత్తులపుట్టు నే మండల కేంద్రంగా తీర్మానం చేశామని తెలుపుతూముందుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి. వి. ఎన్ మాధవ్ ని కలిసి వినతిపత్రం అందించి, మండలం ఏర్పాటుకు గల అర్హతలను వివరించారు.మరియు పాడేరు శాసన సభ సభ్యులు మత్స్య రాస విశ్వేశ్వర రాజు ని కలిసి మండలం ఏర్పాటుకు ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించి చొరవ తీసుకోవాలని కోరారు.ఇదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కలలు, సృజనాత్మక అకాడమీ చైర్మన్. వంపురి గంగులయ్య ని కలిసి మొత్తం 16 పంచాయతీ ప్రజలకు అనుగుణంగా ఉన్న గుత్తులపుట్టు మండల కేంద్రం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో గుత్తులపుట్టు మండల సాధన కమిటీ అధ్యక్షులు వంతాల సూరిబాబు, మణుగూరు బాబుజి (ప్రధాన కార్యదర్శి) సహాయ సహాయ కార్యదర్శులు,



అంగనైని ఆనంద్, పాంగి చందు, వంతల రాంబాబు, పాంగి చిన్నారావు, బోనంగి బెన్నయ్య పడాల్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన కళాశాల ప్రాంగణంలో పండగ వాతావరణం

**- తలపించే రీతిలో హుషారుగా ప్రవేశాల ప్రక్రియ.**

**- ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు**



**అరకు లోయ, ఆగస్టు 21, ( ప్రజా ప్రతిభ ):**

అరకు వేలి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఆన్లైన్ లోనే దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. బిఏ, బీకాం, బిఎస్సి, గ్రూప్ లకు సంబంధించి మొత్తం 420 సీట్లు అందుబాటులో ఉన్నాయని, ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు తెలిపారు. కళాశాలకు మంచి గ్రేడ్ సాధించే దిశగా ముందుకు వెళ్తున్నాం అని, అనుభవజ్ఞులైన అధ్యాపక సిబ్బంది ఉన్నారని, ఆయన తెలియజేశారు. ప్రవేశాలు ఇలా :- డిగ్రీ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు ఈనెల 26 వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. తేదీ 25 నుండి 28 వరకు ప్రత్యేక కేటగిరీ విద్యార్థులు, దివ్యాంగులు, ఎన్ సిసి క్రీడలు ధ్రువపత్రాలను పరిశీలన చేయించుకోవాలి. ఈ నెల 24 నుండి 28 వరకు విద్యార్థికి నచ్చిన కళాశాల, నచ్చిన గ్రూపును ఎంపిక చేసుకోవచ్చు. ఈనెల 31న సీట్లు కేటాయిస్తారు. సెప్టెంబర్ 1 తారీకు నుండి తరగతుల ప్రారంభం కానున్నాయి. అందుబాటులో ఉన్న కోర్సులు :- బిఏ లో పొలిటికల్ సైన్స్, మరియు హిస్టరీ, బీకాంలో కంప్యూటర్ అప్లికేషన్స్, బీకాం జనరల్, బిఎస్సి లో బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మాథ్స్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కళాశాలలో ఉండే సౌకర్యాలు గ్రంథాలయం, జేకేసి, జాతీయ సేవా పథకం ( ఎన్ ఎస్ ఎస్), కెరియర్ గైడెన్స్, స్పోర్ట్స్, విద్యార్థినీలకు మరుగుదొడ్లు, వసతిగృహ సౌకర్యం, అన్ని రకాల పరికరాలతో కూడిన సైన్స్ ల్యాబ్స్,విశాలమైన తరగతి గదులు,విద్యార్థులకు వైద్య సౌకర్యం కోసం హెల్త్ డిపార్ట్మెంట్ కలదు. విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళాశాలలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు తెలియజేయడం జరిగింది.

## పి. వి. ఎన్ మాధవ్‌ని కలిసిన సృజనాత్మక అకాడమి చైర్మన్



**పాడేరు న్యూస్. ఆగస్టు: 21 (ప్రజా ప్రతిభ)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు. పి.వి.ఎన్ మాధవ్ ని డా. గంగులయ్య, జి ఓ. 3 అంశంపై స్థానికంగా గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ యువత లో నిరాశ నిస్పృహ నెలకొన్నది ఈ అంశంపై తమరు తప్పకుండా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళేందు తమవంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులూరు, కిల్లంగి పద్మ, ఏ ఏం సి డైరెక్టర్. పాంగి. శివాజీ. పి ఏ సి ఎస్ చైర్మన్. తల్లే. త్రిమూర్తులు.పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నాగేష్,మండల అధ్యక్షులు నందోలి మురళీ కృష్ణ అధికార ప్రతినిధి దివ్యలత బొంకుల,పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్,అశోక్, భూపాల్,సత్యనారాయణ,కుంచె. దేవేంద్ర ప్రసాద్ ప్రసాద్ చిక్కుడు అశోక్, కొయ్యం.ఇమ్మన్యూయల్ జి. గణేష్ కళ్యాణ్ చక్రవర్తి.జయరాజ్.బర్ల నాగేశ్వరావు,తదితర నాయకులు పాల్గొన్నారు

## గిరిజన “ఉత్పత్తులకు” మార్కెట్ సౌకర్యం!

**- జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ**



**అల్లూరి జిల్లా బ్యూరో /గూడెం కొత్త వీధి , ఆగస్టు 21: ప్రజా ప్రతిభ**

ట్రైపాడ్ ద్వారా గిరిజన ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యం కల్పించడం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు.గురువారం నాడు వెలుగు జిల్లా సమాఖ్యకేంద్రంలో సంబంధిత అధికారులతో వందన్ వికాస్ కేంద్రం గిరిజన సభ్యులు వారి ఉత్పత్తులకు సంబంధించి ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ప్రదర్శన తిలకించి మాట్లాడుతూ వందన్ వికాస్ కేంద్రాల సభ్యులు గిరిజన ఉత్పత్తులను ఎంప్లాంప్లేంట్ చేసుకోవాలని దేశంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన స్టోర్స్ లలో అమ్మకాలు చేయుడుతాయని, మరింత ఎక్కువ ఉత్పత్తులు అందజేయాలని, ప్యాకింగ్, బ్రాండింగ్ పై ట్రైపాడ్ శిక్షణ అందజేయడం జరుగుతుందని, తద్వారా గిరిజనులు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రైపాడ్ రీజనల్ మేనేజర్ సందీప్ శర్మ, మార్కెటింగ్ మేనేజర్ రమేష్, వెలుగు అడ్మిన్ అసిస్టెంట్ కె. అప్పారావు, వందన్ వికాస్ కేంద్ర సభ్యులు తదితరులు ఉన్నారు.

## దారకొండను మండల కేంద్రంగా చేయాలంటూ ఐటీడీఏ పీవో కి వినతి



**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి ఆగస్టు 21 ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని దారకొండ ప్రాంతాన్ని మండల కేంద్రంగా చేయాలంటూ పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి అభిషేక్ గౌడ కు ఆరు పంచాయతీలకు చెందిన గిరిజనులు గురువారం వినతి పత్రం అందజేశారు. గూడెం కొత్త వీధి మండల కేంద్రానికి రావాలంటే 100 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉందని మండల కేంద్రంలో ఏమైనా పనులు జరుగకపోతే అక్కడే ఉండి మరుసటి రోజు పనులు చేయించుకునే పరిస్థితి నెలకొందని ఈ స్థితి గతులను పరిశీలించి దారకొండ ప్రాంతాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ఆరు పంచాయతీలకు చెందిన గిరిజనులు ఐ టి డి ఏ పీవో ను కోరారు. గూడెం కొత్త వీధి మండల కేంద్రానికి దారకొండ ప్రాంతం సుదీర్ఘంగా ఉండడం వలన తాము అనేక ఇబ్బందులు పడుతున్నామని అదే దారకొండ ప్రాంతాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తే దాన్ని పరిధిలో ఉన్న గుమ్మిరేవుల సీలేరు దుప్పుల వాడ గాలికొండ అమ్మవారి దారకొండ దారకొండ పంచాయతీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా సురక్షితమైన పరిపాలన సౌలభ్యం కలుగుతుందని వారు అన్నారు.

## అనధికార లే-అవుట్లు, అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలి

**- జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ**



**అల్లూరి జిల్లా బ్యూరో గూడెం కొత్త వీధి ఆగస్టు 21: ప్రజా ప్రతిభ**



అనధికార లే-అవుట్లు, అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు.జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు, పాడేరు ఐటిడిఎ సమావేశ మందిరంలో గురువారం ఉడాయం టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం మరియు పంచాయతీ రాజ్ %c% గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు , ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మరియు డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు లే-అవుట్లు మరియు భవన నిర్మాణ అనుమతులు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని 43%c% గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి కొంతమంది అనధికార లే-అవుట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, గ్రామ పంచాయతీలలో అనుమతులు పొందకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వాటిని నియంత్రించడంలో పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్య వైఖరి అవలంభించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్ కన్వర్షన్ చేయకుండా, నిర్దిష్ట ప్రమాణాలతో అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ ఏర్పాటు చేయకుండా, సామాజిక అవసరాలకు లే అవుట్ మొత్తం స్థలంలో 10 శాతం స్థలం గ్రామ పంచాయతీలకు కేటాయించకుండా ఏర్పాటు చేసిన లే అవుట్ల పై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ విభాగం రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ చాముంతి , అసిస్టెంట్ డైరెక్టర్ శ్రావణి, డి.టి.సి. పి.ఓ రామనాయుడు పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిప్యూటీ మండల పరిషత్ అభివృద్ధి అధికారులకు శిక్షణ ఇచ్చారు. గ్రామకంఠం భూములలో జీ2 లేదా 9 మీటర్ల ఎత్తు వరకూ రెవెన్యూ భూములలో జీ3 లేదా13 మీటర్ల ఎత్తు వరకూ భవన నిర్మాణాలు చేయవచ్చని, భవన నిర్మాణం చేపట్టే యజమానులు భవనం చుట్టూ సెట్ బ్యాక్స్ ఉండే విధంగా చూసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీలలో బిల్డింగ్ రెగ్యులేషన్ స్కీమ్ అమలులో లేదని, వాణిజ్య సముదాయాల నుండి నిర్దేశించిన ఫీజులు వసూలు చేయాలని సూచించారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి చంద్ర శేఖర్ ,గ్రామ సచివాలయాల జిల్లా నోడల్ అధికారి పి. యస్. కుమార్, జిల్లా మలేరియా అధికారి తులసి, గ్రామీణ నీటి సరఫరా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరరావు మరియు బిఎస్ఎన్ఎల్ ఇంజనీర్ శ్రీనివాస్ తదితరులు ప్రజారోగ్యం, త్రాగునీటి సరఫరా, సచివాలయాల నిర్వహణ, పీ4 పథకం , నెట్ వర్క్ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

## దారకొండ ప్రాంతాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయండి

**- ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారికీ వినతి పత్రం**

**- అందజేసిన ఐదు పంచాయతీల ప్రజలు**



**అల్లూరి జిల్లా బ్యూరో /గూడెం కొత్త వీధి ఆగస్టు 21 ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని దారకొండ ప్రాంతాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు కి దారకొండ గాలికొండ, గుమ్మి రేవుల,సీలేరు, దుప్పుల వాద, అమ్మవారి దారకొండ, పంచాయతీలకు చెందిన ప్రజలు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు ప్రస్తుతం గూడెం కొత్త వీధి మండల కేంద్రంగా ఉండటం వలన ఆరు పంచాయతీ లలో సుమారు 200 కి పైగా గ్రామాల ప్రజలు వీటిలో వేలాది మంది ఆదివాసి ప్రజలు మరియు గిరిజనేతరులు నివసిస్తున్నాము మండల కేంద్రంలో వెళ్లాలంటే కుమారు 50- 60 కిలోమీటర్ల దూరం ఘాటీ మార్గంలో ప్రయాణించవలసి వస్తుంది, విద్య ఆరోగ్య, సమస్యలు ప్రభుత్వ కార్యాలయాల్లో వెళ్లాలంటే రహదారి సౌకర్యం సరిగ్గా లేకపోవడం వల్ల చాలా అవస్థలు పడుతున్నాము కావున దారకొండ గ్రామంలో మండల కేంద్రంగా ఏర్పాటు చేయగలిగితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, అత్యవసర సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చి మరింత చేరువవుతాయని దారకొండ గ్రామానికి మండల కేంద్రంగా మీ మద్దతు ఇవ్వాలని శాసన సభ్యులకు కోరారు.ఈ కార్యక్రమంలో సీలేరు సర్పంచ్ దుర్గో,గుమ్మిరేవుల సర్పంచ్ కమలమ్మ, దుప్పులవాద సర్పంచ్ కుమారి,టీడీపీ ఎస్సీ సెల్,రాము, బాలు, విష్ణు మూర్తి,పీసా కార్యదర్శులు,మార్క్ రాజు,ధర్మ రాంబాబు,జగన్,ముండి,సీలేరు,దుప్పుల వాద,దారకొండ మాజీ ఎంపీటీసీలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ముంపు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- తహసిల్దార్ సరస్వతి, ఎస్ఐ సంతోష్ కుమార్.**



**వి. ఆర్ పురం ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):-**

మండలంలోని చిన్న మంటపల్లి పంచాయతీ పరిధిలోని నీట మునిగిన కన్నాయిగూడెం,చింతరేగుపల్లి, గుండుగూడెం పత్తిపాక,తుష్టివారిగూడెం గ్రామాల్లో ఎమ్మార్వో సరస్వతి మరియు ఎస్సై సంతోష్ కుమార్ పర్యటించి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకోవటం జరిగింది. పర్యటనలో గ్రామ ప్రజలను కలిసి వారితో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతంలో నివాసం ఉంటున్న గ్రామస్తులు, ఎత్తయిన ప్రదేశాలకు, పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు. ప్రజలు వరదలకు అప్రమత్తంగా ఉండాలని, విషపురుగుల పట్ల జాగ్రత్త వహించాలని, అత్యవసర వేళలో కంట్రోల్ రూమ్ కు సమాచారం అందించాలని, లేనియెడల అందుబాటులో ఉన్న రెవెన్యూ సిబ్బందికి సమాచారం అందించాలని ముంపు ప్రజలను వారు కోరారు. ఈ పర్యటనలో స్థానిక సర్పంచ్ పిట్ట రామారావు, పీసా ఉపాధ్యక్షుడు కోటంజయరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం “హార్టికల్చర్” ప్లాంటేషన్ పరిశీలించిన డా: విద్యాసాగర్!

**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి ఆగస్టు 21 ప్రజా ప్రతిభ**



అల్లూరి సీతారామరాజు జిల్లా జాతీయ ఉపాధి హామీ పథకం జిల్లా సంచాలకులు డాక్టర్ విద్యాసాగర్ గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ గ్రామపంచాయతీ ఈదుల బంధ గ్రామంలో 2025- 26 ఆర్థిక సంవత్సరం లో ఏర్పాటుచేసిన ఆర్టికల్చర్ మొక్కలను పరిశీలించడం జరిగింది గిరిజనుల హార్టికల్చర్ అభివృద్ధి కోసం ఏర్పాటు చేస్తున్న ఆర్టికల్చర్ పథకాన్ని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం సహాయ పథక సంచాలకులు లాలం సీతయ్య హెచ్కేర్ మేనేజర్ ఈశ్వరరావు ఏపీఓ రాంప్రసాద్ ఈసీ రమణ మరియు టి ఏ లు ఎఫ్ఏ లు ఈదుల బంధ గ్రామస్తులు పాల్గొనడం జరిగింది

# వేగవంతంగా మార్గదర్శులు, "బంగారు" కుటుంబాలను గుర్తించాలి!

**- సేవతో తృప్తి. సాయంతో సంతృప్తి**

**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**





**అల్లూరి జిల్లా బ్యూరో/పాడేరు ఆగష్టు 21: ప్రజా ప్రతిభ**

వేగవంతంగా మార్గదర్శులు, బంగారు కుటుంబాలను గుర్తించాలి, సేవతో తృప్తి. సాయంతో సంతృప్తినిస్తుందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు.గురువారం రంపచోడవరం మండలం నుండి జిల్లా కలెక్టర్ అందరూ మండల స్పెషల్ ఆఫీసర్ లు, ఎంపిడిఓ లు, తహశీల్దార్లతో, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నేటికీ నమోదైన మార్గదర్శులు, బంగారు కుటుంబాల వివరాలపై ఆరాతీశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారీగా బంగారు కుటుంబాల వివరాలు సిద్ధం చేయాలన్నారు. మండలం స్థాయిలో మండలం ప్రత్యేక అధికారి పూర్తి భాధ్యతలు వహించాలన్నారు. మండలం ప్రత్యేక అధికారి మండలం అధికారులతో సమావేశాలు నిర్వహించాలాన్నారు. మండల, సచివాలయ స్థాయిలో పురోగతి లేన్నారు. మండల ప్రత్యేక అధికారి, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు సమన్వయంతో పనుల పురోగతి కావాలన్నారు. రానున్న మూడు రోజుల్లో మార్గదర్శులు, బంగారు కుటుంబాలు గుర్తించాలన్నారు. ప్రాజెక్ట్ అధికారులు రోజు వారీగా ఎన్రోల్ అయినా మార్గదర్శులు, బంగారు కుటుంబాల పై సమీక్షించాలన్నారు. సచివాలయం ద్వారా ఎన్రోల్ వేగవంత చేయడం జరుగుతుందన్నారు. మండల ప్రత్యేక అధికారి, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు వారి మండలంలో నిడ్ ఆసిన్మెంట్ విద్య, వైద్యం తదితరాలు గుర్తించాలన్నారు. గ్రామాల వారీగా పర్యటించి అక్కడ ఉన్న వారు ఎన్రోల్ అయ్యారో లేదో ఆరాతీసి ఎన్రోల్ చేయాలన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వివిధ శాఖల సేవలలో పనితీరును తెలుసుకుంటూ సేకరించిన ఐ వి ఆర్ ఎస్ కాల్స్ నుద్దేశించి పంచాయతీ శాఖ, రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయ్, ఆరోగ్య శాఖ ల జిల్లా అధికారులతో విశ్లేషించి తగు ఆదేశాలు జారీ చేస్తూ, పలు సూచనలు చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కి జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కె. సింహాచలం, అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్, (వర్చువల్), పాడేరు కలెక్టరెట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా రెవిన్యూ అధికారి పద్మాలత, జిల్లా పి 4 ప్రత్యేక అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం.వి.ఎస్. లోకేశ్వర రావు, డిజిపిఓ కె. పి. చంద్రశేఖర్ వివిధ శాఖల అధికారులు హాజరైయారు.

# గోదావరి వరద ఉధృతి పలు గ్రామాలు జలదిగ్బంధం

**జిల్లా కలెక్టర్ ఎ. యస్ దినేష్ కుమార్ పర్యటన**

**కూనవరం ప్రజా ప్రతిభ ఆగస్టు 22 :**

గత కొద్ది రోజులుగా ̑ఏరుస్తున్న వర్షాలతో, గోదావరి శబరి నిండుకుండలా మారాయి. ప్రమాద హెచ్చరిక స్థాయిలను దాటిపోయి, 51.90 భద్రాచలం వద్ద నిలకడగా నిలిచింది. అయితే ప్రస్తుతం ఎగువ ప్రాంతాల నుంచి వరద ఉధృతి లేనందువలన పల్లపు ప్రాంత ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యంగా కూనవరంలోని పలు గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. కూనవరం టేకుల బోరు, పెద్దార్కూరు, కొండరాజుపేట, పంద్రాజ్ పల్లి, పోచవరం కాలనీ, వెంకటాయపాలెం, దాదాపు అన్ని గ్రామాలు జలదిగ్బంధమయ్యాయి. కూనవరంలోని గిన్నెల బజారు చాపల బజారు, ఉదయ భాస్కర్ కాలనీ నీట మునిగాయి. వీళ్ళని కూనవరం పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో టేకులబోరు లోని ఒక ఏపీఆర్ హాస్టల్ లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. వారికి కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అక్కడ వరద బాధితుల కష్టనష్టాలను పరిశీలించారు. ప్రజలు మాకు ఆర్ అండ్ ఆర్ ఇచ్చి త్వరగా పంపించండని కలెక్టర్ని కోరారు. ఆయన దానికి సమాధానం ఇస్తూ వచ్చే సంవత్సరం కల్లా మీకు ఈ వరద కష్టాలు ఉండవని హామీ ఇచ్చారు. అలాగే పునరావాస కేంద్రాల్లో వరద బాధితులకు ఉల్లిపాయలు నూనె ప్యాకెట్, పాల ప్యాకెట్లు తిరిగి ప్యాకెట్ ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. అలాగే ఏ అవసరం ఉన్న ఇక్కడ ఉన్న మండల అధికారులకు, స్పెషల్ ఆఫీసర్ కు తెలియజేయాలని చెప్పారు. తదుపరి కూనవరం శబరి గోదావరి బ్రిడ్జి పైన సందర్శించారు. అక్కడ ఉన్న నాయకులతోటి మాట్లాడి ఇక్కడ సమస్యలను విన్నారు. ప్రతిదీ సమస్య పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో



చింతూరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి, కూనవరం ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై, కూనవరం సర్పంచ్ హేమంత్, జనసేన మండల ప్రెసిడెంట్ దాసరి నరేంద్ర కుమార్, వైస్ ప్రెసిడెంట్ బద్రి, తెలుగుదేశం నాయకులు గడిపాటి ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి

**ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలీ,**

**రింతాడ సచివాలయం ముందు ధర్నా**

అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి,అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం అంగన్వాడీ వర్కర్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)అఖిల భారత కమిటీ పిలుపు మేరకు రింతాడ సెక్టర్ పరిధిలోనిరశన చేయడం జరిగింది,ఈ సందర్భంగా జరిగిన సభలో అంగనవాడి వర్కర్స్ వెల్పర్స్ యూనియన్ మండల కార్యదర్శి అప్పల నరసమ్మ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచలేదు,మన రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదు,ఈ కాలంలో పనిభారం పెరిగింది,42 రోజులు చరిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జులైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారు,అయిన ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడం లేదు,అంగన్వాడీ సెంటర్ నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదు,పోషణ ట్రాకరు,బాలసంజీవని యాప్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు, ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా ఉంది,కానీ అధికారులు లబ్ధిదారులకు ఫోటో క్యాప్చర్,ఓటిపి, ఎఫ్ఆర్ఎస్ ద్వారానే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీ లు అనేక ఇబ్బందులు పడుతున్నారు,సరుకులు అన్ని ఒక్కసారిగా రావడంలేదు,నెట్ సిగ్నల్ లేకపోవడం సర్వర్లు పని చేయపోవడం వలన లబ్ధిదార్లందరూ ఇబ్బందులు పడుతున్నారు, అంగన్వాడీ యూనియన్ మండల నాయకులు ఎస్. భవాని సావిత్రి మాట్లాడుతూ మేము 42 రోజుల పాటు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలని



లేనిచో భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వం బాధ్యత వహించ వలసి ఉంటుందని తెలియజేస్తున్నాం, ఇందులో నాయకులు సాగిన భవాని తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జనసేన నేత గంగులయ్య జనసేన నాయకులు

**అల్లూరి జిల్లా బ్యూరో గూడెం కొత్త వీధి ఆగస్టు 21 ప్రజా ప్రతిభ**

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పి వి ఎన్ ఎస్ మాధవ్ ని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమి చైర్మన్,పాడేరు నియోజకవర్గం ఇంచార్జ్ డా గంగులయ్య మరియు తదితర జనసేన పార్టీ నాయకులు.

ఈ సందర్భంగా రాష్ట్ర భాజపా రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ ఎస్ మాధవ్ కి డా.గంగులయ్య జీవో నెంబర్ 3 అంశంపై స్థానికంగా గిరిజన ప్రాంతంలో నిరుద్యోగ యువత లో నిరాశ నిస్పృహ నెలకొన్నది ఈ అంశంపై తమరు తప్పకుండా ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళేందు తమవంతు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీమతి కిట్లంగి పద్మ, ఏ ఎం సి డైరెక్టర్. పాంగి. శివాజీ. పి ఏ సి ఎస్ చైర్మన్. తల్లే. త్రిమూర్తులు.పాడేరు పట్టణ అధ్యక్షులు మజ్జి నాగేష్,మండల అధ్యక్షులు నందోలీ మురలీ కృష్ణ అధికార ప్రతినిధి దివ్యలత బొంకుల,పార్లమెంట్ ఎగ్జ్యూటిక్ మెంబర్ గొర్లె వీర వెంకట్,అశోక్, భూపాల్,సత్యనారాయణ,కుంచె. దేవేంద్ర ప్రసాద్ ప్రసాద్ చిక్కుడు అశోక్, కొయ్యం.ఇమ్మన్యూయల్ జి. గణేష్ కళ్యాణ్ చక్రవర్తి.జయరాజ్.బర్జ నాగేశ్వర్రావు,తదితర నాయకులు పాల్గొన్నారు



## ల్బీపీ అగ్రహారంలో ప్రకృతి వ్యవసాయ శిక్షణ శిబిరం.

**బుచ్చయ్యపేట. ఆగస్టు 21. ప్రజా ప్రతిభ.**

బుచ్చయ్యపేట మండలంలోని ఎల్బీపీ అగ్రహారం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ప్రత్యేక శిక్షణా శిబిరం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగ అధికారి చె.లచ్చన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

శిక్షణ ముఖ్యాంశాలు..రైతులకు ప్రకృతి వ్యవసాయంలో వాడే వివిధ రకాల కషాయాలు, జీవామృతాల తయారీ విధానం, వాటి ప్రయోజనాలపై విపులంగా వివరించారు. అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల రైతులకు బీఆర్సి కేంద్రాల ఏర్పాటుకు సంబంధించిన మార్గదర్శకాలు అందించారు.క్షేత్రస్థాయి శిక్షణ...శిక్షణ అనంతరం అధికారులు రైతులను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి, జీవామృతాల తయారీ విధానం, పంటలకు వాటి ఉపయోగం గురించి ప్రత్యక్షంగా చూపించారు.

పాల్గొన్నవారు....ఈ కార్యక్రమంలో రాష్ట్ర వనరుల నిపుణురాలు జానకి, ఎన్ఎఫ్ఏ నాగమణి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. రైతులు ఆసక్తిగా శిక్షణలో పాల్గొని, భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయ పద్ధతులవైపు ముందడుగు వేయాలని సంకల్పించారు.



## శరభ గూడ గ్రామంలో

## గంజాయి, సారా అనర్థాలపై అవగాహన

**- అరకులోయ ఎస్సై గోపాలరావు**



**అరకులోయ, ఆగస్టు 21, ( ప్రజా ప్రతిభ ):**

అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు లోయ నియోజకవర్గం అరకు వేలి మండలం పెద్దలబుడు గ్రామపంచాయతీ శరభ గూడ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గురువారం గంజాయి, సారా మత్తు పదార్థాల అనర్థాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అరకులోయ పోలీస్ ఎస్సై గోపాలరావు మాట్లాడుతూ గంజాయి వినియోగించడం వలన అనేక నష్టాలు ఉన్నాయని గంజాయి వాడకంతో భవిష్యత్ ప్రశ్నార్థకరంగా మారుతుందని ఆయన తెలియజేశారు. గంజాయి వినియోగం వలన కష్టాలను గురించి కావడం కాకుండా అనేక నష్టాలు కూడా అనుభవించవలసి వస్తుందని ఆయన అన్నారు. గంజాయి ఉపయోగించడం వలన అనేక అనర్థాలు కారణమే కాకుండా ఆకలి వేయకపోవడం, నరాల బలహీనత రావడం, నిద్ర పట్టకపోవడం, ప్రతి విషయాన్నికి ఆందోళనకు గురి కావడం ఇటువంటి లక్షణాలు గురికావాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ప్రధానంగా మనం ఎంత పౌష్టిక ఆహారం తీసుకున్న గంజాయి వినియోగం వలన రోగ నిరోధక శక్తి తగ్గిపోవడమే కాకుండా జ్ఞాపక శక్తి కూడా రోజురోజుకు తగ్గుముఖం పడుతూ వస్తుందని ఆయన అన్నారు. ఇక పెళ్లయిన వారిలో సంతాన లోపం కూడా కలుగుతుందని ఒకవేళ పిల్లలు పుట్టిన వారిలో ఎటువంటి ఎదుగుదల ఉండదని అనేక రోగ రుగ్మతలతో పిల్లలను నిత్యం ఆసుపత్రుల వెంట తిప్పవలసి వస్తుందని అధిక డబ్బులు ఖర్చు చేయవలసిన పరిస్థితులు తలెత్తుతాయని ఆయన అన్నారు. ఇటువంటి అనేక అనర్థాలను దృష్టిలో పెట్టుకొని గంజాయి వినియోగానికి దూరంగా ఉండాలని అలాగే గంజాయి సేవించే వారిని చైతన్య పరచడానికి గ్రామంలో ఉన్న ప్రజలు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. గంజాయి,మత్తు పదార్థాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటూ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంగు నాయుడు, కొర్ర సద్దు, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో

## 'ఫుడ్ సేఫ్టీ" అధికారులు విస్తృత తనిఖీలు



**అల్లూరి జిల్లా బ్యూరో /గూడెం కొత్త వీధి ఆగస్టు 21 ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు లో గురువారం పలు రెస్టారెంట్స్. బేకరీల్లో ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఆహార నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటళ్ళు, ఐస్ క్రీమ్ సెంటర్స్, బేకరీ లపై విస్తృత తనిఖీలు నిర్వహించారు పాడేరు ఆహార భద్రత అధికారి వేణుగోపాల్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో భాగంగా పీఎంఆర్సి జంక్షన్ లో వి రెస్టారెంట్. కంప్లెక్స్ వద్ద ఉన్న సాయిరాం పార్లర్. బేకరీ లలో తనిఖీలు చేసిన అధికారులు కిచెన్ లో బొద్దింకలు. ఈగలు ఉన్నట్లు. కొన్నిచోట్ల అపరిశుభ్రంగా వంట సామాగ్రి ఉన్నట్లు అధికారులు గుర్తించి కొందరికి నోటీసులు జరిసేశామని. వి రెస్టారెంట్ లో భీరియాని. సాయిరాం పార్లర్లో కర్రీ శాంపిల్ తీసి ల్యాబ్ కు పంపించామని, నాణ్యత ప్రమాణాలు పాటించని అయ్యంగారి బేకరీ నోటీసులు ఇచ్చామని ఫుడ్ సేఫ్టీ అధికారి వేణుగోపాలరావు తెలిపారు

## జీకే వీధి పీహెచ్సీలో టిబి ముక్త్ భారత్ అభియాన్



**గూడెం కొత్తవీధి, ఆగస్టు 21: ప్రజా ప్రతిభ**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం జీకే వీధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "టిబి ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలకు టీబీ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సామాన్య ప్రజలతో పాటు గరిష్ఠంగా ప్రభావితులయ్యే (వల్నరబుల్) జనాభాకి టిబి స్క్రీనింగ్ నిర్వహించారు. వల్నరబుల్ జనాభాలో ఈ క్రింది వర్గాల వారు పాల్గొన్నారు 60 ఏళ్లు పైబడిన వారు,డయాబెటిక్ పేషెంట్లు,ధూమపానం చేసే వారు,మద్యం సేవించే వారు,అధిక బరువు లేదా తక్కువ బరువు ఉన్న వారు.గత 5 సంవత్సరాలలో టిబి బారినపడినవారు మరియు వారి పరిచయులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో లక్షణాలు ఉన్న వారికి స్పుటమ్ టెస్ట్ నిర్వహించగా, లక్షణాలు లేనివారికి ఎక్స్రే ద్వారా పరీక్షలు చేపట్టారు. లక్ష్యంగా పెట్టుకున్నవారి అందరికీ టిబి స్క్రీనింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ రుషశ్రీ,ఎంహెచ్ఈఓ వెంకటేష్,హెచ్వీ ఎర్రయమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ కిషోర్, ఎస్టిఎస్ అశోక్, ఎస్టిఎల్ఎస్ అవరావు పాల్గొన్నారు.ప్రజలలో టిబిపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ముందస్తుగా గుర్తించి చికిత్స చేయడమే ఈ కార్యక్రమ లక్ష్యం అన్నారు

# రోడ్డుపై మొక్కలు నాటి వినూత్నంగా నిరసన తెలియజేసిన గిరిజనులు

రావికమతం ఆగస్టు 21. ప్రజాప్రతిభ.

అనకాపల్లి జిల్లా రావికమతం మండలం చిన్నపాచిలి నుండి ఎర్రబంధ. కే.గదపాలెం. కే. కొట్నాబెల్లి. పి.కోట్నాబెల్లి. రామన్న దొరపాలెం. డోలవానిపాలెం. టి అర్జ పురం గ్రామాలకు 8000 మంది జనాభా కు ఉపయోగపడ(ఎస్ టి) రోడ్డు నిమిత్త 30/10/2023 సంవత్సరంలో హై ఇంఫాక్ట్ రోడ్డు నిధులు నిమిత్తం పి ఆర్ ప్రాజెక్ట్స్ వారికి14 కిలోమీటర్ల 6 కోట్ల98 లక్షల రూపాయలతో బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేశారు. 2024 జనవరి నెలలో పనులు మొదలుపెట్టారు. ఆరు కిలోమీటర్ వరకు జి ఎస్ బి గ్రావెల్. పిక్క వేసి రోలింగ్ చేశారు . మరో రెండు కిలోమీటర్లు పి కోట్నాబెల్లి నుండి రామన్న దొరపాలెం వరకు రోడ్డుని తవ్వేసి వదిలేశారు. ఎందుకు పనులు నిలుపుదల చేశారని ఇంజనీరింగ్ అధికారులు అడిగితే. చేసిన రోడ్డు పనులు బిల్లు అవ్వలేదని. అందువలన నిలుపుదల చేసామని చెప్పారు. బాగున్న రోడ్డును తొవ్వేసి మెట్టలో పైకొచ్చినట్లుగా చేసినటువంటి వాటిని వెంటనే కప్పియాలని అధికారులు చెప్పిన పట్టించుకోలేదు. దీంతో పాత కోట్ని బిల్లి గ్రామానికి కనీసం అంబులెన్స్ కూడా రాలేని పరిస్థితి. వస్తే గొయ్యిల్లో దేవుడు పడతాయి. ఆర్ గ్రానైట్ క్వారీలు ఉన్నాయి. గతంలో 2008 సంవత్సరంలో చిన్నపాసిల నుండి టీ అధ్యాపురం వరకు 2 కోట్ల 90 లక్షలు నిధులతో %దీ% రోడ్డు నిర్మాణం చేశారు. తారు రోడ్లన్నీ మట్టి రోడ్లుగా మార్చేసి. బ్రదర్ ఓట్లుగా తయారు చేశారు గ్రానైట్ క్వారీలు తిరగడం వల్ల. నేడు భారీ క్వారీ లారీలు వల్ల అతికే బరువు తీసుకెళ్లడంతో రోడ్లన్నీ బురదగా మారిపోయాయి. దీంతో మా ఆదివాసి గిరిజనులు గ్రామ సచివాలయం రావాలంటే 15 కిలోమీటర్ల నర్సి రావాల్సిన పరిస్థితి. ఇటువంటి పరిస్థితుల్లో కాంట్రాక్టర్ గారు తువ్వేసి వదిలేసిన రోడ్డు పనులు వెంటనే మొదలు పెట్టాలని లేకపోతే భారీ ఎత్తున



ఆందోళన నిర్వహిస్తామని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు. గిరిజన సంఘం నాయకులు పాడి బెనియ్య. ఎస్ వలసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సుతో ఆదాయం

## కోల్పోయిన ఆటో డ్రైవర్లకను ఆదుకోవాలి

### - ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిరసన




బుచ్చయ్యపేట. ఆగస్టు 21. ప్రజా ప్రతిభ.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆదాయం కోల్పోయిన ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఆదాయం చూపించాలని, లేదంటే ఆర్టీసీలో ఆటో డ్రైవర్లకు ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐటీయూసీ ) జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి జగదీష్ డిమాండ్ చేశారు. గురువారం సీతయ్యపేట సెంటర్ వద్ద శ్రీ దుర్గా భవాని ఆటో డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన మిత్ర 15వేలు విడుదల చేయాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీవో నెంబర్ 21, 31 రద్దు చేసి డ్రైవర్లకు జీవన హక్కులు కల్పించాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు .ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని, జాతీయ బ్యాంకుల ద్వారా పావలా వడ్డీకి రుణాలు మంజూరు చేయాలనీ కోరారు.శ్రీ దుర్గా భవాని ఆటో సంఘం అధ్యక్ష కార్యదర్శి లు అక్కిరెడ్డి నరసింగ రావు, పిల్లా రాజు మాట్లాడుతూ రాజాం నుండి, తురకలపూడి గ్రామం వరకు శిదిలా వ్యస్థకు చేరిన రోడ్లు ను మరమ్మతులు చేసి ప్రజలు ప్రాణాలు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణ రావు, పిల్లలరమణ, బి. అప్పారావు, పి రాము, బి నానాజీ, కె. రవి, జి. కృష్ణ, ఎన్. అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అభిమానుల మధ్య ఎన్నారై శెట్టి సతీష్ జన్మదిన వేడుకలు





నాతవరం, ఆగష్టు,21,(ప్రజా ప్రతిభ)

గురువారం ఎన్నారై బెహరైన్ టిడిపి ప్రధాన కార్యదర్శి శెట్టి సతీష్ 46వ జన్మదినం వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అభిమానుల మధ్య ఘనంగా జరిగింది జన్మదినము పురస్కరించుకొని శెట్టి సతీష్ తల్లి గారైన శెట్టి రత్నం చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈయన నాతవరంలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఆపదలో ఆదుకునే వ్యక్తిగా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, తాండవ డిసి చైర్మన్ పారుపల్లి దాసు, జీవిరెడ్డి రాజబాబు, మండల యూత్ అధ్యక్షులు శెట్టిలోవ, పైల సూరిబాబు, జిల్లా పరిషత్ హై స్కూల్ కమిటీ చైర్మన్ సిటికెల శ్రీనివాస్, చింతకాయల శ్రీనివాస్, శెట్టి నానాజీ, శెట్టి గోపి, సుర్ల నాగు కమిలి లాజర్, టిడిపి కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి..

### - బుచ్చయ్యపేట ఎస్ఐ శ్రీనివాస్ సూచనలు..



బుచ్చయ్యపేట, ఆగస్టు 21 ప్రజా ప్రతిభ.

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండల పరిధిలో వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎలాంటి రుసుము అవసరం లేదని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు మండల ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.మండపం ఏర్పాట్లకు సంబంధించిన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో %ష్ట్రజూం://స్త్రుఅవంష్ట్రబ్యిఖజ.అవ్% లో సమర్పించవచ్చని, దరఖాస్తులో చిరునామా, మండపం ప్రదేశం, కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లు, నిమజ్జనం తేదీ, వాహన వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు సమర్పించిన తరువాత సంబంధిత పోలీసు అధికారి పరిశీలించి సూచనలు చేస్తారని, ఆ సూచనలు పాటిస్తే %ు=% కోడ్‌తో కూడిన ఎన్ ఓ సి ఆన్లైన్‌లోనే డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.మండపాలు ఏర్పాటు చేసుకునే వారు ఎలక్ట్రికల్, ఫైర్, పోలీసు అనుమతులు తప్పనిసరిగా పొందాలని, రోడ్లపై లేదా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించేలా మండపాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, రాత్రివేళ కమిటీ సభ్యులు అక్కడే ఉండాలని, నిమజ్జనం సమయంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.నిమజ్జన రూట్ ముందుగానే తెలియజేయాలని, డీజేలు వాడి శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. అలాగే ఏవైనా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తే ముందస్తుగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. మండల ప్రజలందరూ సురక్షితంగా, సంతోషంగా వినాయక ఉత్సవాలు జరుపుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# ఉప్పుటేరులో చేపల మృత్యువాతపై అధికారులతో ఆరా..

### - పరిశ్రమలు వ్యర్థాల వలన మత్స్య సంపదను కోల్పోతున్నామంటూ మత్స్యకారులు ఆందోళన





అనకాపల్లి జిల్లా బ్యూరో, ప్రజా ప్రతిభ ఆగస్టు 20:

పూడిమడక ఉప్పుటేరులో గత మూడు రోజులుగా చేపలు మృత్యువాత పడుతుండడంతో మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమల నుండి విడుదలైన కాలుష్య వ్యర్థ పదార్థాల కారణంగానే తమకు జీవనాధారమైన చేపలు చనిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్న పట్టించుకోవడం లేదంటూ మత్స్యకారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు ఈ నేపథ్యంలో గురువారం ఎమ్మెల్యే ఉప్పుటేరును ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ బోర్డు, ఏపీ ఐఐసి అధికారులు, ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్తో కలిసి నియోజకవర్గ ఎమ్మెల్యే విజయ్ కుమార్‌పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ చేపలు చనిపోవడానికి గల కారణాలు అడిగి తెలుసుకుని, పరిశ్రమల వ్యర్థాలపై కూడా ఆరా తీశారు.అలాగే ఉప్పుటేరులో ఉన్న నీటిని పరీక్షలు పంపించి,నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలని అధికారులకు స్పష్టం చేశారు.అనంతరం మత్స్యకారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉప్పు టేరులో ఉన్న నీటిని పూర్తిగా తొలగించాలని ఎపిఐఐసి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు....

## 60 కేజీల గంజాయి పట్టివేత..ఎనిమిది మంది అరెస్ట్



అనకాపల్లి జిల్లా బ్యూరో ప్రజా ప్రతిభ ఆగస 20:

రెట్టవానిపాలెంలో 60 కేజీల అక్రమ గంజాయిని పట్టుకున్నామని నర్సీపట్నం డీఎస్పీ పీ.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. జిల్లా ఎస్పీ సమాచారం మేరకు నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్. రేవతమ్మ, నర్సీపట్నం రూరల్ ఎస్సై పీ.రాజారావు, గొలుగొండ ఎస్సై పీ. రామారావు, సిబ్బంది గురువారం సర్సీపట్నం మండలం రెట్టవానిపాలెం శివారులో మాటు వేసి ఒక కారు నుండి మరొక కారులోనికి గంజాయిని లోడ్ చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. దీంతో కర్ణాటక రాష్ట్రంకు చెందిన మహ్మద్ జాముద్దీన్(26), చింతపల్లి మండలంకు చెందిన వంతల బుజ్జిబాబు (30), కర్ణాటక రాష్ట్రంకు చెందిన సంతోష్ (35), చింతపల్లి మండలంకు చెందిన వంతల కార్తీకేయ(22), చింతపల్లి మండలంకు చెందిన మైనర్ బాలుడు(16), ఒడిశా రాష్ట్రంకు చెందిన హరిఖర(20), కర్ణాటక రాష్ట్రంకు చెందిన సిద్దేష్(25), నయీం (45) అనే ఎనిమిది మంది నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 60 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకోవడం పాటు రెండు కార్లు, ఒక ద్విచక్ర వాహనం, ఎనిమిది సెల్ ఫోన్లు సీజ్ చేసినట్లు చెప్పారు.

## భక్తిశ్రద్ధలతో ఘనంగా

## శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి పండుగ



నాతవరం, ఆగష్టు,21,(ప్రజా ప్రతిభ)

నాతవరం ప్రజలు ఆరాధ దైవంగా కొలిచే శ్రీ శ్రీ శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఈ పండగను మక్కార్తి లో ఘనంగా పండుగను జరుపుకుంటారు. ఈ పండగను పురస్కరించుకొని అమ్మవారి ఆలయానికి విద్యుత్ కాంతులతో పూలమాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేసుకుని మొక్కులు చెల్లించుకుని అమ్మవారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు సాయంకాలం గ్రామం పురవీధులకుండా భారీ మందు గుండు సామాగ్రితో తప్పిడ గుళ్ళుతో అమ్మవారు ఆలయానికి భక్తులు ఊరేగింపుగా వచ్చారు భక్తులకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉత్సవ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు మరియు సాంస్కృతి కార్యక్రమాలు ప్రజల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశామని ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు

## రేపు హోం మంత్రి నివాసం

## వద్ద సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు



నక్కపల్లి, ఆగస్టు 21, ప్రజా ప్రతిభ):

మండలంలోని సారిపల్లిపాలెంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నివాసం వద్ద శ్రావణ మాసం చివరి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు వైభవంగా నిర్వహించనున్నారు.మంత్రి అనిత సారథ్యంలో నిర్వహించనున్న ఈ పూజా కార్యక్రమానికి సుమారు నాలుగు వేల మంది మహిళలు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా వరలక్ష్మీ దేవిని శోభాయమానంగా అలంకరించి, సంప్రదాయ పద్ధతుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ వేడుక కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. మహిళలు రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు.

### కోమల్లపూడి శిరిడి సాయిబాబాని

### దర్శించిన గంటా శ్రీనివాసరావు, పల్లా శ్రీనివాసరావు, వంశీకృష్ణ శ్రీనివాస్



బుచ్చయ్యపేట. ఆగస్టు 21. ప్రజా ప్రతిభ.

అనకాపల్లి జిల్లా బుచ్చయ్యపేట మండలం కోమల్లపూడి పంచాయతీ పరిధిలో ఉన్న ప్రసిద్ధిగాంచిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాన్ని గురువారం భీమిలి శాసనసభ సభ్యులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు, గాజువాక శాసనసభ సభ్యులు పల్లా శ్రీనివాసరావు, విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ (జనసేన పార్టీ) దర్శించుకున్నారు.ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, కోమల్లపూడి గ్రామాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దిన ఘనత గేదెల సత్యనారాయణదేనని పేర్కొన్నారు. శివాలయాన్ని పూర్తిస్థాయిలో నిర్మిస్తే గ్రామానికి ఇంకా మంచి పేరు వస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, గోకవాడ కోటేశ్వరరావు, డొంకిన అప్పలనాయుడు, విశాఖ డైరీ సూపర్వైజర్ ప్రసాద్, యన్నంశెట్టి అచ్చింనాయుడు, ఎల్. సింగవరం ప్రెసిడెంట్ వేపాడ మధు, గుడి ప్రధాన అర్చకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్ల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలి: సుబ్బలక్ష్మి

**నక్కపల్లి, ఆగస్టు 21, ప్రజా ప్రతిభ :**

అంగన్వాడీలకు వర్కర్లకు కనీస వేతనాలు పెంచాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేసి సంక్షేమ పథకాల అమలు చేయాలని నక్కపల్లి తహసిల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లు ధర్నా నిర్వహించారు. మా డిమాండ్స్ ను అమలు చేయాలని తహసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. అలాగే పెన్షన్ డ్యూటీ నుండి మినహాయించాలని మండల ఎంపీడీవో కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఉమెన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి. సుబ్బలక్ష్మిమాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం 2014 నుండి రాష్ట్ర ప్రభుత్వం 2019 నుండి వేతనాలు పెంచలేదని ఈ కాలంలో పని భారం పెరిగిందని 45 రోజులుగా సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాల పెంచుస్తామని అన్నారు కానీ ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోకపోవడం చాలా దారుణం అని అన్నారు. అలాగే అంగన్వాడి సెంటర్ నిర్వహణ కు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదని పోషణ బాల సంజీవని యాప్స్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదు అని తెలిపారు. మారుమూల ప్రాంతాల నెట్ వర్క్ తీవ్రంగా ఉందని లబ్ధిదారులకు, ఫోటో క్యాప్చర్ ఓటిపి ఎఫ్ఆర్ఎస్ ద్వారా సరుకులు ఇవ్వాలని అధికారులు పెట్టిన నిబంధన అమలు చేయడానికి అంగన్వాడీలు వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే సరుకులు అన్ని ఒకసారిగా రావటం లేదని, నెట్ సిగ్నల్ లేకపోవడం వల్ల సర్వార్లు పనిచేయలేకపోవడం వల్ల లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అంగన్వాడీ వర్కర్లకు వేతనాలు పెంచాలి మినీలను మెయిన్ వర్కర్లుగా మార్చుతూ, జీవో ఇవ్వాలని యాప్ల కలిసి ఒక యాప్ గా మార్పు చేయాలని ఎఫ్ఆర్ఎస్ ఇన్ అవుట్ రద్దు చేయాలని నిర్వహణ సెంటర్ నిర్వహణకు ట్యాబ్లు 5జి నెట్ ఇవ్వాలని ప్రధానమంత్రి మాతృ వందనం పథకం నీ కొత్తగా



అంగన్వాడీలకు అప్పగించరాదు అని గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని హెల్పర్ల ప్రమోషన్ లకు గ్డైడెన్స్ రూపొందించాలి వెంటనే అంగన్వాడీ యూనియన్ చర్చిలకు పిలిచి సంస్థలు పరిష్కరించాలని కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ రాజ్యం, కవిత, పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ కారిడార్ నిర్వాసితులకు ఇరవై ఐదు లక్షలు ప్యాకేజీ ఇవ్వాలి: ఎం అప్పలరాజు

**నక్కపల్లి, ఆగస్టు 21, (ప్రజా ప్రతిభ) :**

వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ భూ నిర్వాసితులకు 25 లక్షల ప్యాకేజీ ఇవ్వాలని, సిపిఎం జిల్లా ప్రధాన కార్యవర్గ సభ్యుడు ఎం అప్పలరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో అనేక ప్రోజెక్ట్ ల నిర్మాణం సందర్భంగా నిర్వాసితులు అయిన వారికి ప్రకాశం జిల్లా వెలుగొండ ప్రోజెక్ట్ కు సంబంధించిన జీవో ఎంఎస్ నెంబర్ 324 ప్రకారం 2020వ సంవత్సరం జూన్, 24వ తేదీన పదకొండు గ్రామాలలో 4,615 నిర్వాసిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 12 లక్షల 50 వేలు రూపాయలు ప్యాకేజీ చెల్లించారని, అన్నారు. అదేవిధంగా కడప జిల్లా గండికోట ప్రాజెక్టు నిర్మాణం లోను, పోలవరం ఎడమ కాలువ నిర్మాణం లోను 2021లోనే 10 లక్షలు ప్యాకేజీ ఇవ్వడం జరిగిందని వాటిని ఎందుకు జిల్లా అధికారులు పరిగణనలోకి తీసుకోరని పేర్కొన్నారు. అలాగే పెరిగిన నిర్మాణ సామాగ్రి ధరలను పరిగణనలోకి తీసుకుని ఇక్కడ ఇరువై ఐదు లక్షలు ప్యాకేజీ చెల్లించాలని డిమాండ్ ఆయన చేశారు. భూములు సేకరించిన సందర్భంగా ఆనాటి అధికారులు గ్రామ సభలలో వివాహం అయిన ఆడ పిల్లలకు కూడా ప్యాకేజీ ఇస్తామని ఆశ కల్పించి ఇప్పుడు ప్యాకేజీ ఇవ్వడం కుదరదని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు, అంతే కాకుండా పద్దెనిమిది సంవత్సరాలు నిండిన యువకులకు మొదటి లిస్ట్ లో ప్యాకేజీ ఇస్తామని ప్రకటించి రెండో లిస్ట్ లో పేర్లు తొలగించి అర్హత కలిగిన యువకులకు ప్యాకేజీ లిస్ట్ లో పేర్లు లేకుండా చేసి కార్యాలయాలు చుట్టూ తిప్పడం ఎంత వరకు భావ్యం అని అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి ట్రైనింగ్ ఇచ్చి ఆర్ కార్డు లు ఇస్తామని అన్నారు కానీ పరిశ్రమలు కు సంబంధించిన పనులు స్పీడ్ గా జరుగుతున్నాయి కానీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మాణం జరగలేదు తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ 8,98,000 రూపాయలకు నిర్వాసితులు అంగీకరించకపోయినా ప్రభుత్వ అధికారులు నిర్వాసితుల దగ్గర ప్యాకేజీ నగదు జమ చేస్తామని




బ్యాంకు ఎకౌంటు లు వస్సూళ్ళు చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అధికారులు నిర్వాసి తులల లో గందరగోళం సృష్టిస్తున్నారని ఇది పూర్తిగా 2013 భూ సేకరణ చట్టాన్ని ఉల్లంఘించిడమే అవుతుంది అని అధికారులు తమ వైఖరి మార్చుకోవాలని ఇరువై ఐదు లక్షలు ప్యాకేజీ చెల్లించాలని, సాగు భూములకు,డి ఫారం, సాగు భూములలో గల తోటలకు నష్టపరహారం చెల్లించాలి అని డిమాండ్ చేశారు. వెంటనే జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ ఏర్పాటు చేసి ప్యాకేజీ పై నిర్వాసితులు, నిర్వాసితుల నాయకులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో, మండల కార్యదర్శి ఎం.రాజేష్, నాయకులు కె.ప్రసాద్ పాల్గొన్నారు.

# గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో కలెక్టర్ పర్యటన

**- బాధిత గ్రామాల్లో పరిస్థితి స్వయంగా పరిశీలన**

**- పునరావాస కేంద్రాలకు తరలింపు, నిత్యావసరాల పంపిణీ**

**- సంబంధాలు తెగిన గ్రామాలకు ప్రత్యేక చర్యలు**

**పోలవరం ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ):**

గోదావరి వరద ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి గురువారం పర్యటించారు. వేలేరుపాడు మండలం చిగురుమామిడి గ్రామాన్ని సందర్శించి బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గోదావరి నీటిమట్టం భద్రాచలం వద్ద 51.90 అడుగులకు చేరిందని, ఈ నీరు ఏలూరు జిల్లాలోకి 24 గంటల్లోకి వస్తుందని కలెక్టర్ వివరించారు. చేపలు పట్టే వారు, రైతులు, పశువుల కాపరులు లోతట్టు ప్రాంతాలకు వెళ్లవద్దని సూచించారు.కలెక్టర్ మాట్లాడుతూ వరద తీవ్రత దృష్ట్యా కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశామని చెప్పారు. వేలేరుపాడు మండలంలో 23 నివాసిత ప్రాంతాలు, కుకునూరులో మూడు గ్రామాల్లోని ఆరు నివాసిత ప్రాంతాలు బయట ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయని తెలిపారు. అయినప్పటికీ అక్కడి ప్రజలకు నిత్యావసరాలు, తాగునీరు, కూరగాయలు వంటి సరఫరా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. విద్యుత్ సరఫరాను ముందు జాగ్రత్తగా నిలిపివేశామని వివరించారు.దాచారం ఆర్అండ్ఆర్ కాలనీలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇప్పటివరకు 150 కుటుంబాలను తరలించి వారికి అన్నివిధాల సౌకర్యాలు కల్పించామన్నారు. కుకునూరులో కొమ్ముగూడెం, లచ్చుగూడెం గ్రామాల ప్రజలను సహాయక శిబిరాలకు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నట్లు తెలిపారు. వరద ప్రభావంతో జిల్లాలో మొత్తం 3,690



కుటుంబాలు ప్రభావితమయ్యాయని, అందులో 1,222 కుటుంబాలు కుకునూరులో, 2,468 కుటుంబాలు వేలేరుపాడులో ఉన్నట్లు వివరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో వ్యాధులు రాకుండా వైద్య సదుపాయాలు కల్పించామని, ఆశా వర్కర్లను వినియోగిస్తున్నామని, ప్రాథమిక చికిత్స మందులు అందుబాటులో ఉంచామన్నారు. పీహెచ్సీల వైద్యాధికారులను కూడా అందుబాటులో ఉంచామని వివరించారు. ఈ పర్యటనలో జంగారెడ్డిగూడెం ఆర్డీవో వై.వి.రమణ, డీఎస్పీ వెంకటేశ్వరరావు, ఫిషరీస్ డిడి నరసయ్య, ఎంపీడీవో శ్రీహరి తదితరులు ఉన్నారు.

# జీలుగుమిల్లి అంగన్వాడీల మానవహారం

**- నల్ల రిబ్బన్లు, నల్ల చీరలతో నిరసన**

**- జీతాల పెంపు, యాప్‌ల రద్దు డిమాండ్**

**- ఎమ్మార్వో కార్యాలయానికి వినతిపత్రం**

**జీలుగుమిల్లి, ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ) :**

అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవారం జీలుగుమిల్లి మండలంలో అంగన్వాడీలు నల్ల రిబ్బన్లు, నల్ల చీరలు ధరించి బ్లాక్‌డేగా ఆచరించారు. ఎమ్మార్వో కార్యాలయం ఎదుట మానవహారం నిర్వహించి తమ సమస్యలను గళమెత్తారు.అంగన్వాడీలు మాట్లాడుతూ ఎస్ఆర్ఎఫ్ యాప్‌ను రద్దు చేయాలని, జీతాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని, సంక్షేమ పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రాట్యుటీ జీ.ఓ.లో మార్పు చేయాలని, పనుల నిర్వహణకు అవసరమైన 5జీ ఫోన్లు ఇవ్వాలని కోరారు.2014 నుంచి కేంద్ర ప్రభుత్వం, 2019 నుంచి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల జీతాలను పెంచలేదని, పనిభారం పెరుగుతున్నా వేతనాల్లో మార్పు లేకపోవడం బాధాకరమని వాపోయారు. 42 రోజుల సమ్మె సందర్భంగా జీతాలు పెంచుతామని అప్పటి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటివరకు నెరవేరలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా మాతృ వందనం యాప్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, దానిని అమలు చేసేందుకు అవసరమైన వసతులు కల్పించలేదని విమర్శించారు.తమ డిమాండ్లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటియు మండల కన్వీనర్ చిట్టి బొమ్మ



కొండలరావు, కో కన్వీనర్ ఊర్ల నాగమణి, నాయకులు స్వర్ణ, వెంకాయమ్మ, జ్యోతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ సమావేశానికి ముందు ఎమ్మెల్యేల వివాదాస్పద సంఘటనలపై నారా లోకేష్ మంత్రులను ఉద్దేశించి ప్రసంగించారు

**గుంటూరు ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాప్రతిభ:**

- దగ్గుబాటి ప్రసాద్, కూన రవి, బుద్దా రాజశేఖర్ రెడ్డి, నజీర్ అహ్మద్ సమస్యలను ప్రస్తావించారు- శ్రీకాంత్‌కు పెరోల్ సిఫార్సు చేసిన కోటం రెడ్డి, సునీల్ సమస్యలను ప్రస్తావించారు - అనంతపురం, శ్రీశైలం ఎమ్మెల్యేలు సహా ఏడుగురు వ్యక్తుల ప్రవర్తన సరికాదని లోకేష్ అన్నారు- ఏడుగురు ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం కూడా కోపంగా ఉన్నారని లోకేష్ అన్నారు- ఎమ్మెల్యేలు పెరోల్ విషయాలను సిఫార్సు చేస్తే అనితకు జాగ్రత్తగా ఉండాలని సూచించారు- వికలాంగుల పెన్షన్ల




తొలగింపుపై ఫిర్యాదులను లోకేష్ దృష్టికి తీసుకువచ్చిన మంత్రులు- అర్హులైన వ్యక్తులు బాధపడకుండా పింఛన్లు అందించడానికి చర్యలు తీసుకోవాలని లోకేష్ అన్నారు

## గెడ్డ బుజ్జి ని పరామర్శించిన మాజీ మహిళా అధ్యక్షురాలు



**నక్కపల్లి, ఆగస్టు 21, (ప్రజా ప్రతిభ) :**

ఇటీవలే అన్నారోగ్యానికి గురై హాస్పటల్లో చికిత్స అనంతరం సంపూర్ణ ఆరోగ్యంగా తిరిగి వచ్చిన పాయకరావుపేట నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డ బుజ్జి ని గుంటపల్లి ఆయన నివాసంలో నక్కపల్లి మండల మాజీ మహిళా అధ్యక్షురాలు ఆకేటి శాంతి పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో, కె.వి సత్యనారాయణ, అల్లాడ తాతారావు, అల్లాడ సన్యాసిరావు, కోసూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులకు

# పూర్తి సహాయం అందించాలి

**జేసీ ధాత్రిరెడ్డి**



**పోలవరం ప్రతినిధి, ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ) :**

వరద ముంపు ప్రాంతాల్లో ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సహాయక చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి అధికారులను ఆదేశించారు.కుక్కునూరు మండలంలోని లచ్చిగూడెం, కాకిస్నూర్ గ్రామాలను జేసీ గురువారం సందర్శించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ, వరద ప్రమాదం పూర్తిగా తొలగే వరకు ముంపు గ్రామాల ప్రజలను సహాయక కేంద్రాలలోనే ఉంచాలని సూచించారు. వారికి భోజన, వసతి సదుపాయాలు అందించడమే కాకుండా, ప్రతి సహాయక కేంద్రంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.అదే విధంగా బాధితులకు నాణ్యమైన భోజనం అందించేందుకు బియ్యం, వంట సామాగ్రి, కూరగాయలు సమృద్ధిగా అందించామని తెలిపారు. త్రాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, సహాయక కేంద్రాల ఆవరణలో బ్లీచింగ్ చల్లి పారిశుద్ధ్యాన్ని కాపాడాలని ఆదేశించారు. దోమల నివారణకు ఫాగ్గింగ్ చేయించాలన్నారు.తరువాత జేసీ సహాయక కేంద్రాలలో భోజన తయారీ విధానం, వైద్య కేంద్రం నిర్వహణ, అందుబాటులో ఉన్న మందులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, రెవిన్యూ, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పరిశీలన పేరిట పెన్షన్లు తీసివేయడం

# కూటమి ప్రభుత్వానికి ఇది తగదు

**- ఉత్తరాంధ్ర బిసి సంక్షేమ సంఘం**

**ఉపాధ్యక్షులు కూండ్రపు కృష్ణం నాయుడు**



**పరవాడ ఆగస్ట్ 21 (ప్రజా ప్రతిభ) :**

కూటమి ప్రభుత్వం కొత్తగా పించన్లు మంజూరు చేయకపోగా పరిశీలన పేరిట అర్హుల పింఛన్లను భారీగా కోత విధిస్తోందని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కూండ్రపు కృష్ణంనాయుడు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు తక్షణమే పింఛను మంజూరు చేసేవారని ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కొన్నేళ్లుగా పింఛన్లు అందుకుంటున్న వారికి కొత్త నిబంధనలతో కొర్రీ పెడుతుందని చెప్పారు. గత సదరం సర్టిఫికెట్లను రద్దు చేసి వికలాంగత్వం తక్కువ ఉందని నెపంతో వేలాది మందిని పింఛన్లకు దూరం చేస్తున్నారని చెప్పారు. అర్హులైన వారికి అనర్హులని నోటీసులు ఇవ్వడంతో వారు ఆందోళన చెందుతున్నారని చెప్పారు. మంచానికే పరిమితిమై రూ.15వేలు పింఛను అందుకుంటున్న వికలాంగులకు వైకల్యం శాతం తగ్గించి రూ. 6వేలు పింఛనకు పరిమితం చేస్తున్నారని చెప్పారు. అధికారమే పరమి అవధిగా భావించిన కూటమి నాయకులు గత ఎన్నికలలో ఇబ్బడి ముబ్బడిగా హామీలు గుప్పించి గద్దెనెక్కిన తరువాత సంక్షేమ పథకాలలో కోతవిధించడం తగదన్నారు.వైసిపి హయాంలో ప్రతినెలా కొత్త పింఛన్లు మంజూరు చేసేవారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పైబడినా కొత్తగా ఒక పింఛను కూడా మంజూరు చేయలేదన్నారు. తక్షణమే తొలగించిన అర్హుల పింఛన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## సత్తా చాటిన శ్రీ సత్యసాయి

# జిల్లా బాస్కెట్బాల్ బాలికల జట్టు



సత్య సాయి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 21 ( ప్రజా ప్రతిభ)

రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ (ఎస్ ఏ పి) ఆధ్వర్యంలో మేజర్ "ధ్యాన్ చంద్" జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని తిరుపతి నగరం వేదికగా గత మూడు రోజులపాటు జరిగిన "అమరావతి ఛాంపియన్షిప్ 2025 " జోనల్ స్థాయి పోటీల నందు శ్రీ సత్యసాయి జిల్లా బాలికల బాస్కెట్బాల్ జట్టు రాణించి జోనల్ స్థాయిలో ద్వితీయ స్థానంలో( రన్నర్స్ గా ) నిలిచిందని ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపి జయ చంద్రారెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ సెమీఫైనల్స్ నందు సత్యసాయి జిల్లా జట్టు నంద్యాల జిల్లాను ఓడించి, ఫైనల్ కి చేరుకొంది అన్నారు. ఫైనల్స్ నందు చిత్తూరు తో హెూరాహెూరీగా పోరాడి చివరికి టోర్నమెంట్లో రన్నర్స్ గా (ద్వితీయ స్థానంలో )నిలిచిన బాలికల జట్టును పట్టణంలోని బాస్కెట్బాల్ కోర్టు నందు శెట్టిపి జయ చంద్రా రెడ్డి తో పాటు అసోసియేషన్ ప్రతినిధులు మేడాపురం రామి రెడ్డి, వాయల్పాడు హిదయతుల్లా ,కోచ్ సంజయ్ ,తదితరులు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో మరింత కృషిచేసి ప్రథమ స్థానంలో నిలపడానికి తమ వంతు ప్రయత్నం చేయాలని వారు క్రీడాకారులకు సూచించారు.

## ప్రవేశాలకు కౌన్సెలింగ్ ప్రారంభం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, ఆగస్ట్ ల21 ( ప్రజా ప్రతిభ)



పట్టణంలోని కేహెచ్ డిగ్రీ కళాశాలలో ప్రవేశాల కౌన్సిలింగ్ కొరకు ఉన్నత విద్యా మండలి నోటిఫికేషన్ ఆధారంగా డిగ్రీ మొదటి సంవత్సరం చేరదలచిన విద్యార్థులకు అడ్మిషన్ కౌన్సిలింగ్ ప్రారంభమైందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ నెల ఆగస్టు 26 వ తేదీ లోపు విద్యార్థులందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రాసెసింగ్ ఫీజు కింద ఓసీలు రూ.400 బీ బీసీలు రూ.300బీ ఎస్సీ,ఎస్టీ లు రూ 200 చొప్పున చెల్లించవలసి వుంటుంది అని తెలిపారు. ప్రత్యేక కేటగిరీ అభ్యర్థుల ధ్రువ పత్రాలపరిశీలన ఈ నెల 25తేదీనుండి 28వరకు నిర్వహించబడుతుంది అని తెలిపారు. కోర్సుల కళాశాల ఎంపిక కోసం వెబ్ ఆప్షన్ నమోదు చేసుకోవడానికి 24వ తేదీ నుండి28 వరకు అవకాశం కలదు అని తెలిపారు. వెబ్ ఆప్షన్ మార్పు 29వ తేదీ, సీట్ల కేటాయింపు 31వ తేదీన జరుగనున్నాయి అని తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి తరగతులు ప్రారంభం కానున్నాయి అని తెలిపారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఉచితంగా చేసుకోవడానికి కళాశాల లో అవకాశం కలదన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు కళాశాలలో సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అక్రమ వడ్డీ వ్యాపారస్తుడు సాకే రాజశేఖర్ అరెస్ట్

### - బెదిరించడం, దాడులు చేయడం, బలవంతంగా

### డబ్బులు వసూలు చేయడం సాకే రాజశేఖర్ అలవాటు.



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 21 ( ప్రజా ప్రతిభ)

పట్టణములోని అధిక వడ్డీ, అక్రమ వడ్డీ వ్యాపారం, ఇన్నాత్మక కేసుల్లో ప్రధాన నిందితుడైన సాకే రాజశేఖర్ను అరెస్టు చేసి కోర్టుకు తరలించడం జరిగిందని డిఎస్పి హేమంత్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డిఎస్పీ కార్యాలయంలో డి.ఎస్.పి హేమంత్ కుమార్ కేసు వివరాలను తెలియజేశా రు. అనంతరం డిఎస్పి మాట్లాడుతూ ధర్మవరము పరిసర ప్రాంతాల్లో అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తూ, వడ్డీ చెల్లించని వారిని తన గుంపుతో కలిసి బెదిరించడం, దాడులు చేయించడం, బలవంతంగా డబ్బులు వసూలు చేయడం వంటి హింసాత్మక కార్యకలాపాలు నిర్వహిస్తున్నాడని తెలిపారు. సాకే రాజశేఖర్ను పట్టణంలోని రైల్వే స్టేషన్ కొత్తపేట ఆర్చ్ వద్ద అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. నిందితుడు రాజశేఖర్ పట్టణంలోని ఎల్సికేపురం లో వడ్డీ వ్యాపారం చేసేవారని తెలిపారు. జూలై 23వ తేదీ పట్టణంలోని శాంతినగర్ లోని దేవరశెట్టి భారతి ఇంటిపై నిందితుడు సాకే రాజశేఖర్ తన సహచరులతో కలిసి దాడి చేసి బాధిత కుటుంబాన్ని తీవ్రంగా బెదిరించి రూ.7,000 బలవంతంగా వసూలు చేయడం జరిగిందని తెలిపారు. సాకే రాజశేఖర్ అరెస్టు చేయడంతో పాటు అతని యొక్క ఆస్తుల వివరాలతో కూడిన వాటిని పూర్తిగా స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. సిల్వర్ కలర్ మొబైల్ ఫోన్ తో పాటు భూ సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రం అనగా ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు కోటి రూపాయలు, రెండు ప్రామిసరీ నోట్లు అనగా మొత్తం 10 లక్షల రూపాయలు లను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా నిందితుడు సాకే రాజశేఖర్ పై ఇప్పటికే పలు మర్డర్ కేసులతో పాటు వడ్డీ వ్యాపార దాడుల కేసులు, క్రిమినల్ కేసులు (ధర్మవరం, పెనుకొండ తదితర ప్రాంతాలు) కూడా నమోదు కావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే నిందితుడు సాకే రాజశేఖర్ పై రౌడీ షీట్ నెంబర్ 731 – ఏ కేసు నమోదు కావడం జరిగిందన్నారు. ఈ కేసులో ఇదివరకే కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. అక్రమ వడ్డీ వ్యాపారం, దాడులు, బెదిరింపులు, హింసాత్మక ఘటనలపై పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రౌడీషీట్స్ ఓపెన్ చేయడం జరుగుతుందని, అంతేకాకుండా పీడీ యాక్ట్ జిల్లా బహిష్కరణ కూడా చట్టపరంగా చేయడం జరుగుతుందన్నారు. ఈ తరహాలో అక్రమ వడ్డీ వ్యాపారము, వేధింపులు, దౌర్జన్యాలు ఎదుర్కొన్న ఎవరైనా బాధితులు భయపడకుండా నిరభ్యంతరంగా ధర్మవరం వన్ టౌన్, టూ టౌన్, రూరల్ పోలీసులకు సమాచారం తోపాటు ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదు చేసిన వారి పేరును గోప్యంగా ఉంచుతూ, పూర్తి రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. పోలీసులు ప్రజల రక్షణ కోసం ఉన్నారని తెలిపారు. భయపడకుండా సంకోచించకుండా సహాయమును కోరాలని బాధితులకు డిఎస్పి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

### బాస్కెట్బాల్ పోటీల్లో సుందరయ్య నగర్

# మున్సిపల్ హై స్కూల్ విద్యార్థినుల ప్రతిభ

శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 21 ( ప్రజా ప్రతిభ)



పట్టణంలోని శ్రీ గణేష్ మునిసిపల్ ఉన్నత పాఠశాల, సుందరయ్య నగర్ నందు 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులు యశస్విని, అలేఖ్య బాస్కెట్ బాల్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబర్చారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆగస్టు 14,15,16 వ తేదీల్లో పిఠాపురం నందు కొణిదెల వెంకట్రావ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 10వ ఏపీ స్టేట్ జూనియర్ బాస్కెట్ బాల్ ఛాంపియన్ షిప్ – 2025 నందు ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు విజేతగా నిలవడం జరిగింది అని తెలిపారు. ఈ జట్టు తరపున బాస్కెట్ బాల్ పోటీల్లో పాల్గొన్న పాఠశాల విద్యార్థినులు యశస్విని, అలేఖ్య బాస్కెట్ బాల్ పోటీల్లో మంచి ప్రతిభ కనబరచి, జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు ఆటల పోటీల్లో కూడా రాణించడం అభినందనీయమని, భవిష్యత్తులో కూడా వీరు బాగా రాణించి కన్నవారికి, పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగశేఖర్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో పరిటాల శ్రీరామ్ చొరవ

- ప్రజలందించిన అర్జీలను సచివాలయాలకు తీసుకెళ్లిన శ్రీరామ్
- మీ పరిధిలో పరిష్కరించాల్సిన వాటిపై వెంటనే స్పందించాలన్న శ్రీరామ్
- అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందుతాయన్న శ్రీరామ్
- ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి మాది బాధ్యత అన్న శ్రీరామ్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 21 ( ప్రజా ప్రతిభ)

మీసమస్యమా బాధ్యత కార్యక్రమంలో ప్రజలందించిన అర్జీల పరిష్కారం కోసం ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సచివాలయాల బాట పట్టారు. ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు వినూత్నంగా శ్రీరామ్ మీ సమస్య–మా బాధ్యత కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని సచివాలయాల పరిధిలో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం ఇప్పుడు శ్రీరామ్ సచివాలయాల బాటపట్టారు. ధర్మవరం పట్టణంలోని 25వ వార్డు పరిధిలోని పార్థసారధినగర్2, 30వ వార్డ్ పరిధిలోని దుర్గానగర్ సచివాలయాల వద్దకు స్వయంగా పరిటాల శ్రీరామ్ వెళ్లి అర్జీలను సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కూడా భాగస్వామ్యం అయ్యారు. ముందు ప్రతి అర్జీని సచివాలయం సిబ్బందితో చర్చించి.. ఇది ఎందుకు పరిష్కారం కాలేదన్నది ఆరా తీశారు. మీ పరిధిలో చేయదగిన వాటిని వెంటనే పరిష్కరించేలా చూడాలాన్నారు. సచివాలయ సిబ్బంది అన్ని అర్జీలు తీసుకుని.. సమస్య పరిష్కారానికి చేయాల్సిన ప్రక్రియను మొదలు పెట్టారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామన్నారు. సచివాలయ పరిధిలోని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా చూస్తామన్నారు. జిల్లా స్థాయిలో చేయాల్సిన వాటిని అక్కడికి కూడా తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వం తీసుకోవాల్సిన వాటి గురించి కూడా ఉన్నతాధికారులకు, మంత్రులకు తెలియజేస్తామన్నారు. ప్రతి అర్జీకి స్థానిక నాయకుడు బాధ్యత తీసుకుంటారన్నారు. మరోవైపు దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై ఆందోళన వదన్నారు. అర్హత ఉన్న వారికి కచ్చితంగా పింఛన్లు పునరుద్ధరిస్తారన్నారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పెద్ద ఎత్తున అనర్హులకు ఇంటి స్థలాలు, పింఛన్లు, సదరం సర్టిఫికెట్లు ఇచ్చారన్నారు. వీటిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. అదే సమయంలో అర్హులకు ఎక్కడా అన్యాయం జరగనివ్వమన్నారు. ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా హౌస్ మ్యాపింగ్ సమస్య అధికంగా ఉందని.. దీనిపై కూడా ప్రభుత్వంతో మాట్లాడి సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని శ్రీరామ్ తెలిపారు....

# ధర్మవరం పట్టణంలో సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన కేంద్రం ఘనంగా ప్రారంభం

### - యోగాసన కేంద్రం ప్రారంభించిన

### ధర్మవరం మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు

శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 21 ( ప్రజా ప్రతిభ)



ధర్మవరం, ధర్మవరం పట్టణంలో కళాజ్యోతి సర్కిల్ వద్ద మునిసిపల్ భవనం పైన, మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సింధూర్ నిత్య ధ్యాన యోగ సాధన కేంద్రం ప్రారంభ పూజా కార్యక్రమం బహుజన సమక్షంలో ఘనంగా జరిగింది. యోగ అసోసియేషన్ ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు యోగ సాధన కేంద్రాన్ని ప్రారంభించి, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... ఆరోగ్యకరమైన జీవనానికి యోగ మరియు ధ్యానం అమూల్యమైన సాధనాలు. శారీరక, మానసిక, ఆధ్యాత్మిక సమతౌల్యం కోసం ప్రతి ఒక్కరూ యోగ, ధ్యానాన్ని దైనందిన జీవితంలో భాగంగా మార్చుకోవాలి అని అన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో ధర్మవరం పట్టణ ప్రజలకు అందిస్తున్న ఈ యోగ సాధన కేంద్రం, స్థానికుల ఆరోగ్య పరిరక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రజలు ప్రతిరోజూ యోగ, ధ్యానం సాధనలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యోగ నిర్వాహకులు సాకే ఈశ్వరయ్య, సోమేశ్వర రెడ్డి, సాయి ప్రసాద్, బీజేపీ నాయకులు జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబాటు సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబిలేసు, పట్టణ అధ్యక్షులు చంద్రశేఖర్, నాగభూషణ, పోతుకుంట రాజు, మహేష్ ప్రజాపతి, ఓం ప్రకాష్, మూర్తి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు ధర్మవరం పట్టణ ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

## బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు

## ఉపాధికి ఎంతో ఉపయోగపడతాయి: ఆర్డీవో మహేష్



శ్రీ సత్య సాయి జిల్లా బ్యూరో, ఆగస్ట్ 21 ( ప్రజా ప్రతిభ)

బ్యూటీషియన్, టైలరింగ్ కోర్సులు మహిళలకు ఉపాధితో పాటు జీవితములో మంచి సుఖశాంతులు లభిస్తాయని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ఎస్బిఐ కాలనీ నందుగల మానస గార్మెంట్స్ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు జిల్లా ర్యాంప్ కోఆర్డినేటర్ వెంకటేష్ ప్రసాద్, టిడిపి పట్టణ ఇన్చార్జ్ పరిసే సుధాకర్, టిడిపి పార్లమెంట్ ఇంచార్జ్ పురుషోత్తం గౌడ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఇటువంటి వృత్తికి సంబంధించిన ట్రైనింగ్ క్లాసులు ఉచితంగా ఇవ్వడం నిజంగా అభినందనీయమని తెలిపారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఎన్ఐఎం ఎస్ఎంఈ, ఏపిఎం ఎస్ఎంఈ వారి సహకారంతో పట్టణంలో మానస గార్మెంట్స్ కార్యక్రమము నిర్వహించడం శుభదాయకమన్నారు. ఇటువంటివి స్వయం ఉపాధిగా ఎదగాలన్న వారి కోసం ఒక్క నెల రోజులు పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందించదగ్గ విషయం అని తెలిపారు. అనంతరం మానస గార్మెంట్స్ అధినేత లక్ష్మమ్మ, ఇంచార్జ్ ఆర్ మానస మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ నుండి సెప్టెంబర్ 21వ తేదీ వరకు 30 రోజులు పాటు 90 మందికి ఉచితంగా ఈ రెండు కోర్సులను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 21 వ వార్డు ఇంచార్జ్ సీనా, మానస గార్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నీరుకొండ సమీపంలో కొండవీటి వాగు

## పనులను మంత్రి నారాయణ పరిశీలించారు





గుంటూరు ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాప్రతిభ:

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పశ్చిమ బైపాస్ వద్ద కొండవీటి వాగు ప్రవాహానికి ఆటంకం కలిగింది. బైపాస్ రోడ్డులోని వంతెన కింద మట్టి మూసుకుపోవడంతో, దాని చుట్టూ కొంత నీరు నిలిచిపోయింది. వంతెన కింద ఉన్న మట్టిని తొలగించే అవకాశం లేనందున, నీటిని రోడ్డుకు మళ్లించడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు.....నారాయణ, మంత్రి....అమరావతి గురించి ప్రజలను భయపెట్టడానికి వారు ఎన్ని విధాలుగా ప్రయత్నించినా, రాజధాని నిర్మాణం మూడేళ్లలోపు పూర్తవుతుంది. వచ్చే మార్చి నాటికి ప్రాథమిక సౌకర్యాలతో కూడిన సుమారు 4,000 ఇళ్లను అధికారులకు అప్పగిస్తాం. సీడ్ యాక్సిస్ రోడ్డును మంగళగిరి రోడ్డుకు అనుసంధానిస్తున్నాం. మార్చి తర్వాత, కట్టపైకి వెళ్లాల్సిన అవసరం ఉండదు. అమరావతిని చాలా జాగ్రత్తగా నిర్మిస్తున్నాం. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం రాజధాని నిర్మాణం జరుగుతుంది. వర్షాల వల్ల పనుల్లో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి. రాజధానిని నిలిపివేయాలి. ఎన్ని ప్రయత్నాలు చేసినా మీ ప్రయత్నాలు వృధా అవుతాయి. రాజధాని పూర్తయినా, ప్రజలు తరువాత మిమ్మల్ని తిడతారు. 2014–19లో అమరావతి కోసం మీరు 9000 కోట్లు ఖర్చు చేస్తే, అది మూడు ముక్కలుగా నాశనం చేయబడింది. మీరు మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే, మీ 11 పాయింట్లు సున్నా అవుతాయి.

# 2029 నాటికి అర్హులైన పేదలందరికీ ఇళ్లు

## రెండేళ్లలో దాదాపు 9.00 లక్షల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తాం

**- రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**డిసెంబర్ నాటికి మరో లక్ష టిడ్కో ఇళ్లను పూర్తి చేస్తాం**

**రాష్ట్ర మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ**



**గుంటూరు ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాప్రతిభ:**

అమరావతి, ఆగస్టు 20: 2029 నాటికి రాష్ట్రంలోని అర్హులైన పేదలందరికీ ఇళ్లు నిర్మించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారని రాష్ట్ర సమాచార, ప్రజా సంబంధాలు మరియు గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయ ప్రచార విభాగంలో విలేకరులతో మాట్లాడుతూ, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో గృహనిర్మాణ కార్యక్రమాలు, పురోగతిలో ఉన్న గృహనిర్మాణ పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు మరియు ఇతర అంశాలను సమగ్రంగా సమీక్షించి అనేక ఆదేశాలు జారీ చేశారని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 2.81 లక్షల ఇళ్లు పూర్తయ్యాయని, ఈ సమావేశంలో వచ్చే నెల 15 నాటికి 3.00 లక్షల ఇళ్లు పూర్తి చేయాలని నిర్ణయించామని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు వీటిని ప్రారంభించారని ఆయన అన్నారు. దీనితో పాటు, పిమే -2లో భాగంగా పట్టణ ప్రాంతాల్లో మంజూరైన 40 వేల ఇళ్లకు మంజూరు ఉత్తర్వులు జారీ చేయబడతాయి. దీనితో పాటు, సంక్రాతికల్ ద్వారా మరో 2.00 లక్షల ఇళ్లు, అంటే గృహనిర్మాణ శాఖకు చెందిన మరో లక్ష ఇళ్లు మరియు మరో లక్ష టిడిసిఓ ఇళ్లు అప్పగించాలని నిర్ణయించారు. వీటితో పాటు, పిమే -1.0 కింద మరో 5 లక్షల ఇళ్లు రెండవ సంవత్సరం ముగిసేలోపు పూర్తి చేయాలని నిర్ణయించారు. ఈ విధంగా, రెండేళ్లలో దాదాపు 9.00 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్రం పిమే -2.0 నిబంధనలను సవరించినందున, ఇప్పుడు ఈ పథకం కింద పట్టణ (యుఎల్బీ ) ప్రాంతాలలో మాత్రమే ఇళ్ళు మంజూరు చేయబడతాయి మరియు పట్టణాభివృద్ధి అథారిటీ పరిధిలోకి వచ్చే ప్రాంతాలలో గ్రామీణ పథకం కింద ఇళ్ళు మంజూరు చేయబడతాయి. రాష్ట్రంలోని అర్హులైన పేదలకు ఇంకా ఎన్ని ఇళ్ళు నిర్మించాలో గృహనిర్మాణ శాఖ సర్వే నిర్వహించింది మరియు సుమారు 6.00 లక్షల ఇళ్ళు అవసరమని తేలింది. అయితే, ఆర్టీజీఎస్ అంచనాలను పరిగణనలోకి తీసుకొని నిర్మించాల్సిన ఇళ్ల సంఖ్యను ఖచ్చితంగా అంచనా వేయాలని మరియు గ్రామీణ గృహనిర్మాణ పథకం కింద ఇళ్ల నిర్మాణం జరగాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివాస స్థలం అందించే అంశంపై రెవెన్యూ శాఖ అధికారులతో సర్వే నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఎటువంటి బకాయిలు చెల్లించలేదని, వాటిని ఇప్పుడు చెల్లించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన అవకతవకలు మరియు ఆర్థిక నష్టాల కారణంగా, సుమారు రూ. 3,000 కోట్ల కేంద్ర నిధులు దారి మళ్లించాయని, అందులో దాదాపు రూ. తన ప్రభుత్వం ఇప్పటికే గృహనిర్మాణ శాఖకు 900 కోట్లు విడుదల చేసింది. యాన్ఆర్ఇజిఎస్ పథకం కింద గృహనిర్మాణ లేఅవుట్లలో మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని మంత్రి చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు నివాస స్థలాన్ని అందించే అంశంపై రెవెన్యూ శాఖ అధికారులతో సర్వే నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఎటువంటి బకాయిలు చెల్లించలేదని, వాటిని ఇప్పుడే చెల్లించాలని ముఖ్యమంత్రి అన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన అవకతవకల కారణంగా, దాదాపు రూ. 3,000 కోట్ల కేంద్ర నిధులు దారి మళ్లించాయని, అందులో దాదాపు రూ. 900 కోట్లు ఇప్పటికే తన ప్రభుత్వం గృహనిర్మాణ శాఖకు విడుదల చేసిందని మంత్రి అన్నారు. యాన్ఆర్ఇజిఎస్ పథకం కింద గృహనిర్మాణ లేఅవుట్లలో మౌలిక సదుపాయాలను సృష్టించడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి అన్నారు. పిమే గ్రామీణంలో రాష్ట్ర ప్రభుత్వ వాటా రూ. 87 కోట్లను ప్రభుత్వం విడుదల చేస్తుందని, రూ. 350 కోట్లు కేంద్రం నుండి వచ్చే అవకాశం ఉందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ హయాంలో, ముఖ్యంగా నెల్లూరు జిల్లాలో జరిగిన ఇళ్ల నిర్మాణంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ నివేదికను ప్రభుత్వానికి సమర్పించామని, ఆ నివేదిక ఆధారంగా ఆ కంపెనీపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అదేవిధంగా, ఆ కంపెనీలు వదిలిపెట్టిన దాదాపు 80 వేల ఇళ్లను కేంద్ర, రాష్ట్ర నిధుల నుండి దాదాపు రూ. 800 కోట్లతో పూర్తి చేస్తామని ఆయన అన్నారు. డిసెంబర్ నాటికి మరో లక్ష టిడ్కో ఇళ్లను పూర్తి చేయనున్నారు%ౌ% తరువాత, రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ, డిసెంబర్ నాటికి మరో లక్ష టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. టిడ్కో ప్రాజెక్టు కింద ఇప్పటికే దాదాపు 83,072 ఇళ్లు పూర్తయ్యాయని, అయితే వీటిలో దాదాపు 75 వేల ఇళ్లు 2014లో పూర్తయ్యాయని ఆయన అన్నారు. 2014 నుండి 2019 వరకు, ప్రతిష్టాత్మకమైన టిడిసిఓ గృహ నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. మూడు విభాగాలలో దాదాపు 700,000 ఇళ్ల నిర్మాణానికి ఆమోదం లభించింది. వాటిలో 500,000 ఇళ్లకు పరిపాలనా ఆమోదం లభించింది. 454,000 ఇళ్లకు టెండర్లు పిలిచామని, 313,000 ఇళ్లు నిలిచిపోయాయని ప్రస్తావించారు. అయితే, గత ప్రభుత్వం ఆ గృహ నిర్మాణాలను పూర్తిగా స్తంభింపజేసింది. గత ప్రభుత్వం టిడిసిఓ నుండి తీసుకున్న గృహ రుణాలపై ఇఎంఐ లను తిరిగి చెల్లించకపోవడంతో, లబ్ధిదారులకు నోటీసులు పంపబడుతున్నాయి. దీని కోసం, వారి ప్రభుత్వం ఇఎంఐ ల రూపంలో రూ. 140 కోట్లు చెల్లించింది. గత ప్రభుత్వం కాంట్రాక్టర్లకు దాదాపు రూ. 4,282 కోట్ల బకాయిలు చెల్లించలేదని గుర్తించబడింది.

## ఈ సాయంత్రం ఢిల్లీకి ఏపీ సీఎం చంద్రబాబు

**- ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో పాల్గొననున్న సీఎం**

**గుంటూరు ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాప్రతిభ:**



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీకి బయలుదేరుతారు. సాయంత్రం 6 గంటలకు గన్నవరం విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరుతారు. రేపు మధ్యాహ్నం 2 గంటలకు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను సీఎం కలుస్తారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను కేంద్ర మంత్రికి వివరించి ఆర్థిక సహాయం కోరుతారు. సస్కీ, పూర్వోదయ పథకం వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా రాష్ట్రానికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేస్తారు. రేపు సాయంత్రం 5 గంటలకు ఢిల్లీలోని ఒక ప్రైవేట్ హోటల్‌లో ఎకనామిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సుకు ముఖ్యమంత్రి హాజరవుతారు. అదే రాత్రి సీఎం చంద్రబాబు ఢిల్లీ నుంచి అమరావతికి తిరిగి వస్తారు.

## అటవీ అధికారులపై టీడీపీ ఎమ్మెల్యే దాడి... పవన్ కళ్యాణ్ ఆగ్రహం

**గుంటూరు జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాప్రతినిధి:**



శ్రీశైలం అడవిలో అటవీ అధికారులపై దాడిఈ ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీవ్రంగా స్పందించారుఎమ్మెల్యే, ఆయన అనుచరుల ప్రమేయంపై దర్యాప్తుకు ఆదేశంవిధుల నిర్వహణకు ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికప్రభుత్వ ఉద్యోగుల విధుల నిర్వహణకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే ఎవరినీ ఉపేక్షించబోమని, చట్టం ముందు అందరూ సమానమేనని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్రంగా హెచ్చరించారు. శ్రీశైలం అటవీ ప్రాంతంలో అటవీ సిబ్బందిపై జరిగిన దాడిపై ఆయన తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనకు కారణమైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. "శ్రీశైలం అటవీ ప్రాంతంలో విధుల్లో ఉన్న అటవీ శాఖ ఉద్యోగులతో జరిగిన ఘర్షణ మరియు దాడి సంఘటనను శాఖ ఉన్నతాధికారులు వివరించారు. ఈ సంఘటనలలో శాసనసభ్యుడు మరియు అతని అనుచరుల ప్రమేయంపై విచారణకు ఆదేశించి, వివరణాత్మక నివేదికను సమర్పించాలని ఆదేశించాను. నిబంధనల ప్రకారం బాధ్యులపై కేసులు నమోదు చేయాలని నేను స్పష్టంగా పేర్కొన్నాను. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం... చట్టాలను ఉల్లంఘించి నేరపూరిత చర్యలకు పాల్పడే ఏ స్థాయిలోనైనా విస్మరించకూడదు, దీనికి ప్రధానమంత్రి అయినా, ముఖ్యమంత్రి అయినా, అదే విషయం, అరెస్టు చేసిన 31వ రోజున వారి పదవిని కోల్పోయేలా చేసే చట్టం తీసుకురాబోతోంది. 'మనం తప్పు చేసినా, గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, నేను కూడా శాసనసభలో స్పష్టంగా చెప్పాము, బాధ్యులను జవాబుదారీగా ఉంచాలి. మేము నిబద్ధత మరియు నియంత్రణతో మా విధులను నిర్వర్తిస్తున్నాము. కాబట్టి, ప్రజా జీవితంలో ఉన్నవారు ముందుగా తమను తాము నియంత్రించుకోవాలి. ఉద్యోగులు తమ విధులను నిర్వర్తించకుండా అడ్డుకునే వారిని చంద్రబాబు నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం వారి స్థాయితో సంబంధం లేకుండా ఉపేక్షించదు" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. దీనిపై ఆయన సోషల్ మీడియాలో స్పందించారు.

## యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**- పరీక్షకు హాజరు కానున్న 106 మంది అభ్యర్థులు...**

**-జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ**



**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ):**

యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ (యుపిఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన తుది ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ల్కైజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ల్కైజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్ లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 22,23,24 తేదీలు మరియు 30,31 తేదీలలో ఐదురోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్సే పరీక్షను, 23వ తేది శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 23వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 24వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 24వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 30వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియామించామన్నారు. ఆరుగురు విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు అదే కళాశాల (బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల) పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన విధంగా ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్ష కేంద్రంలోకి అనుమతించకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యుత్ కు ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆ రూట్‌లో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, యుపిఎస్సి డిప్యూటీ సెక్రటరీ, ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అగర్వాల్, డిఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, బిషప్ అజరయ్య బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి.సునీత, ల్కైజన్ అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి.లక్ష్మీ నారాయణ రెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు. డిఐపిఆర్వో ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వారిచే జారీచేయడమైనది.

## ఉచిత ప్రయాణానికి త్వరలో స్మార్ట్ కార్డులు

**గుంటూరు ప్రతినిధి ఆగస్టు 21 ప్రజాప్రతిభ:**



స్త్రీ శక్తి పథకంలో భాగంగా, మహిళలకు క్యూఆర్ కోడ్‌లతో కూడిన స్మార్ట్ కార్డులను అతి త్వరలో అందిస్తామని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా మడకశిరలోని ఆర్టీసీ డిపోను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఇప్పటికే, ప్రతిరోజూ 18 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు మరియు రాబోయే రోజుల్లో ఈ సంఖ్య 26 లక్షలకు పెరుగుతుందని భావిస్తున్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ఆర్టీసీ ఆదాయం దెబ్బతినకుండా ఉండటానికి ప్రభుత్వమే దాని ఖర్చును భరిస్తుందని ఎండీ చెప్పారు.

## ఆదర్శ పాఠశాల కళాశాలలో ఆకస్మిక తనిఖీ




**పాములపాడు ఆగస్టు 21 ప్రజా ప్రతిభ :**

నంద్యాల జిల్లా పాములపాడు మండలంలోని ఆదర్శ పాఠశాల కళాశాలలో ఈరోజు ఉదయం రాష్ట్ర ప్రభుత్వ అసిస్టెంట్ అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ సలీం భాష సార్ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల పుస్తకాలు, యూనిఫారం, హోంవర్క్, పరీక్ష పత్రాలు పరిశీలించారు. అలాగే విద్యార్థులు చదువులో ఎంతగానో ముందుకు వెళ్తున్నారా లేదా అన్న అంశాన్ని ఆరా తీశారు. తర్వాత మధ్యాహ్న భోజన వసతిను కూడా పరిశీలించి, ప్రతి అంశంపై సమగ్రంగా పరిశీలించారు. విద్యార్థిని, విద్యార్థులు మరింత కృషి చేసి మంచి మార్కులు సాధించాలని ప్రోత్సహిస్తూ, ప్రభుత్వం అన్ని విధాలుగా సౌకర్యాలు అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ నాగ రవీంద్ర , ఉపాధ్యాయులు ఉన్నారు.

## నివాళులు అర్పించిన వైసీపీ నాయకులు

**- అనారోగ్యంతో వైసీపీ కార్యకర్త శ్రీనివాసులు కుమారుడు సునీల్ మృతి**

**నందికొట్కూరు, ఆగస్టు 21, (ప్రజా ప్రతిభ):**



నందికొట్కూరు పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఎబియం కు చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బొల్లెద్దుల శ్రీనివాసులు కుమారుడు బొల్లెద్దుల సునీల్ కుమార్ (19) అనారోగ్యంతో గురువారం ఉదయం మరణించాడు. విషయం తెలుసుకున్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మన్సూర్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజు, కౌన్సిలర్ నాయబ్, వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షులు చింతా విజ్జి, క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ల్యాబ్ రవి, పట్టణ కార్యదర్శి కిషోర్, బొల్లెద్దుల సునీల్ పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రకృతికి నచ్చేలా.. గణపతి మెచ్చేలా..

**- ఈ నెల 26న మట్టి ప్రతిమల తయారీలో ప్రపంచ రికార్డుకు సన్నద్ధం**

**- పర్యావరణంపై జన జాగృతికి వినూత్న ప్రయత్నం**

**- ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లు భాగస్వామ్యం కావాలి**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ):**



వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి చెక్ పెట్టి, పర్యావరణ హితంగా పండగలను జరుపుకునేలా ప్రజలను జాగృతం చేసేందుకు వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామని.. ఈసారి మట్టి ప్రతిమల తయారీతో ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో వివరించారు. కృత్రిమ రంగులు, రసాయనాలు, థర్మోకోల్ వంటి వాటి వినియోగం వల్ల పర్యావరణానికి పెను ముప్పు ఏర్పడుతుందని.. భావితరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని బహుమతిగా అందించాలంటే ప్రతిదాంట్లో పర్యావరణ హిత మార్గాలను అనుసరించాల్సిన అవసరముందన్నారు. యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పే క్రమంలో ప్రపంచ రికార్డు నెలకొల్పామని... ఇదేవిధంగా వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ నగరపాలక సంస్థ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రపంచ రికార్డుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. ఈ నెల 26న ఒక నగరంలో అత్యధిక సంఖ్యలో మట్టి ప్రతిమలను తయారు చేసి ఈ రికార్డు నెలకొల్పనున్నట్లు వివరించారు. వివిధ పాఠశాలలతో పాటు ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నామని.. స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లను కూడా పెద్దఎత్తున భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద మట్టి వినాయకులను తయారుచేసి వాటి ఫొటోలను 91549 70454 నంబరుకు వాట్సాప్ చేయాలని సూచించారు. ఈ నంబర్‌కు కాల్‌చేసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలు కూడా తెలుసుకోవచ్చన్నారు. మెదడుకు పదును పెడుతూ కొందరు సృజనాత్మకంగా గణపతి ప్రతిమలు చేస్తున్నారని.. రకరకాల గింజలు, ఆకులు, కూరగాయలు వంటివాటిని ఉపయోగించి ప్రతిమలు తయారు చేస్తున్నారని.. ఇలాంటివి కూడా తయారుచేసి వాటి ఫొటోలను పంపాలని సూచించారు. మనతో పాటు మన భావితరాలకు మేలుచేసే ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. (డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమం**



**నందికొట్కూరు, ఆగస్టు 21, (ప్రజా ప్రతిభ)**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా పాటుపడాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సునీత అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ విభాగము ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సునీత అధ్యక్షతన మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీరామ థియేటర్ యజమాని మండ్లెం రామిరెడ్డి హాజరయ్యారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.సునీత విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలో మొక్కలు నాటి పచ్చదనాన్ని కాపాడవలసిన బాధ్యత విద్యార్థులపై ఎంతైనా ఉందని తెలియజేశారు. రోజురోజుకు కాలుష్యం పెరిగిపోతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఖాజా హుస్సేన్, తెలుగు భాష ఉపన్యాసకులు డాక్టర్ ఎం.అన్వర్ హుస్సేన్, కళాశాల అధ్యాపక బృందం, 40 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పింఛన్లు తొలగించడంతో దివ్యాంగులు పరేషాన్..!

**- పింఛన్లు పునరుద్ధరించాలని ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వినతి**

**- తొలగించిన పింఛన్లను యధావిధిగా కొనసాగించాలి : దివ్యాంగుల సంఘం అధ్యక్షులు నాగన్న**



**నందికొట్కూరు, ఆగస్టు 21, (ప్రజా ప్రతిభ):**

వికలాంగుల పింఛన్లు తొలగించడం అన్యాయమని నందికొట్కూరు దివ్యాంగుల హక్కుల పోరాట సంఘం అధ్యక్షుడు నాగన్న అన్నారు. అల్లూరులో పింఛన్ కోల్పోయిన వికలాంగులతో కలిసి ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వినతిపత్రం అందజేశారు. వికలాంగుల పింఛన్లను పునరుద్ధరించాలని కోరారు. ఈ సందర్భంగా నాగన్న మాట్లాడుతూ వికలాంగుల పింఛన్లకు అనర్హులని గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ అధికారులు వికలాంగుల ఇళ్ల వద్దకు వెళ్లి నోటీసులు ఇవ్వడంతో వికలాంగులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 సంవత్సరాల నుంచి పింఛన్లు తీసుకుంటున్న వికలాంగులకు నోటీసులు ఇవ్వడమేంటని ప్రశ్నించారు. ప్రతి ఒక్కరికీ గతంలో సదరం సర్టిఫికెట్లను డాక్టర్లు ఇచ్చారని, వాటి ద్వారానే పింఛన్లు ఇస్తూ ఇప్పుడు తీసివేయడంతో పాటు రీ వెరిఫికేషన్ పేరుతో పింఛన్లను అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. తొలగించడం అన్యాయమని బోరుమన్నారు. నందికొట్కూరు నియోజకవర్గం పరిధిలో 471 మంది పింఛన్ లను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నోటీసులు ఇచ్చిన వికలాంగులందరికీ పింఛన్లు తీసివేయకుండా పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వికలాంగులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ వికలాంగుల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ఎస్ కె ఆర్ జూనియర్ ప్రభుత్వ కళాశాల నందు ఐ ఈ సి క్యాంపెయిన్




**గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

హెచ్ఐవి /ఎయిడ్స్ నివారణ అవగాహన కార్యక్రమముఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశముల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ తిరుపతి జిల్లా, సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో ఐ ఈ సి కాంపెయిన్ ను గూడూరు ఎస్ కె ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థుల లకు , సిబ్బంది కు హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమములో భాగముగా హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు మరియు చికిత్స గూర్చి, హెచ్.ఐ.వి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ ఆర్ టి మందులు, %ఝాూఝాూజూ% ఎ పి ఎస్ ఎ సి ఎస్ ఎ పి పి,టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ అవగాహన ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ జయచంద్ర, ఓ ఆర్ డబ్ల్యు లక్ష్మీ,రమేష్, ఎస్తేర్, బ్యూల్లా పి ఈ లు మరియు ప్రిన్సిపాల్ సార్ మరియు కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

**- ధర్నా నిర్వహించిన అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)**




**నందికొట్కూరు, ఆగస్టు 21, (ప్రజా ప్రతిభ) :**

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకురాలు డి.మదార్ బి డిమాండ్ చేశారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలి, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, మినీల జీవో ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని గ్రాటివిటీ జీవోలో మార్పులు చేయాలని తదితర సమస్యలు పరిష్కరించాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ శ్రీనివాసులకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి గోపాలకృష్ణ, మదార్ బి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెంచడం లేదన్నారు. రాష్ట్రంలో 2019 నుండి వేతనాలు పెంచలేదన్నారు. ఈ కాలంలో పని భారం పెరిగిందని, 42 రోజులు చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జూలైలో వేతనాల పెంచుతామని హామీ ఇచ్చారని, అయినా ఇంతవరకు కూటమి ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవడంలేదని విమర్శించారు. అంగన్వాడీలకు ఇచ్చిన ఫోన్లు పనిచేయడం లేదని, పోషణ ట్రాకర్ బాల సంజీవిని యాప్ అమలుకు ఫోన్లు సపోర్ట్ చేయడం లేదన్నారు. ప్రధానమంత్రి మాతృ వందనం పథకాన్ని కొత్తగా అంగన్వాడీలకు అప్పగించరాదని, గ్రాట్యుటీ జీవోలో మార్పు చేయాలని హెల్పర్స్ ప్రమోషన్లకు గైడెన్స్ రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకురాలు శైలజ, లక్ష్మి, పద్మావతి, కీర్తి, చాంద్ బి, కమాల్ బి, సత్యవతి, తదితర అంగన్వాడీలు పాల్గొన్నారు.

# దత్తత గ్రామంపై దృష్టి సారించరు..?

**- ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామంలో సమస్యల నిలయం**

**- వర్షపు నీటిలో వరినాట్లు వేసి నిరసన తెలిపిన సిపిఎం నాయకులు**



**నందికొట్కూరు, ఆగస్టు 21, (ప్రజా ప్రతిభ):**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కొణిదెల గ్రామాన్ని దత్తత గ్రామాన్ని తీసుకోవడం జరిగిందని, గ్రామంలో సమస్యలు రాజ్యమేలుతున్నాయని పట్టించుకుని పాలకులు లేక గ్రామ ప్రజలు చాలా తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని సిపిఎం నాయకులు పి.పక్కిర్ సాహెబ్, టి.గోపాలకృష్ణ, కే. వెంకటేశ్వర్లు, సి.నాగన్న ఆరోపించారు. గురువారం మండలంలోని కొణిదెల గ్రామంలో బస్టాండ్ నుండి ప్రధాన రహదారి రోడ్డు గుంతలు పడి నిలిచిన వర్షపు నీటిలో వరి నాటు వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామమైన కొణిదెల లో కనీస సౌకర్యాలు కూడా లేవన్నారు. బస్టాండ్ పరిసర ప్రాంతాలలో గుంతలమయంగా మారి రోడ్డుపై వర్షపు నీరు ఉండడంతో వాటిలో ప్రజలు కిందపడి గాయాల పాలుతున్నారు. వర్షపు నీటిలో దోమలు ఉండడంతో రాత్రి సమయంలో నిద్ర పట్టడం లేదన్నారు. ఈ దోమల వల్ల విష జ్వరాలు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు, ఉప ముఖ్యమంత్రి దత్తత గ్రామానికి అభివృద్ధి కోసం 50 లక్షలు మంజూరు చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. కావున తక్షణమే గుంతలు పడిన రోడ్డును మరుమతులు చేయాలని, అలాగే సంతకు వెళ్లే రోడ్డును బాగు చేయాలని సంతలో బురద మయం కాకుండా సిమెంట్ బెడ్లు వెయ్యాలన్నారు. తక్షణమే రోడ్డుపై నిలిచిన నీరును తొలగించి రోడ్డు వేయాలని అన్నారు. 50 లక్షలు దేనికి ఖర్చు పెడుతున్నారో ప్రజలకు తెలియజేయాలన్నారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామనివారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు లక్ష్మన్న, నాగేంద్ర, గ్రామ ప్రజలు వెంకటేశ్వ ర్లు, బండి శేషన్న, మదిలేటి, హనుమంతు, మౌలాలి, మదిలేటి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో జరిగిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించినది

**- ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్**



**గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని , అందులో భాగంగానే లిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాల,ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, గూడూరు నియోజకవర్గం వారి యొక్క సహాయ సహకారాలతో ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది.గూడూరు నియోజకవర్గంలోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాల నందు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డాక్టర్.ఎస్ వెంకటేశ్వర్ ఐ ఎ ఎస్ కలెక్టర్,తిరుపతి జిల్లా, ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్, గూడూరు నియోజకవర్గం వారు మరియు రాఘవేంద్ర మీనా సబ్ కలెక్టర్ గూడూరు జాబ్ మేళా ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న జాబ్ మేళా లను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలనీ జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్నాం.ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ప్రతి నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న జాబ్ మేళా లను యువత సద్వినియోగం చేసుకోవాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారని అందులో భాగంగా మన జిల్లాకు సంబంధించి రానున్న ఐదు సంవత్సరాల్లో 2 లక్షల ఉద్యోగ అవకాశాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటివరకు తిరుపతి జిల్లాలో సుమారుగా 16 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఇతర జిల్లాల కంటే తిరుపతి జిల్లాలో ప్రఖ్యాతి చెందిన పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని ప్రతి యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. నెల్లూరు ,తిరుపతి ,చెన్నై ఈ సమీప ప్రాంతాలలోని ఎక్కువ పరిశ్రమలు నెలకొని ఉన్నాయని, గూడూరుకి దగ్గరగానే కృష్ణపట్నం పోర్టుకి అనుసంధానంగా 11 వేల ఎకరాల గుర్తించామని తెలిపారు. అక్కడ 1500 కోట్లతో పరిశ్రమలకు సంబంధించిన ప్రధానమంత్రి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని, అక్కడ కూడా పరిశ్రమలు నెలకొనే అవకాశం ఉందని దాని ద్వారా ఉద్యోగ అవకాశాలు రావడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. క్రిస్టిటీ ద్వారా కూడా ఉపాధి కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వ ఉద్యోగుల వైపు ఎక్కువ సమయాన్ని కేటాయిస్తున్నారని ప్రైవేటుపరంగా అవకాశాలు వస్తే తప్పనిసరిగా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం తాము అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ప్రభుత్వ, ప్రైవేటు పరంగా 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ తెలిపారని అందులో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాల కల్పనలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ప్రతి మూడు నెలల కోసారి జాబ్ మేళాను నిర్వహించి వివిధ కంపెనీలలో ఉద్యోగాలను కల్పించడం జరుగుతోందని అన్నారు. గతంలో కూడా మన నియోజకవర్గంలో జాబ్ మేళాను నిర్వహించి సుమారు 400 మందికి ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ రోజు జరుగుతున్న జాబ్ మేళా నందు 18 కంపెనీలు పాల్గొన్నారని దీని ద్వారా 600 మందికి ఉపాధి కలగనున్నదని తెలిపారు. ఈ జాబ్ మేళా నందు 5 వ తరగతి నుండి ఎం.బి.ఎ వరకు చదువుకున్న వారికి వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు అవకాశం కల్పించడం జరిగిందని, ఇందులో ఎంపిక అయిన వారికి 13 వేల నుండి 20 వేల వరకు జీతం ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఎస్.సి, ఎస్.టి యువతీ యువకులకు కూడా ప్రత్యేకంగా జాబ్ మేళాను నిర్వహిస్తే ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారని అందుకు కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నిరుద్యోగ యువత ప్రతి మూడు నెలలకోసారి జరుగుతున్న జాబ్ మేళాలలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. గూడూరు సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం యువతీ యువకులకు ఉద్యోగం కోసం కల్పించే దిశగా అనేక జాబ్ మేళా కార్యక్రమాలు చేపడుతుందని, అందులో భాగంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన విద్యార్థులకు ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఆర్. లోకనాథం, డిఎస్డివో, ఏపీఎస్ఎస్ఎఫ్సి , మాట్లాడుతూ జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ జాబ్ మేళాకి 16 బహుళ జాతీయ కంపెనీలు జాబ్ మేళాకు హాజరు అవ్వగా 414 మంది హాజరవుగా, 278 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగినది మరియు 44 మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినది.

ఈ కార్యక్రమంలో ఆర్.లోకనాథం,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ,తిరుపతి జిల్లా , డాక్టర్ కే మెహర్ మణి, కరస్పాండెంట్ మరియు సెక్రటరీ ,డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాల, గూడూరు ,విద్యాసాగర్, ట్రెజరర్ ,డి ఆర్ డి బి డబ్ల్యు డిగ్రీ కళాశాల, హనుమంతరావు, ప్రిన్సిపాల్ డి ఆర్ డబ్ల్యు డిగ్రీ కళాశాల, మధుసూదన్ రావు, ఎంపీడీవో, గూడూరు డి.ఎస్.పి గీతా కుమారి వెంకటేశ్వర్లు గారు, మున్సిపల్ కమిషనర్, గూడూరు, మరియు ప్రజా ప్రతినిధులు మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాలాపేట పి. ఏ. సి. ఎస్ చైర్మన్‌గా వెంకటముని బాధ్యతలు స్వీకరణ

**వెంకటగిరి, ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

వెంకటగిరి మండలం లాలాపేట సొసైటీ పి. ఏ. సి. ఎస్ చైర్మన్ ఎన్నికైన గొల్లగుంట వెంకటముని గురువారం లాలాపేట సొసైటీ కార్యాలయం నందు పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెంకటగిరి బ్రాంచ్ మేనేజర్ గంగిశెట్టి వెంకట్ సూపర్వైజర్లు, లాలాపేట సొసైటీ సి. ఈ. ఓ యన్. ప్రతాప్, సంఘ సభ్యులు, లాలాపేట సొసైటీ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## దువ్వూరు భాస్కర్ రెడ్డిని పరామర్శించిన నేదురుమల్లి

**గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

వాకాడు మండలం కల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్, వైయస్సార్సీపి నాయకులు దువ్వూరు భాస్కర్ రెడ్డి రెడ్డి అల్లుడు వాకాటి ప్రవీణ్ రెడ్డి గతవారం మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి. అనంతరం భాస్కర్ రెడ్డిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వారి వెంట వాకాడు, కోట మండల నాయకులు, కార్యకర్తలు,ఉన్నారు.



# పంబలేరు బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేస్తాం

## -ఎమ్మెల్యే సునీల్ కుమార్

**గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

పంబలేరు బ్రిడ్జి నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేసి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూస్తానని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ భరోసా ఇచ్చారు. గురువారం గూడూరు పట్టణ శివారు ప్రాంతంలోని పంపలేరు, వాగుపై నిర్మిస్తున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం అప్రోచ్ రోడ్డు పనులను ఎమ్మెల్యే సునీల్ కుమార్ పరిశీలించారు.గూడూరు నెల్లూరు రహదారిలో గూడూరు పట్టణ శివారు ప్రాంతంలో ప్రవహిస్తున్న పంబలేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి గత తెలుగుదేశం ప్రభుత్వం 18 కోట్ల రూపాయల నిధులతో శ్రీకారం చుట్టారు అయితే బ్రిడ్జి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో పాటు అప్రోచ్ రోడ్డు అధ్వానంగా తయారవడంతో గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ బ్రిడ్జి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆనాటి బ్రిడ్జి నిర్మాణ వ్యయం 18 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని అధికారులు నిర్ణయించారని అయితే ఇప్పటికీ అసంపూర్తిగా ఉండడంతో దీనిని పూర్తిచేసేందుకు అధికారుల ద్వారా ఎస్టిమేషన్ వేయించగా సుమారు 9 కోట్ల రూపాయల నిధులు అవసరం అవుతాయని తెలపడంతో తాను రోడ్డు రవాణా శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి 9 కోట్ల రూపాయలను మంజూరు చేయించి విడుదల చేయిస్తానని త్వరలో బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ క్రమంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న అప్రోచ్ రోడ్డు అధ్వానంగా ఉండడంతో



వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న దాని అప్రోచ్ రోడ్డు మరమత్తు పనులు చేస్తున్నామని వాహనదారులకు తాత్కాలికంగా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు . తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తానని తెలిపారు . ఆయన వెంట స్థానిక టిడిపి నాయకులు అభిమానులు ఉన్నారు .

## బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుడిగా ఎస్ కె రమణా రెడ్డి నామినేషన్

### మరోసారి అమ్మవారి కృపకు నోచుకుంటా : ఎస్ కె ఆర్



**చౌడేపల్లి ఆగస్టు 21(ప్రజా ప్రతిభ)**

శక్తి క్షేత్రం బోయకొండ ధర్మకర్తల మండలి అభ్యర్థిత్వం కోసం బోయకొండ మాజీ చైర్మన్ శ్రీ హరిహర హనుమదీశ్వర అయ్యప్ప శ్రీ సాయిరాం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్ కె వెంకటరమణారెడ్డి దరఖాస్తు చేసుకున్నారు ఆయనతోపాటు మరో 20 మంది దరఖాస్తు చేసుకున్న వారిలో ఉన్నారు తొలుత ఆయన బోయకొండ గంగమ్మను దర్శించుకుని అనంతరం ఈవో కార్యాలయంలో ఉప కమిషనర్ ఏకాంబరంకు దరఖాస్తు ఫారాలను అందించారు అనంతరం విలేకరుల సమావేశంలో ఎస్కేఆర్ ప్రసంగిస్తూ బోయకొండ ఆలయ చైర్మన్లుగా రెండు పర్యాయాలు తాము పనిచేశామని అమ్మవారి కృపతో మూడో పర్యాయం బోయకొండ గంగమ్మ కు సేవచేసే భాగ్యం కల్పిస్తుందన్నారు బోయకొండ గంగమ్మ ఆలయాన్ని మరో ఇంద్రకీలాద్రిగా తీర్చిదిద్దేందుకు నూతన ధర్మకర్తల మండలి కృషి చేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు కూటమి ప్రభుత్వం తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల నాయకుల సహకారంతో మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు తెలుగుదేశం పార్టీ నాయకులు యదు శేఖర్ నాయుడు ,జల్లి మనోహర్ సోమల సురేష్, కృష్ణమూర్తి నాయుడు పలువురు మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సమస్యలను పరిష్కరించండి

### - జిల్లా కలెక్టర్ కోరిన వాకాడు గ్రామస్తులు, నాయకులు

**గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ)**



మండల కేంద్రమైన వాకాడులోని పలు సమస్యలపై స్థానిక న్యాయవాది గాయం అనిల్ కుమార్ తో కలిసి స్థానిక నాయకులు జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి ,బ్యారేజ్ ను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను న్యాయవాది అనిల్ కుమార్ స్థానికులు కలిసి వినతి పత్రం అందజేస్తూ వాకాడు హరిజనవాడలోని డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, చెత్తాచెదారం మురికి కాలు లేని ఉండి విషపూరిత దోమలు ఉన్నాయని రానున్న వర్షాకాలం సీజన్లో అనేక వ్యాధులు సంభవించే అవకాశం ఉందని తెలియజేశారు, సంబంధించిన అధికారులు పట్టించుకోవడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు, అదేవిధంగా ఆర్టిసి బస్టాండు, దళితవాడ పక్కనే ఉన్న గ్రౌండ్ నుండి విషపూరితమైన పాములు, తేలులు డ్రైనేజీ కాలువకుండా ఇళ్లల్లోకి వస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ స్పందించి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని న్యాయవాది అనిల్ కుమార్ కు స్థానికులకు భరోసా ఇచ్చారు. తిరుపతి జిల్లా కలెక్టర్ వెంట గూడూరు సబ్ కలెక్టర్ రాఘువేంద్ర మీనా, అధికారులు తదితరులు ఉన్నారు.

## రాజనాల బండ హుండీ ద్వారా రూ 4.13 లక్షల ఆదాయం



**చౌడేపల్లి ఆగస్టు 21(ప్రజా ప్రతిభ)**

సత్య ప్రమాణాలకు పేరుగాంచిన రాజనాల బండ హుండీ ద్వారా రూ 413240 ఆదాయంగా సమకూరినట్లు ఆలయ సూపరిండెండెంట్ నాగేంద్రప్రసాద్ తెలిపారు ఇటీవల రాజనాల బండపై శ్రావణ మాసం నాల్గవ శనివారం సందర్భంగా జరిగిన తిరుణాల సందర్భంగా ఆలయంలో హుండీ ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో టిటిడి జూనియర్ అసిస్టెంట్ శ్రీ హర్ష టెంపుల్ ఇన్స్పెక్టర్ భాను ప్రకాష్ పుంగనూరు టెంపుల్ ఇన్స్పెక్టర్ కృష్ణమూర్తి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## వెంకటగిరిలో వైష్ణవి డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**వెంకటగిరి, ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

2025 మార్చ్ నెలలో జరిగిన 4వ సెమిస్టర్ డిగ్రీ పరీక్షా ఫలితాలలో వైష్ణవి డిగ్రీ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు బి. కాం. కంప్యూటర్ అప్లికేషన్ గ్రూప్ లో వెంకటగిరి టౌన్ ఫస్ట్, సెకండ్, థర్డ్ మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించా రని కళాశాల కరెస్పాండంట్ వి. శ్రీహరి నాయుడు, ప్రిన్సిపాల్ కె. హరినాధ్ రెడ్డి తెలిపారు. అలాగే బి. ఎస్సి కంప్యూటర్ సైన్సులో టౌన్ సెకండ్ తమ విద్యార్థులు తెచ్చుకోవటం హర్ష నియమన్నారు. ఇంత మంచి ఫలితాలను సాధించిన విద్యార్థిని, విద్యార్థులుకు అభినందనలు,వారి తల్లిదండ్రులకు, మరియు సమిష్టిగా కృషి చేసిన కళాశాల అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## పి. ఏ. సి. యస్ నూతన భవనం ప్రారంభించిన ఎ మ్మెల్యే కురుగొండ్ల..



**వెంకటగిరి, ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

డక్కిలి మండలం వెంబులూరు పంచాయతీ, కమ్మపల్లి గ్రామము, మాధవయ్యపాలెం నందు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము నూతన భవనమును గురువారం వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ, ఎన్. డి. సి. సి. సీ.బీ చైర్మన్ మెట్టుకూరు ధనంజయ రెడ్డి, డి. సి. యం. ఎస్ చైర్మన్ గంగోడు నాగేశ్వరరావు , నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ ఎస్. ఎస్. ఆర్ నాయుడు కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాధవయపాలెం పి. ఏ. సి. ఎస్ అధ్యక్షులు ఏలేశ్వరం రామచంద్రయ్య నాయుడు, మండల అధ్యక్షులు పొలంరెడ్డి కోటేశ్వర రెడ్డి,వెంకటగిరి ఏ. యం. సి చైర్మన్ మురుగ, మండలములోని పి. ఏ. సి. ఎస్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జీ, యూనిట్ ఇంచార్జీలు, సీనియర్ నాయకులు, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, మండల కమిటీ సభ్యులు, జనసేన పి. ఓ. కమిటీ సభ్యులు, తెలుగుదేశం జనసేన బీజేపీ కార్యకర్తలు నాయకులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వీఆర్వో పొంగూరు కృష్ణ మోహన్ రెడ్డికి నేదురుమల్లి ఘన నివాళులు

**వాకాడు ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ )**

వాకాడు మండలం బాలిరెడ్డిపాలెం గ్రామపంచాయతీకి చెందిన సీనియర్ వైయస్సార్సీపి నాయకులు కొడవలూరు భక్తవత్సల రెడ్డి మామ మాజీ విఆర్ఓ కీ :శే పొంగూరు కృష్ణమోహన్ రెడ్డి ఉత్తరక్రియలు వారి స్వగ్రామం బాలిరెడ్డిపాలెం లో ఏర్పాటు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి పొంగూరు కృష్ణమోహన్ రెడ్డి నివాసంకి వెల్లి వారి ఉత్తరక్రియలలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించినారు. అనంతరం భక్తవత్సల రెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు.వారి వెంట వాకాడు, కోట మండల నాయకులు, కార్యకర్తలు,ఉన్నారు...



## ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ని పరామర్శ

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు



**గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):**

ఉమ్మడి నెల్లూరు జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ తండ్రి మేరిగ ఆనందరావు ఇటీవల మృతి చెందిన విషయం విదితమే..గురువారం ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ను ఆయన నివాసంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పార్టీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాజీ మంత్రి రీజినల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామకుమార్ రెడ్డి,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయకర్త ఆనం విజయ్ కుమార్ రెడ్డి,మేరిగ మురళీధర్ నివాసానికి చేరుకొని ఆనందరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..అనంతరం వారి కుటుంబ సభ్యులుకు ప్రగాఢ సానుభూతి తెలిపారు..ఈ కార్యక్రమంలో వెంకటగిరి, గూడూరు నియోజకవర్గంలో ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీ కొన్న కారు యువకుడు మృతి

**చౌడేపల్లి ఆగస్టు 21(ప్రజా ప్రతిభ)**



రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం చౌడేపల్లి మండలంలో చోటుచేసుకుంది చౌడేపల్లి బోయకొండ ప్రధాన రహదారిలో చౌడేపల్లి వైపు వస్తున్న టు వీలర్ ను బోయకొండ వైపు వెళ్తున్న కారు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో ఢీకొన్నది ఈ ప్రమాదంలో మర్రిమాకులపల్లికి చెందిన చక్రపాణి 28 తీవ్ర గాయాల పాలయ్యాడు అదే వాహనంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇక్కడ అతని ఆరోగ్య పరిస్థితి విషమించడంతో పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి సిఫార్సు చేశారు అయితే ఆలోపే మార్గమధ్యంలో చక్రపాణి మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## కలెక్టర్ అదేశాలమేరకు ఉచిత వైద్య శిబిరం



**పెద్దపంజాణి ఆగస్టు 21(ప్రజాప్రతిభ).**

పెద్దపంజాణి మండలంలోని కోగిలేరు ఎస్టీ కాలనీ నందు కలెక్టర్ ఆదేశముల మేరకు మెడికల్ క్యాంపు సర్పంచ్ ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది.ఈ మెడికల్ క్యాంపు నందు రక్త పరీక్షలు, ఈసీజీ, మహిళలకు సంబంధించిన పరీక్షలు మరియు చిన్నపిల్లలకి సంబంధించిన టెస్టులు కూడా చేయడం జరిగినది.ఈ కార్యక్రమము డాక్టర్ మాధవి రాధాకృష్ణ ఎం పి హెచ్ ఎస్, ఎమ్ ల్ బి మాధవి, కావ్య, ల్యాబ్ టెక్నీషియన్ కుసుమకుమారి, ఎంపీహెచ్ఏ నాగార్జున, వెంకటరమణ, సుజాత, ఆశా వర్కర్లు లలిత, అమృత 104 డిఈఓ ప్రవీణ్ కుమార్ ఎంఆర్ ఒ హనుమంతు, డి వై ఎంపీడీఓ శారదా దేవి, సచివాలయం ఉద్యోగస్తులు అందరి ఆధ్వర్యంలో నిర్వహించడం అయినది మరియు ఈ కార్యక్రమమునకు సర్పంచి రమేష్ బాబు, టిడిపి నాయకులు మురహరిరెడ్డి, చెంగారెడ్డి, మాజీ సర్పంచి శివయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమము నిర్వహించడం అయినది.

## కొత్తపేటలో మహిళల ఆనందోత్సాహం

## ఉచిత బస్సు ప్రయాణంపై హర్షం



**పులిచెర్ల, ఆగస్టు 21(ప్రజా ప్రతిభ)**

పులిచెర్ల మండలం, కొత్తపేట లోరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న శ్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నిర్ణయంపై కొత్తపేట ప్రాంత మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకం ద్వారా మహిళలు ఏపీ ఎస్ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించే సౌకర్యం పొందుతున్నారు. అదేవిధంగా ఈరోజు నుంచి మహిళలకు తిరుమల దివ్యక్షేత్రానికి కూడా ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం స్థానికంగా మరింత సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంలో కొత్తపేట సర్కిల్లో నాయకులు సమావేశమై మాట్లాడుతూ, “మహిళల ఆర్థిక భారం తగ్గిస్తూ, వారికి సౌకర్యవంతమైన ప్రయాణం కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ పెద్ద నిర్ణయం. ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల మహిళలు కూడా సమాజంలో మరింత ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలుగుతారు” అని పేర్కొన్నారు. తెలుగుదేశం నాయకులు ఈ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, “పేద, మధ్యతరగతి మహిళలకు ఈ పథకం నిజంగా వరప్రసాదం. ముఖ్యంగా తిరుమలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల అనేక కుటుంబాలు ఆర్థిక భారం లేకుండా భక్తి యాత్ర చేయగలుగుతున్నారు” అని హర్షం వ్యక్తం చేశారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## వెంకటగిరిలో చీటీల కలకలం..

### న్యాయం చేయాలనీ పోలీసులను ఆశ్రయించిన బాధితులు...



వెంకటగిరి, ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):

వెంకటగిరి పట్టణంలోని 4 వార్డుకు చెందిన ఆరూరు వెంకటేశ్వర్లు. భార్య రాజమ్మ. సుమారు మూడు కోట్లకు పైగా చీటీల డబ్బులతో కూడాయించారని, 30 మంది బాధితులు గురువారం వెంకటగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై వెంకటగిరి ఎస్సై ఏడుకొండలు మీడియాతో మాట్లాడుతూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వారికోసం నిఘా ఉంచామని తెలిపారు. బాధితులు మీడియాతో మాట్లాడుతూ గత కొంత కాలంగా తమకు రావాల్సిన డబ్బులను అడుగుతుంటే వాయిదాలు వేస్తూ వచ్చారని, వారిపై అనుమానం వచ్చి వెంకటగిరి పోలీసులను ఆశ్రయించామని తెలిపారు. దాదాపు మూడు కోట్ల రూపాయలతో వారు ఉడాయించినట్లు బాధితులు తెలిపారు.

## వైసీపీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన వాకాడు వైసిపి నాయకులు పెళ్లూరు కోటి రెడ్డి



వాకాడు ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ )

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు పార్టీ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి గారిని ఈరోజు అనగా గురువారం రాపూరు లోని ఒక పరామర్శ కార్యక్రమంలో వాకాడు మండలానికి చెందిన వాకాడు మండల బూత్ కన్వీనర్ మరియు వైసిపి సీనియర్ నాయకులు పెళ్లూరు కోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో వాకాడు మండలానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పార్టీ అధిష్టానం సూచనలను పక్కాగా పాటిస్తూ పార్టీ నిర్దేశించిన కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు క్షేత్ర స్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఇన్చార్జి పల్లంపర్తి లోక కళ్యాణ్ రెడ్డి, వైసీపీ బీసీ నాయకులు పాకం భాస్కర్, కరుణాకర్ రెడ్డి, పుట్ట నాగరాజు,శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## దువ్వూరు భాస్కర్ రెడ్డి రెడ్డిని పరామర్శించిన.... నేదురుమల్లి రాం కుమార్ రెడ్డి



వాకాడు ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ )

వాకాడు మండలం కల్లూరు గ్రామపంచాయతీ సర్పంచ్, వైయస్సార్సీపి నాయకులు దువ్వూరు భాస్కర్ రెడ్డి రెడ్డి గారి అల్లుడు వాకాటి ప్రవీణ్ రెడ్డి గతవారం మరణించినారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి అనంతరం భాస్కర్ రెడ్డి గారిని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. వారి వెంట వాకాడు, కోట మండల నాయకులు, కార్యకర్తలు, ఉన్నారు...

### స్వర్ణముఖి బ్యారేజిని పరిశీలించిన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఎస్

గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):

ఆస్పత్రికి చికిత్స కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ వాకాడు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా తో కలిసి ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ వాకాడు లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని కొత్త ఎక్సరే యూనిట్ ను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆస్పత్రికి చికిత్స కోసం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని తెలిపారు. వివిధ విభాగాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి, అక్కడి సౌకర్యాలు, వైద్య సేవలను గురించి తెలుసుకున్నారు. స్వయంగా రోగులతో ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపర్డెంట్ డా. రోహిత్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.స్వర్ణముఖి బ్యారేజిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వాకాడు మండలం లోని స్వర్ణముఖి బ్యారేజ్ ను గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఇరిగేషన్ ఎస్ ఈ రాధాకృష్ణ, ఈ ఈ బాబు తో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరంజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని గూడూరు నియోజకవర్గం లో గల స్వర్ణముఖి నది మీద ఉన్నటువంటి స్వర్ణముఖి డైవర్షన్ బ్యారేజ్ ను ,ఎస్ ఈ బ్యారేజ్ డీ.ఈ లు , గూడూరు సబ్ కలెక్టర్ తో కలిసి సందర్శించడం జరిగిందన్నారు.ఈ బ్యారేజ్ ను 2005 లో నిర్మించడం జరిగిందని సుమారు 20 సంవత్సరాల నుండి తీర ప్రాంతానికి దగ్గరగా ఉన్నందున చాలావరకు రోజువారి నిర్వహణ లోపించడంతో గత కొన్ని సంవత్సరాలుగా వరద ముంపు నిర్వహణ లేకపోవడం వల్ల అదే విధంగా ఇక్కడున్న వాతావరణ పరిస్థితుల వల్ల చాలా వరకు బ్యారేజ్ లో ఉన్నటువంటి ఇనుప పరికరాలు అన్ని కూడా త్రుప్పు పట్టడం వల్ల రెగ్యులర్ ఆయిల్, గ్రీసింగ్ చేయకపోవడం వల్ల చాలా ఇబ్బందులు అయితే ఉన్నాయని అన్నారు. దీని కింద ఆయకట్టు



సుమారుగా కోటా, వాకాడు మండలాలలో ఉన్నాయని వాకాడు మండలంలో 9500 ఎకరాలు, కోట మండలంలో 300 ఎకరాలు మొత్తంగా 10 వేల ఎకరాలు దీని కింద ఆయకట్టు ఉందని అన్నారు. 10 కాస్క్యాడింగ్ చెరువుల ద్వారా ఈ ఆయకట్టు కు నీటిని సప్లై చేస్తున్నామని అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా తెలుగు గంగ నీరు కూడా బ్యారేజ్ లోనికి వదిలి ఖరీఫ్ పంటకు కూడా వచ్చేల చేస్తూ తద్వారా ఈ ఆయకట్టు కింద ఉన్న రైతులందరికీ సారవంతమైన నేలలు ఉన్నందున కూడా రెండు పంటలు ఖరీఫ్, రబీ లు వచ్చే విధంగా చర్యలు తీసుకు వస్తున్నామన్నారు. ఈ బ్యారేజ్ మరమ్మతులకు 3 కోట్లు అవసరమని అన్నారు. సంవత్సరానికి 10 నుండి 12 లక్షలు నిర్వహణ కు ఖర్చువుతుందని దీని జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. మరమ్మత్తులకు అవసరమైన 3 కోట్లను ప్రభుత్వానికి నివేదించామని వచ్చే సంవత్సరంలోపు పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయకట్టు కింద 10 వేల ఎకరాలు ఉంది కనుక రైతులు ఆందోళన చెందకుండా ఆయకట్టును పరిరక్షించడానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఇరిగేషన్ ఎస్.ఈ , రైతులు ఫ్లడ్ బ్యాంక్ కూడా చాల వరకు కోతలకు గురైందని తమ దృష్టికి తీసుకొచ్చారని ప్రభుత్వానికి నివేదించామని అన్నారు.

## పలు సమస్యలపై కలెక్టర్ కు వినతి



వాకాడు ఆగస్టు 21 (ప్రజా ప్రతిభ )

వాకాడు మండల కేంద్రమైన వాకాడులోని పలు సమస్యలపై స్థానిక న్యాయవాది గాయం అనిల్ కుమార్ తో స్థానికులు కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ కు వినతి పత్రం అందజేశారు. గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి బ్యారేజ్ ను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను న్యాయవాది అనిల్ కుమార్ స్థానికులు కలిసి వినతి పత్రం అందజేస్తూ వాకాడు హరిజనవాడలోని డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, చెత్తాచెదారం మురికి కాలు లేని ఉండి విషపూరిత దోమలు ఉన్నాయని రానున్న వర్షాకాలం సీజన్లో అనేక వ్యాధులు సంభవించే అవకాశం ఉందని తెలియజేశారు, సంబంధించిన అధికారులు పట్టించుకోవడంలేదని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు, అదేవిధంగా ఆర్టిసి బస్టాండు, దళితవాడ పక్కనే ఉన్న గ్రౌండ్ నుండి విషపూరితమైన పాములు, తేలులు డ్రైనేజీ కాలువకుండా ఇళ్లల్లోకి వస్తున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ స్పందించి సంబంధించిన అధికారులపై చర్యలు తీసుకుంటామని న్యాయవాది అనిల్ కుమార్ కు స్థానికులకు భరోసా ఇచ్చారు.

## జట్. పి. ట్. సి కలిమిలి రాజేశ్వరికి నాయకులు ఘన నివాళి

వెంకటగిరి, ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):

వెంకటగిరి వైసీపీ నాయకుడు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి సతీమణి, డక్కిలి జట్. పి. టీ. సి కలిమిలి రాజేశ్వరి ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా వారి స్వగ్రామం డక్కిలి మండలం చాపల పల్లి లో గురువారం ఆమె ఉత్తర క్రియలు జరిగాయి. ఈ కార్యక్రమం లో వైసీపీ స్టేట్ కో-ఆర్డినేటర్ సజ్జల





రామకృష్ణ రెడ్డి,మాజీ డిప్యూటీ సి. యం. నారాయణ స్వామి, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మాజీ జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పెర్నీటి శ్యాం ప్రసాద్ రెడ్డి, వైసీపీ నాయకులు డాక్టర్ బోలిగల మస్తాన్ యాదవ్ పాల్గొని ఘన నివాళులు అర్పించారు.కలిమిలి రాంప్రసాద్ రెడ్డిని పరామర్శించారు.

## ప్రభుత్వ అధికారులపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం



వాకాడు ఆగస్టు 21 ప్రజా ప్రతిభ )

తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ గురువారం వాకాడు స్వర్ణముఖి బ్యారేజ్ మరియు ప్రభుత్వ నూతన వైద్యశాలను సందర్శించారు. స్వర్ణముఖి బ్యారేజ్ నందు అధికారులతో వీక్షించే సమయంలో జర్నలిస్టులు వాకాడులో ఉన్నటువంటి వివిధ స్థితిగతులను జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. ముఖ్యంగా వాకాడు గ్రామమునందు అధికారుల పారిశుద్ధ్య లోపాలను, వరదలు సంభవించి వర్షాలకు తెగిపోయిన పొర్లు కట్టల బాగు చేసే ప్రభుత్వ నిధుల పనుల వైఫల్యాలను క్షుణ్ణంగా వివరించారు. అలాగే వాకాడు మండలంలో విపరీతంగా బెల్ట్ షాపులు తయారై మద్యం విపరీతంగా ఏరులై పారుతూ ఉన్న విషయాన్ని ప్రస్తావించారు. వాకాడు మండలంలోని మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ డిపార్ట్మెంట్ల వైఫల్యాల లోపాల వలన పంట పొలాలకు సంబంధించిన చెరువుల్లోని మట్టిని తీసి వ్యాపారాలకు ఉపయోగిస్తున్నారు అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ కు క్షుణ్ణంగా వివరించారు. మండలంలో జర్నలిస్టులు వివరించిన లోపాలను క్షుణ్ణంగా తీసుకొని ప్రతి ఒక్క సమస్య మీద అధికారులను దృష్టి సారించమని అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. త్వరలోనే వాకాడు మండలంలో జరుగుతున్నటువంటి అనేక శాఖల అవినీతిని కట్టుదిట్టం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆంధ్రప్రదేశ్ టాక్స్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా కోట సునీల్ కుమార్

గూడూరు ఆగస్టు 21(ప్రజా ప్రతిభ):



ఏపీ టాక్స్ బార్ అసోసియేషన్ ఈరోజు వర్చువల్ ద్వారా నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశం లో భాగంగా గూడూరు కు చెందిన కోట సునీల్ కుమార్ అడ్వకేట్ ని ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది. పలువురు కోట సునీల్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

## 82 వేలకు సెన్సెక్స్..

**వరుసగా నాలుగో రోజూ లాభాలే..**



**ముంబై:** భారత ఆర్థిక వ్యవస్థ బలంగా, స్థిరంగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన ప్రకటన మదుపర్లలో ఆత్మవిశ్వాసం నింపింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా దేశీయ సూచీలు లాభాల బాటలోనే పయనించాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా లాభాల్లోనే పయనించాయి.

భారత ఆర్థిక వ్యవస్థ బలంగా, స్థిరంగా ఉందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా చేసిన ప్రకటన మదుపర్లలో ఆత్మవిశ్వాసం నింపింది. దీంతో వరుసగా నాలుగో రోజు కూడా దేశీయ సూచీలు లాభాల బాటలోనే పయనించాయి. ఉదయం లాభాలతో ప్రారంభమైన సూచీలు రోజంతా లాభాల్లోనే పయనించాయి. అంతర్జాతీయంగా సానుకూలాంశాలు కూడా కలిసి రావడంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా నాలుగో రోజు కూడా లాభాలను ఆర్జించాయి.

బుధవారం ముగింపు (81, 857)తో పోల్చుకుంటే గురువారం ఉదయం 350 పాయింట్లకు పైగా లాభంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. గురువారం సెన్సెక్స్ 81, 921-82,231 మధ్యలో శ్రేణి కదలాడింది. చివరకు సెన్సెక్స్ 142 పాయింట్ల లాభంతో 80, 000 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 33 పాయింట్ల లాభంతో 25, 083 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్‌లో పీజీ ఎలక్ట్రోప్లాస్ట్, మ్యాన్‌కైండ్ ఫార్మా, సిప్లా, ఏబీ క్యాపిటల్, టిటాగర్ షేర్లు లాభాలను ఆర్జించాయి. బీఎస్ఈ లిమిటెడ్, ఏంజెల్ వన్, ఎమ్‌సీఎక్స్ ఇండియా, డాబర్ ఇండియా, వోడాఫోన్ ఐడియా షేర్లు నష్టాల బాటలో నడిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 221 పాయింట్లు కోల్పోయింది. బ్యాంక్ నిఫ్టీ 56 పాయింట్లు ఆర్జించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 87.27గా ఉంది.

## బెంగళూరులో యాపిల్ తొలి రిటైల్ స్టోర్ ఓపెనింగ్‌కి ముహూర్తం ఖరారు..



**బెంగళూరు:** దిగ్గజ టెక్ కంపెనీ యాపిల్ భారత్‌లో తన కార్యకలాపాలు మరింతగా విస్తరిస్తోంది. ఐ-ఫోన్లు, ఇతర ఉత్పత్తులకు భారత్ బెస్ట్ మార్కెట్‌గా నిలిచిన నేపథ్యంలో ఇండియాలో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోంది. ఇక ఢిల్లీ, ముంబైలో రిటైల్ స్టోర్లను తెరిచిన సంస్థ.. ఇప్పుడు మూడో స్టోర్‌ను బెంగళూరు లో ఓపెన్ చేసేందుకు సిద్ధమైంది. ఇందుకోసం ముహూర్తం కూడా ఖరారు చేసింది. వచ్చే నెల అంటే సెప్టెంబర్ 2వ తేదీన బెంగళూరులో తొలి రిటైల్ స్టోర్‌ను ప్రారంభించనున్నట్లు యాపిల్ తాజాగా ప్రకటించింది. ఈ స్టోర్ బెంగళూరులోని ఫీనిక్స్ మాల్‌లో ఉంది.

### యాపిల్ కళ్లు చెదిరే డీల్..

భారత్‌లో తయారీ, విక్రయ కార్యకలాపాల్ని వేగంగా విస్తరిస్తోన్న యాపిల్ సంస్థ.. బెంగళూరులో భారీ ఆఫీస్ స్పేస్‌ను లీజుకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. రియల్ ఎస్టేట్ అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ ప్రకారం.. బెంగళూరు లో ఎంబసీ జెనిత్ భవనంలో 2.7 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలాన్ని అద్దెకు తీసుకుంది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ ఎంబసీ గ్రూప్‌కు చెందిన కమర్షియల్ ప్రాజెక్టు ఎంబసీ జెనిత్‌లోని ఆ కార్యాలయ స్థలం కోసం 10 ఏళ్ల కాలానికి యాపిల్ సంస్థ డీల్ కుదుర్చుకుంది.

9 అంతస్తుల్లో (5 నుంచి 13వ అంతస్తు వరకు) విస్తరించి ఉన్న ఈ ఆఫీస్ స్పేస్ కోసం యాపిల్ సంస్థ నెలకు రూ.6.3 కోట్ల అద్దె చెల్లించనుంది. ఏడాదికి 4.5 శాతం చొప్పున అద్దె పెంపుతో పార్కింగ్, మెయింటెనెన్స్ చార్జీలతో కలిపిమొత్తం ఈ పదేళ్లలో సంస్థ రూ.1,000 కోట్లను అద్దెగా చెల్లించేందుకు ఒప్పందం చేసుకుంది. 2025 ఏప్రిల్ 3 నుంచి ఈ లీజు అమల్లోకి వచ్చింది. ఈ లీజు ఒప్పందంలో భాగంగా యాపిల్ రూ.31.57 కోట్లు డిపాజిట్ కూడా చేసింది. కాగా, 2024-25 ఆర్థిక సంవత్సరంలో మన దేశం నుంచి అతి పెద్ద మొబైల్ ఫోన్ల ఎగుమతిదారుగా యాపిల్ నిలిచిన విషయం తెలిసిందే. సుమారు రూ.1.5 లక్షల కోట్ల విలువైన ఫోన్లను ఎగుమతి చేసింది.

## ఈపీఎఫ్‌వో చరిత్రలో సరికొత్త ఘనత..

**జూన్‌లో అదిరే రికార్డ్ నమోదు..**




**న్యూఢిల్లీ:** దేశంలో ఉద్యోగాల కల్పన రికార్డు స్థాయిలో పెరిగింది. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన తాజా డేటా ప్రకారం.. జూన్ నెలలో 2.18 మిలియన్ల ఉద్యోగులు కొత్తగా యాడ్ అయ్యారు. ఇది ఏప్రిల్ 2018లో పే-రోల్ డేటా ట్రాకింగ్ ప్రారంభమైనప్పటి నుండి నమోదైన అత్యధిక సంఖ్య అని కార్మిక -ఉపాధి మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది మే 2025లో నమోదైన 2.01 మిలియన్ల ఉద్యోగుల కంటే 8.9శాతం ఎక్కువ. గత ఏడాది జూన్ 2024తో పోలిస్తే ఈ ఏడాది జూన్‌లో ఉద్యోగుల చేరిక 12.9 శాతం పెరిగింది. జూన్ 2025లో దాదాపు 1.06 మిలియన్ల కొత్త ఉద్యోగులు పీఎఫ్‌లో నమోదు చేసుకున్నారు. ఇది మే నెలతో పోలిస్తే 12.6శాతం అధికం. ఈ పెరుగుదలకు ఉద్యోగ అవకాశాలు, ఉద్యోగుల ప్రయోజనాలపై అవగాహన పెరగడం, ఈపీఎఫ్‌వో కార్యక్రమాలు కారణమని మంత్రిత్వ శాఖ తెలిపింది.

### యువత, మహిళలకు మెరుగైన అవకాశాలు

యువతలో వృద్ధి: జూన్‌లో చేరిన కొత్త సభ్యులలో 60.2శాతం మంది (0.64 మిలియన్లు) 18-25 సంవత్సరాల వయస్సు గలవారు. ఇది మే నెలతో పోలిస్తే 14.1శాతం అధికం. వ్యవస్థీకృత శ్రామిక శక్తిలోకి ప్రవేశిస్తున్న చాలామంది యువత, ముఖ్యంగా మొదటిసారి ఉద్యోగార్థులు ఉన్నారని ఇది సూచిస్తుంది.

**మహిళా సభ్యులు:** జూన్ నెలలో 4.7 లక్షల మంది మహిళా సభ్యులు, 3.0 లక్షల మంది కొత్త మహిళా సభ్యులు ఈపీఎఫ్‌వోలో చేరారు. ఇది జూన్ 2024తో పోలిస్తే 10.3శాతం, కొత్త సభ్యుల చేరిక 1.34శాతం పెరిగినట్లు సూచిస్తుంది. మహిళా సభ్యుల చేరికలో పెరుగుదల మరింత కలుపుకొని, వైవిధ్యభరితమైన శ్రామిక శక్తి వైపు మార్పును సూచిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# ఆసియా కప్‌లో ఆడేందుకు భారత జట్టుకు గ్రీన్ సిగ్నల్..!

**మల్టీ నేషనల్ టోర్నీలు అడ్డుకోబోమన్న క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలు..!**

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు వచ్చే నెలలో ఆసియా కప్‌లో పాల్గొననున్నది. ఈ మ్యాచ్‌లో పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌ను టీమిండియా ఆడుతుందా? లేదా? అన్న అనుమానాలున్నాయి. అయితే, తాజాగా బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. భారత జట్టును ఆసియా కప్‌లో పాల్గొనకుండా కేంద్ర ప్రభుత్వం ఆపదంటూ క్రీడల మంత్రిత్వశాఖ వర్గాలను ఉటంకిస్తూ పీటీఐ కథనం పేర్కొంది. ఇప్పటికే భారత్, పాకిస్తాన్ మధ్య ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని, ఆసియా కప్ వంటి టోర్నమెంట్లలో జట్లు ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వశాఖ వర్గాలు పేర్కొన్నట్లుగా నివేదిక






తెలిపింది. ఆసియా కప్ సెప్టెంబర్ 9న మొదలు కానున్నది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో మ్యాచ్ ఆడనున్నది. పాక్‌తో మ్యాచ్‌పై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని గుర్తు చేస్తూ అమాయక పర్యాటకుల ప్రాణాలు తీశారని.. ఉగ్రవాదులకు మద్దతు ఇచ్చే దేశంతో క్రికెట్ ఏంటని పలువురు మండిపడుతున్నారు. ఆసియా కప్‌ను బహిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

భారత్-పాకిస్తాన్ మధ్య ఇప్పటికే ద్వైపాక్షిక మ్యాచ్‌లు జరుగడం లేదని.. మల్టీ నేషనల్ టోర్నీల్లో ఆడకుండా ఆపలేమని క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతర్జాతీయ కార్యకలాపాలకు సంబంధించి పాకిస్తాన్‌తో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఓ విధానం అమలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు స్పష్టం చేశాయి. పాకిస్తాన్‌తో పాల్గొనే క్రీడా కార్యకమాలపై భారతదేశ విధానం.. ఆ దేశంతో వ్యవహరించే మొత్తం విధానాన్ని ప్రతిబింబిస్తుందని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. 'ఒక దేశంలోని ద్వైపాక్షిక క్రీడా కార్యక్రమాల విషయానికి వస్తే.. భారత జట్లు పాకిస్తాన్‌లో జరిగే పోటీల్లో పాల్గొనవు.. పాకిస్తాన్ జట్లను భారత్‌లో ఆడేందుకు అనుమతించమని.. అయితే, మల్టీ నేషనల్ టోర్నీలు మాత్రం ప్రభావితం కావు. ఆసియా కప్ మల్టీ నేషనల్ టోర్నీ కాబట్టి భారత క్రికెట్ జట్టును మేం అడ్డుకోం. కానీ, పాకిస్తాన్ భారత గడ్డపై ద్వైపాక్షిక మ్యాచులు ఆడటానికి అనుమతించం. కానీ, ఒలింపిక్ చార్టర్‌కు కట్టుబడి ఉన్నందున మల్టీ నేషనల్ టోర్నమెంట్‌లలో ఆడకుండా వారిని ఆపం' అని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి.

ఆసియా కప్ ఈ ఏడాది టీ20 ఫార్మాట్‌లో జరుగనున్నది. ఈ టోర్నీకి యూఏఈ వేదికగా జరుగనున్నది. భారత్, పాకిస్తాన్ ఒకే గ్రూపులో ఉన్న విషయం తెలిసిందే. వాస్తవానికి ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. టోర్నీ బీసీసీఐ నిర్వహించనుండగా.. యూఏసీ వేదికగా నిర్వహించనున్నారు. ఆఫ్ఘనిస్తాన్, హాంకాంగ్, యూఏఈ, బంగ్లాదేశ్, శ్రీలంక, ఒమన్ జట్లు కూడా ఈ టోర్నమెంట్‌లో ఆడుతున్నాయి.

అయితే, ఉగ్రవాదం, ఆపరేషన్ సిందూర్ సంఘటనల నేపథ్యంలో మ్యాచ్‌పై పలు పార్టీల నేతలతో పాటు పలువురు అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆసియా కప్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ఇటీవల భారత క్రికెటర్లు వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ లో పాకిస్తాన్‌తో ఆడటానికి నిరాకరించిన విషయం తెలిసిందే. హర్భజన్ సింగ్, కేదార్ జాదవ్ వంటి చాలా మంది మాజీ క్రికెటర్లు ఆసియా కప్‌లో పాకిస్తాన్‌తో ఆడవద్దని విజ్ఞప్తి చేశారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత రెండు చిరకాల ప్రత్యర్థులు పోటీపడడం ఇదే మొదటిసారి. ఆసియా కప్‌లో భారత్-పాకిస్తాన్ జట్లు మూడుసార్లు పోటీపడే అవకాశం ఉంది. గ్రూప్ దశ తర్వాత, రెండు జట్లు సూపర్ ఫోర్ దశలో, ఫైనల్‌లో కూడా తలపడే అవకాశాలు ఉన్నాయి. ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. భారత జట్టు సెప్టెంబర్ 10న యుఏఈతో జరిగే ఆసియా కప్‌లో తన తొలి మ్యాచ్‌ను ఆడుతుంది. సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో ఆడుతుంది, గ్రూప్ దశలో తన చివరి మ్యాచ్ సెప్టెంబర్ 19న ఒమన్‌తో జరుగుతుంది.

## ముంబయి జట్టుకు షాక్..

**కెప్టెన్సీకి అజింక్య రహానే గుడ్ బై..!**

**ముంబై:** సుదీర్ఘమైన దేశవాళీ క్రికెట్ సీజన్ ప్రారంభానికి ముందు ముంబయి క్రికెట్ జట్టుతో పాటు అభిమానులకు షాక్ తగిలింది. సీనియర్ బ్యాట్స్‌మెన్ అజింక్య రహానే కెప్టెన్సీకి రాజీనామా చేశాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు. జట్టు కొత్త నాయకత్వాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇదే సమయం మంచి సమయమని పేర్కొన్నాడు. ముంబయి జట్టుకు నాయకత్వం వహించడం, టోర్నమెంట్ గెలువడం తనకు చాలా గౌరవమని పేర్కొన్నాడు. ఇప్పుడు కొత్త దేశవాళి సీజన్ ప్రారంభం కానుందని.. కొత్త బాధ్యతల కోసం.. కొత్త కెప్టెన్సీని సిద్ధం చేయడం అవసరమని తాను భావిస్తున్నానని.. ఈ మేరకు కెప్టెన్సీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. తాను బ్యాట్స్‌మెన్‌గా పూర్తిగా కట్టుబడి ఉంటానని.. తాజా ట్రోఫీని గెలిచే లక్ష్యంతో మంబయి తరఫున ఆడటాన్ని కొనసాగిస్తానని పేర్కొన్నారు.

రహానే కెప్టెన్సీలో ముంబయి దేశీయ క్రికెట్‌లో స్థిరత్వం సాధించడంతో పాటు విజేతగా నిలిచింది. రహానే నాయకత్వంలో ముంబయి 2023-24 సీజన్‌లో రంజీ ట్రోఫీని గెలిచింది. 2024-25లో ఇరానీ కప్, 2022-23లో సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలోనూ జట్టును విజయపథంలో నడిపించాడు. ఈ విజయాలు రహానే కెప్టెన్సీని కొత్త శిఖరాలకు తీసుకెళ్లాయి. 201 ఫస్ట్-క్లాస్ మ్యాచుల్లో 14వేల కంటే ఎక్కువ పరుగులు చేసిన రహానే.. కెప్టెన్సీని వదులుకున్నా



తాను మాత్రం రిటైర్డ్ కావడం లేదని స్పష్టం చేశాడు. అన్ని ఫార్మాట్లలో బ్యాట్స్‌మన్‌గా ఆడుతూనే ఉంటానని చెప్పుకొచ్చారు. బ్యాట్స్‌మన్ పాత్రలో పూర్తి ఉత్సాహంతో, నిబద్ధతతో ఆడుతానని రహానే చెప్పాడు.

ముంబయి జట్టులో ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్, శ్రేయాస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు. వీరందరికీ నాయతక్వ లక్షణాలు ఉన్నాయి. రహానే నిర్ణయంతో రాబోయే కాలంలో జట్టుకు కొత్తగా దిశా నిర్దేశం చేస్తుందని భావిస్తున్నారు. కొత్తగా కెప్టెన్సీ రేసులో శ్రేయాస్ అయ్యర్ ముందున్నాడు. రహానే చివరిసారిగా ఐపీఎల్‌లో కోల్‌కతా తరఫున బరిలోకి దిగాడు. ఈ టోర్నీలో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేశాడు. ముంబయి కెప్టెన్సీ నుంచి తప్పుకోవాలనే నిర్ణయంతో.. రాబోయే సీజన్‌లో కేకేఆర్ అతన్ని కెప్టెన్‌గా కొనసాగిస్తుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది అక్టోబర్ 15 నుంచి కొత్త రంజీ సీజన్ మొదలు కానున్నది. ముంబయి జట్టు తన తొలి మ్యాచ్‌ను జమ్మూ కశ్మీర్‌తో ఆడనున్నది.

## బీసీసీఐ కీలక నిర్ణయం..!

**చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలం పొడిగింపు..!**

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ నియంత్రణ మండలి కీలక నిర్ణయం తీసుకున్నది. టీమిండియా చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ పదవీకాలాన్ని పొడిగించినట్లు సమాచారం. ఆయన పదవీకాలాన్ని 2026 జూన్ వరకు పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. అయితే, అగార్కర్ నేతృత్వంలో భారత్ జట్టు వరుసగా 2024 టీ20 ప్రపంచకప్, 2025 చాంపియన్స్ ట్రోఫీ వంటి ప్రతిష్టాత్మక టైటిల్స్‌ను సాధించింది. దాంతో సెలక్షన్ కమిటీపై బీసీసీఐ పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ.. అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్‌ను పొడిగించినట్లుగా పలు నివేదికలు తెలిపాయి. 'అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, జట్టులో విజయవంతమైన మార్పులు తీసుకురావడంలో సఫలమైంది. అగార్కర్ తన పదవీకాలంలో భారత జట్టును ఒక్కటి కాదు.. రెండు ప్రతిష్ఠాత్మక టైటిళ్లను గెలిపించడమే కాకుండా, టెస్టులు, టీ20 జట్లలో మార్పులను ప్రవేశపెట్టాడు' అని ఓ బీసీసీఐ అధికారి పేర్కొన్నారు. దాంతో ఈ నిర్ణయం, అగార్కర్ తన కాంట్రాక్ట్ పొడిగింపును కొన్ని నెలల క్రితమే అంగీకరించడంతో మరింత స్పష్టమైంది.

ప్రస్తుత సెలక్షన్ ప్యానెల్‌లో ఎస్ఎస్ దాస్, సుబ్రతో బెనర్జీ, అజయ్ రాత్రా, ఎస్ శరత్ సభ్యులుగా ఉన్నారు. సెప్టెంబర్‌లో జరిగే బీసీసీఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో కమిటీలో



మార్పులను చేసే అవకాశం ఉందని సమాచారం. శరత్ స్థానాన్ని భర్తీ చేసే అవకాశం ఉందని.. దాస్, బెనర్జీ స్థానాల విషయంలో సమీక్షించనున్నట్లు తెలుస్తున్నది. సమావేశం తర్వాత బోర్డు సెలక్షన్ కమిటీ సభ్యుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలుస్తున్నది. సీనియర్ మహిళా, జూనియర్ పురుషుల సెలక్షన్ కమిటీల్లోనూ మార్పులు చేయనున్నట్లు తెలుస్తున్నది. నీతు డేవిడ్, ఆరతి వైద్య, మిథు ముఖర్జీలతో కూడిన మహిళా ప్యానెల్ ఐదేళ్ల పదవీకాలం పూర్తయ్యింది. బీసీసీఐ నిబంధనల ప్రకారం. ఐదేళ్లు గరిష్ట పదవీకాలం. రాబోయే వారాల్లో కొత్త సభ్యుల కోసం దరఖాస్తులను ఆహ్వానించనున్నది.

# మమ్మల్ని గెలిపించండి..

**'చిన్నస్వామి'కి పూర్వవైభవం తీసుకొస్తాం..!**

**బెంగళూరు:** చిన్నస్వామి మైదానంలో బంతి పడి రెండు నెలలు దాటింది. తొక్కిసలాట తర్వాత న్యాయ విచారణ.. పోలీసులు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ నిరాకరించడం వంటి కారణాలతో ఈ మైదానంలో క్రికెట్ మ్యాచ్‌ల సందడే కనిపించడం లేదు. త్వరలోనే మహిళల వన్డే వరల్డ్ ఉన్నందున ఎన్‌వోసీ కోసం కర్నాటక క్రికెట్ సంఘం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తుంది. ఈ నేపథ్యంలో భారత మాజీ పేసర్ వెంకటేశ్ ప్రసాద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశడు. తొక్కిసలాట ఘటనతో అప్రతిష్టపాలైన చిన్నస్వామి స్టేడియానికి పూర్వ వైభం తీసుకొస్తానని అన్నాడు.

ప్రస్తుతం కర్నాటక క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న రఘురామ్ భట్ నేతృత్వంలోని సభ్యుల పదవీకాలం సెప్టెంబర్ 30న ముగియనుంది. దాంతో, కొత్త టీమ్ కోసం వచ్చే అక్టోబర్-నవంబర్‌లో ఎన్నికలు జరుగనున్నాయి. తొక్కిసలాటతో క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు అడ్డంకులు ఎదుర్కొంటోంది కేసీఏ. యాజమాన్యం నిర్లక్ష్యంతోనే చిన్నస్వామి స్టేడియం చిక్కుల్లో పడిందంటున్న వెంకటేశ్ ప్రసాద్ తాము పగ్గాలు చేపడితే సుపరిపాలన అందిస్తుందని హామీ ఇస్తున్నారు.

టీమిండియా తొలితరం పేసర్లలో ఒకడైన ఆయన చిన్నస్వామి ఇమేజ్ పెంచుతానని మాట ఇస్తున్నాడు. గతంలో (2013-16) నాలుగేళ్ల పాటు ఉపాధ్యక్షుడిగా పనిచేసిన ఆయన ఈసారి కేసీఏ చీఫ్‌గా సుపరిపాలన, పారదర్శకత అందించాలని భావిస్తున్నాడు. 'చిన్నస్వామి స్టేడియం క్రికెట్ మ్యాచ్‌లకు ఒక





అద్భుతమైన చోటు. దాదాపు 50 ఏళ్లుగా ఈ మైదానంలో ఎన్నో రసవత్తర పోరాటాలు జరిగాయి. అలాంటి వేదిక ఇప్పుడు బోసిపోయింది. మ్యాచ్‌ల నిర్వహణకు పోలీసుల అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఇన్నేళ్లలో ఒక్కసారి రాలేదు. ఆఖరికి సొంతగడ్డపై జరగాల్సిన మహారాజా టీ20 లీగ్ కూడా ఇతర వేదికలకు తరలిపోయింది. అందుకే.. మేము మళ్లీ ఇక్కడ అంతర్జాతీయ మ్యాచ్‌లు జరిగేలా కృషి చేస్తాం. మాపై విశ్వాసం ఉంచండి.

ఏకసభ్యకమిషన్ లేవనెత్తిన ఇంజనీరింగ్ లోపాలను సరిదిద్దడంపై దృష్టి సారిస్తాం. నేను ఇదివరకూ చెప్పినట్టు ఈ స్టేడియాన్ని 1974లో నిర్మించారు. ప్రస్తుతం 34 వేల నుంచి 35 వేల మంది ప్రేక్షకులకు మాత్రమే సీటింగ్ సామర్థ్యం ఉంది. మేము గెలిస్తే.. సీట్ల సంఖ్య పెంచుతాం. మరో 15 వేల వరకూ అంటే.. 50 వేల మంది మ్యాచ్‌ను వీక్షించేలా ఏర్పాట్లు చేస్తాం' అని వెంకటేశ్ తెలిపాడు.

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విక్టరీ పరేడ్ సందర్భంగా జూన్ 4న జరిగిన తొక్కిసలాటలో పదకొండు మంది మరణించారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం నిర్వాహకుల అజాగ్రత్తే తొక్కిసలాటకు కారణమైందని మండిపడింది. ఏకసభ్య కమిషన్ కూడా ఇదే విషయాన్ని స్పష్టం చేస్తూ.. చిన్నస్వామి స్టేడియం డిజైన్‌లో, నిర్మాణంలో లోపం ఉందని చెప్పింది. పెద్ద మ్యాచ్‌ల నిర్వహణకు ఈ స్టేడియం ఏమాత్రం పనికిరాదని కర్నాటక క్రికెట్ సంఘానికి షాకిచ్చిన విషయం తెలిసిందే.




# దర్శకత్వంలోకి నేహాశర్మ

టాకీస్: చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది నేహా శర్మ. ఈ సినిమా తర్వాత నేహా శర్మ పలు తెలుగు, హిందీ సినిమాల్లో నటించినా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేయలేకపోయాయి. అయితే నేహా శర్మ సినిమాలతో బ్రేక్ అందుకోలేకపోయినా ఏ మాత్రం నిరాశ చెందకుండా సోషల్ మీడియా ద్వారా అభిమానులతో టచ్‌లో ఉ ంటూ అందరిలో జోష్ నింపుతోంది. కాగా ఈ భామకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ఈ బ్యూటీ- ఇక డైరెక్టర్‌గా తన లక్‌ను పరీక్షించుకు నేందుకు రెడీ అవుతుంది. బాలీవుడ్ స్టార్ యాక్టర్ అజయ్ దేవ్‌గన్ నిర్మించనున్న పీరియాడిక్ క్రియేచర్ డ్రామాకు నేహాశర్మ దర్శకత్వం వహించనుందన్న వార్త ఇప్పుడు టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. ఓ లీడింగ్ ఓటీ-టీ- ప్లాట్‌ఫాం భాగస్వామ్యంతో 1945 బ్యాక్ డ్రాప్‌లో సాగే కథ నేపథ్యంలో రాబోయే సినిమాను నేహాశర్మ డైరెక్ట్ చేయనుందంటూ బీటౌన్‌లో కథనాలు రౌండప్ చేస్తున్నా యి.మరి అజయ్ దేవ్‌గన్ టీ-ం ఎలాంటి కథను రెడీ చేసిందనేది ప్రస్తుతానికి సస్పెన్స్‌లో ఉండగా.. గ్లామర్ డాళ్ నేహా శర్మ దర్శకత్వం వహిస్తుందన్న వార్తలతో సినిమాపై క్యూరియాసిటీ అమాంతం పెరిగి పోతుంది. సిద్దాంత్ చతుర్వేది, మోహిత్ రైనా లీడ్ రోల్స్‌లో నటించనున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగు తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ షురూ కానున్నట్టు- సమాచారం. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026లో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారట. ఇక హీరోయిన్‌గా సరైన బ్రేక్ అందుకోలేకపోయిన నేహాశర్మ దర్శకురాలిగా మంచి సక్సెస్ అందుకోవాలని అందరూ విష్ చేస్తున్నారు.

# విశ్వంభర మరోమారు వాయిదా

## వచ్చే ఏడాదికి మార్చినట్లు చిరు వెల్లడి



**టాకీస్:** మెగాస్టార్ చిరంజీవి హీరోగా రూపొందుతున్న చిత్రం 'విశ్వంభర' సినిమాకు వశిష్ఠ దర్శకత్వం వహిస్తుండగా, చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఇప్పటికే చాలా సార్లు వాయిదా పడింది. వాస్తవానికి 2025 సంక్రాంతికే ఈ సినిమా రిలీజ్ కావల్సి ఉన్నా సమ్మర్‌కి పోస్ట్ పోన్ చేశారు. అయితే ఇప్పటికే మూవీకి సంబంధించి విడుదలైన గ్లింప్స్ కి నెగిటివ్ రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా వి.ఎఫ్.ఎక్స్ గురించి చాలా నెగిటివ్ కామెంట్స్ వినిపించాయి. దీంతో నిర్మాతలు క్వాలిటీ- విషయంలో కాంప్రమైజ్ కాకూడదు అని భావించి మూవీని అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు. క్వాలిటీ- ఔట్‌పుట్ తోనే సినిమాని జనాల్లోకి వదలాలని భావించారు చిత్ర బృందం. కొద్ది సేపటి క్రితం యూవీ క్రియేషన్ చిన్న వీడియోని విడుదల చేయగా, ఇందులో చిరంజీవి ఆసక్తికర విషయాలు తెలియజేశారు. మూవీ ఆలస్యానికి కారణం మీకు అత్యున్నత ప్రమాణాలతో, బెస్ట్ క్వాలిటీతో మూవీని మన ముందుకు తీసుకురావాలనే చిత్ర బృందం ఇంత సమయం తీసుకుంటుందని చిరంజీవి అన్నారు. ఇది చందమామ కథలాగా సాగిపోయే అద్భుతమై కథ. చిన్న పిల్లలతో పాటు- పెద్దవాళ్లలో ఉండే చిన్న పిల్లలకి ఈ సినిమా బాగా నచ్చుతుంది అని చిరంజీవి అన్నారు. ఇక మూవీని 2026 సమ్మర్‌కి విడుదల చేయనున్నట్టు చిరంజీవి స్వయంగా చెప్పుకొచ్చారు.

మూవీ విషయానికి వస్తే.. ఈ చిత్రం భారత పురాణాల ఆధారంగా రూపొందుతున్న ఫాంటసీ యాక్షన్ అడ్వెంచర్. 'మన పురాణాల ప్రకారం మొత్తం 14 లోకాలు ఉన్నాయని చెబుతారు. యమలోకం, పాతాళం, స్వర్గం వంటి వాటి వరకు సినిమాల్లో చాలామంది చూపించారు. కానీ 'విశ్వంభర'లో ఆ 14 లోకాలకు మూలమైన 'సత్యలోకాన్ని' చూపించబోతున్నాం అని ఇటీవల దర్శకుడు చెప్పుకొచ్చారు. ఈ కథలో కథానాయకుడు ఆ లోకానికి ఎలా వెళ్తాడు? అక్కడి నుంచి కథానాయికను భూమిపైకి ఎలా తీసుకొస్తాడు? అన్న అంశం చుట్టూ సినిమా ఉ ంటుందని చెప్పాడు. ఇది ఒక రకమైన మిస్టిక్ యాత్రగా ఉంటుందని సమాచారం. ఈ సినిమా కోసం భారీ బడ్జెట్‌తో అద్భుతమైన సెట్స్ వేసి చిత్రీకరణ జరుపుతున్నట్టు- చిత్రబృందం వెల్లడించింది. ప్రతీ సన్నివేశం గొప్ప విజువల్ ఎఫెక్ట్స్‌తో కూడి ఉండేలా డిజైన్ చేస్తున్నారు. అందుకే ఇది చిరంజీవి కెరీర్‌లోనే అత్యంత విజువల్‌గా రిచ్ సినిమా అవుతుందని భావిస్తున్నారు. చిరంజీవికి జోడీగా త్రిష నటించగా, మరో కీలక పాత్రలో ఆషికా రంగనాథ్ కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నప్పటికీ, ఇది పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు- ఇతర భాషలలో కూడా విడుదల కానుంది.

# శ్రీవారిని దర్శించుకున్న నాగచైతన్య దంపతులు



**టాకీస్:** సినిమా ఇండస్ట్రీకి చెందిన నటీనటులు పెళ్లైన తర్వాత జీవిత భాగస్వాములతో కలిసి పుణ్యక్షేత్రాలు సందర్శించడం సాధారణం. అయితే, ఈ రోజు ఉదయం హీరో నాగచైతన్య తన భార్య శోభిత ధూళిపాళ్లతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. నాగచైతన్య- శోభిత జంట సామాన్య భక్తుల లాగే క్యూ లైన్‌లో నిలబడి దర్శనానికి వెళ్లారు. వీడియోలో నాగచైతన్య సంప్రదాయ పట్టు వస్త్రాలు ధరించగా, శోభిత ఎరుపు రంగు చీరలో, నుదుటిన బొట్టు, చేతులకు గాజులతో అచ్చ తెలుగింటి ఆడపిల్లలా కనిపించారు. ఆమె ధరించిన చీర, పాపిట సింధూరం చూసి నెటిజన్లు "సింప్లిసిటీకి ప్రత్యేక నిర్వచనం శోభిత" అంటూ కామెంట్లు చేస్తున్నారు.

సెలబ్రిటీలు అయినా సామాన్య భక్తుల్లాగే దర్శనానికి వెళ్లిన విధానం నెటిజన్లను ఆకట్టుకుంటోంది. అందుకే ఈ జంటపై ప్రశంసల వర్షం కురుస్తోంది. గురువారం ఉ దయం వీఐపీ బ్రేక్ సమయంలో వారిరివురు శ్రీవారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం దంపతులకు వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. భార్య శోభిత చేయి విడవకుండా హీరో చైతూ నడవడం అందరి దృష్టిని ఆకర్షించింది. దర్శనం అనంతరం నాగచైతన్య, శోభిత ఆలయ నుంచి బయటకు రాగా.. చూడటానికి భక్తులు ఎగబడ్డారు. వారితో ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపారు.

నాగచైతన్య, సమంత విడాకుల తర్వాత శోభితతో డేటింగ్ చేస్తున్నారని పలు వార్తలు రావడం, అనంతరం గతేడాది డిసెంబర్‌లో అన్నపూర్ణ స్టూడియోలో పెళ్లి వేడుక చేసుకోవడం మనం చూశాం. అయితే తాజాగా తిరుమల దర్శనంతో మరోసారి ఈ జంట సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్నారు. సినిమాల విషయానికి వస్తే 'తండేల్' సినిమాతో హిట్ కొట్టిన నాగచైతన్య ప్రస్తుతం కార్తీక్ వర్మ దండు డైరెక్షన్‌లో వర్కింగ్ టైటిల్‌తో ఓ సినిమా చేస్తున్నారు. ఇందులో హీరోయిన్‌గా శ్రీలీల లేదా పూజా హెగ్డేను తీసుకునే చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. ఇక శోభిత ప్రస్తుతం తమిళ డైరెక్టర్ పా. రంజిత్ తెరకెక్కిస్తున్న వేట్టువం చిత్రంలో నటిస్తున్నట్టు సమాచారం. అంతేకాక, సురేష్ ప్రొడక్షన్ బ్యానర్‌లో ఓ లేడీ ఓరియంటెడ్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ చిత్రంలో నటిస్తున్నట్టు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

# ఎస్ఎస్ఎంబీ 29 కోసం జక్కన్న స్కెచ్ మామూలుగా లేదు..

## ఏకంగా అవతార్ డైరెక్టర్‌తో అదిరిపోయే ప్లాన్..!

**టాకీస్:** గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ ఎస్ఎస్ఎంబీ 29 ఆఫ్రికన్ గ్లోబల్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీలో బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ సినిమా కోసం ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రానికి సంబంధించి ఇప్పుడొక ఆసక్తిక వార్త ఫిలింనగర్‌లో చక్కర్లు కొడుతోంది. ఆగస్టు 9న మహేశ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ఎస్ఎస్ఎంబీ 29 ఫస్ట్ లుక్, టైటిల్



అనౌన్స్‌మెంట్ ఉంటుందని అంతా ఆసక్తిగా ఎదురుచూశారు. కానీ ఎస్ఎస్ రాజమౌళి మాత్రం ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ ఈ ఏడాది నవంబర్‌లో రాబోతున్నట్టు ప్రకటించాడు. అయితే జక్కన్న ప్రత్యేకించి నవంబర్ అని చెప్పడానికి పెద్ద కారణమే ఉందట. ఇంతకీ అదేంటనుకుంటున్నారా..? హాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ జేమ్స్ కామెరాన్ అవతార్ ఫ్రాంఛైజీలో తెరకెక్కిస్తున్న డిసెంబర్ 19న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుందని తెలిసిందే. అయితే ఈ మూవీ ప్రమోషన్స్ కోసం జేమ్స్ కామెరాన్ భారత్‌కు రానున్నాడు. జేమ్స్ కామెరాన్ వచ్చే టైంనే తన ప్రమోషన్స్ కోసం వాడాలని ఫిక్స్ అయ్యాడట రాజమౌళి. అవును మీరు చదివింది నిజమే. జక్కన్న ఈ సారి ఏకంగా జేమ్స్ కామెరాన్‌తో ఎస్ఎస్ఎంబీ 29 ఫస్ట్ లుక్, గ్లింప్స్ లాంచ్ చేసేందుకు ప్లాన్ చేశాడన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఎస్ఎస్ రాజమౌళి సినిమా అంటే పబ్లిసిటీ, ప్రమోషన్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఎస్ఎస్ఎంబీ 29 ఫస్ట్ గ్లింప్స్‌ను ఏకంగా ప్రపంచవ్యాప్తంగా పాపులారిటీ ఉన్న జేమ్స్ కామెరాన్‌తో లాంచ్ చేయించి వరల్డ్ మూవీ లవర్స్ ఫోకస్‌ను తనవైపునకు తిప్పుకునేలా భారీ స్కెచ్ వేశాడని అర్థమవుతోంది. ఏదైనా ప్రమోషనల్ స్ట్రాటజీలో తనదైన మార్క్ చూపించే ఇండియన్ ఫిలిం డైరెక్టర్లలో జక్కన్న టాప్ 1లో ఉ ంటారనడంలో ఎలాంటి సందేహం లేదు.

# కాజోల్ హార్రర్ థ్రిల్లర్ 'మా' డిజిటల్ డెబ్యూ..

టాకీస్: ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉ న్న టాలెంటెడ్ హీరోయిన్ల జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బాలీవుడ్ భామ కాజోల్. ఈ ఏడాది జూన్‌లో మైథలాజికల్ హార్రర్ థ్రిల్లర్ మా సినిమాతో థియేటర్లలోకి వచ్చింది కాజోల్. అజయ్ దేవ్‌గన్ నిర్మించిన ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి. విశాల్ ఫురియా డైరెక్ట్ చేసిన ఈ చిత్రం సైతాన్ యూనివర్స్‌లో వచ్చిన మా ప్రాజెక్ట్ బాక్సాఫీస్ వద్ద రూ.51.64 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టింది. థియాట్రికల్ రన్ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఇక ఓటీటీలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు ఆగస్టు 22న (నేడు) డిజిటల్ ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతున్నట్టు ఓటీటీ ప్లాట్‌ఫాం అధికారికంగా ప్రకటించింది. అయితే నెట్‌ఫ్లిక్స్‌లో మా డబ్బింగ్ వెర్షన్లు ఎప్పటినుంచి అందుబాటులోకి వస్తాయనేది తెలియాల్సి ఉంది. మరి నెట్‌ఫ్లిక్స్‌లో హార్రర్ థ్రిల్లర్‌కు ప్రేక్షకులు ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో రోనిత్ రాయ్, ఇంద్రనీల్ సేన్ గుప్తా, ఖెరిన్ శర్మ, జితన్ గులాటి, జితేంద్ర కుమార్ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని దేవ్‌గన్ ఫిలిమ్స్, జియో స్టూడియోస్, పనోరమ స్టూడియోస్ బ్యానర్లపై అజయ్ దేవ్‌గన్, జ్యోతి దేశ్ పాండే, కుమార్ మంగత్ పాఠక్ సంయుక్తంగా తెరకెక్కించారు.




# ఓటీటీ తెరపైకి వచ్చేసిన 'సూత్రవాక్యం'

**టాకీస్:** ఓటీటీ సెంటర్స్ లో ఇప్పుడు మలయాళం కంటెంట్ కి మంచి క్రేజ్ ఉంది. మలయాళం నుంచి వచ్చిన సినిమాలను చూడటానికి ప్రేక్షకులు ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నారు. తెలుగు ఆడియోతో వస్తున్న మలయాళ సినిమాల సంఖ్య కూడా పెరిగిపోతోంది. ఈ నేపథ్యంలో మలయాళం నుంచి మరో సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా పేరే 'సూత్ర వాక్యం'. షైన్ టామ్ చాకో ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమా, జులై 11వ తేదీన థియేటర్లకు వచ్చింది. కొత్త పాయింటును టచ్



చేసిన కంటెంట్ గా ఈ సినిమాను గురించి చెప్పుకున్నారు. అలాంటి ఈ సినిమా ఇప్పుడు 'ఈటీవీ విన్' ఓటీటీ ట్రాక్ పైకి వచ్చింది. ఈ రోజు నుంచి ఈ సినిమా అందుబాటులోకి వచ్చింది. యూజియన్ జాస్ చిరమ్మల్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో, క్రిస్టో జేవియర్ అనే పోలీస్ ఆఫీసర్ పాత్రలో షైన్ టామ్ చాకో కనిపిస్తాడు. అతను పిల్లలకు ట్యూషన్స్ చెబుతూ వాళ్లకి దగ్గరవుతాడు. అలాగే తన పట్ల నిమీషకి గల చెడు అభిప్రాయాన్ని కూడా అతను మారుస్తాడు. ఆ తరువాత వివేక్ అనే కుర్రాడు కనిపించకుండా పోవడం, బెట్సి అనే అమ్మాయి చనిపోవడం జరుగుతుంది. అందుకు కారకులు ఎవరు? అనే అంశం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఓటీటీ వైపు నుంచి ఈ కంటెంట్ మంచి మార్కులు కొట్టేసే ఛాన్స్ అయితే ఉంది.

Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341